జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | ఆదివారం 11 మే 2025 | సంపుటి : 15 | సంచిక : 242 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528


## నేడు మురళీనాయక్ అంత్యక్రియలు

- హాజరు కానున్న మంత్రులు
- కల్లితండాకు చేరుకున్న భౌతికకాయం
- గోరంట్ల మండలం కల్లితండాకు చెందిన మురళీనాయక్ వీరమరణం
- మురళీనాయక్ మృతిపట్ల పార్టీల సంతాపం
- అధికారిక, సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు




అమరావతి

పాక్ కాల్పుల్లో వీరమరణం పొందిన జవాన్ మురళీనాయక్ అంత్యక్రియలు ఆదివారం నాడు జరగనున్నాయి. శనివారం ఆయన భౌతికకాయం కల్లితండాకు చేరుకోనుంది. ఈ సందర్భంగా గుమ్మయ్యగారిపల్లి నుంచి భారీ ర్యాలీని నిర్వహించనున్నారు. అధికారిక, సైనిక లాంఛనాలతో ఆదివారం జరిగే అంత్యక్రియలకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు లోకేశ్, అనిత, అనగాని సత్యప్రసాద్ హాజరు కానున్నారు. ఆయన పార్థివదేహానికి మంత్రులు - మిగతా3లో




# యుద్ధానికి బ్రేక్

## కాల్పుల విరమణకు భారత్, పాక్ అంగీకారం

- శనివారం సాయంత్రం 5గంటల నుంచి ఇవి అమల్లోకి
- భారత్- పాక్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయి
- ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించింది
- వీటికి సంబంధించి ఇరుదేశాల సైన్యానికి తగిన ఆదేశాలు
- ఉగ్రవాదంపై రాజీపడేది లేదు: జైశంకర్
- ఇరు దేశాలు సంయమనం పాటించాలి : డొనాల్డ్ ట్రంప్

2

*అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెద్దన్న పాత్రలో ఇరు దేశాల మధ్య రాజీ కోసం ప్రయత్నించారు. కాల్పుల విరమణకు అమెరికాను పాకిస్తాన్ ఆశ్రయించడంతో ట్రంప్ మధ్యవర్తిత్వం వహించి భారత్‌తో చర్చించారు. దీనికి భారత్ కూడా అంగీకరించి మే 12వ తేదీన పాక్‌తో చర్చలకు సిద్ధమైంది.*



## మే 27నే కేరళకు నైరుతి రుతుపవనాలు

- నైరుతి రుతుపవనాలు అంచనాల కంటే ముందే ప్రవేశించనున్నాయి.
- జూలై 8 నాటికి ఇవి దేశమంతా విస్తరిస్తాయి
- ఈ సీజన్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం




## రూ.300 కోట్లతో లక్నోలో బ్రహ్మోస్ ఉత్పత్తి యూనిట్..

- మే 11న ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించనున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్
- స్ట్రాటజిక్ మెటీరియల్స్ టెక్నాలజీ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాన
- తమిళనాడు తర్వాత దేశంలో డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేసిన రెండవ రాష్ట్రం ఉత్తరప్రదేశ్.

## దేశ రక్షణ కోసం అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నాం

### ఇండియన్ ఆర్మీ

వివరాలు 2లో..



- ఇరు దేశాల యుద్ధంలో పాక్ ఆర్మీకి భారీ నష్టం వాటిల్లింది
- పాక్ తప్పుడు కథనాలు ప్రచారం చేసింది
- భారత్ ఎయిర్ బేస్ పై దాడి చేసినట్లు అసత్య ప్రచారం చేశారు
- పాక్ చెప్పినట్లు.. భారత్ ఆర్మీకి ఏమీ నష్టం జరగలేదు
- ఎల్ఓసీ దగ్గర పాక్ తీవ్రంగా నష్టపోయింది.

## నేషన్ ఫస్ట్ అందరి నినాదం కావాలి




- దేశంకోసం అంతా ఏకతాటిపైకి రావడం గొప్ప విశేషం
- ప్రపంచాన్ని పీడిస్తున్న అతిపెద్ద సమస్య ఉగ్రవాదం
- ఉగ్రవాదంపై పోరులో త్రివిధ దళాలకు మద్దతుగా ఉందాం
- భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ శుభపరిణామం
- దేశ సమగ్రతకు ప్రధాని, కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా తెలుగుజాతి అండగా ఉంటుంది
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- రాజ్‌భవన్‌లో గవర్నర్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటరాక్షన్ కార్యక్రమానికి హాజరైన సీఎం

ప్రజాజ్యోతి అమరావతి

మనం ఏ పరిస్థితుల్లో ఉన్నా నేషన్ ఫస్ట్ నినాదంతో దేశాన్ని కాపాడుకోవాల్సి ఉందని, ఏ సమస్య వచ్చినా భారతదేశంలో ఉండే ప్రతి ఒక్కరూ సంఘటితంగా ఉండాల్సిన బాధ్యత అందరిపై ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రపంచ శాంతిని ఉగ్రవాదం పట్టి పీడిస్తోందని, తీవ్రవాదం, ఉగ్రవాదం దేశంలో అనిశ్చిత పరిస్థితులకు, ఆర్థిక ఇబ్బందులకు కారణం - మిగతా3లో



## సరిహద్దుల్లో ఉద్రిక్తత

### కేంద్రమంత్రి బండి సంజయ్‌కు తెలుగు విద్యార్థుల లేఖ

- శ్రీనగర్ నుంచి స్వస్థలాలకు తెలుగు విద్యార్థులు
- సరిహద్దుల్లో బాంబుల మోతతో విద్యార్థుల ఆందోళన
- తమను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలి
- వెంటనే స్పందించిన మంత్రి బండి

## జాతీయ రక్షణ నిధికి ఏపీ అసెంబ్లీ స్పీకర్ నెల వేతనం విరాళం

- సాయుధ దళాల ధైర్యసాహసాలు దేశ ప్రజలందరికీ గర్వకారణం
- దేశ రక్షణ కోసం పోరాడుతున్న వీరజవాన్లకు సంఘీభావంగా..
- దేశభక్తి గల పౌరులందరూ ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని పిలుపు





## 'ఇకపై ఉగ్ర చర్యలను యుద్ధంగానే పరిగణిస్తాం

- భారత్ హెచ్చరిక
- చర్యకు, ప్రతిచర్య గట్టిగానే ఉంటుంది.
- భవిష్యత్తులో ఉగ్రదాడులు జరిగినా.. వారికి మద్దతుగా నిలిచినా, దాన్ని యుద్ధ చర్యగానే పరిగణిస్తాం

## వారిపై చర్యలు తప్పవు



- వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు
- మొదట ఒక్క కేసు కూడా రిజిస్టర్ చేయలేదు
- న్యాయస్థానాల ద్వారా పోరాటంతో నాలుగు కేసులను రిజిస్టర్ చేశారు
- మరొక కేసు రిజిస్టర్ చేయాల్సి ఉంది

# యుద్ధానికి బ్రేక్

**ఇంటర్నెట్ డెస్క్:** గత కొన్ని రోజులుగా భారత్-పాక్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరపడింది. కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించినట్లు భారత విదేశాంగశాఖ ప్రకటించింది. శనివారం సాయంత్రం 5గంటల నుంచి ఇవి అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. అంతకుముందు ఇదే అంశంపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత్- పాక్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని ప్రకటించారు.

శనివారం సాయంత్రం భారత విదేశాంగశాఖ ప్రతినిధి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ.. "మధ్యాహ్నం 3.35 గంటలకు ఇరుదేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ స్థాయిలో ఇరుదేశాల మధ్య చర్చలు జరిగాయి. పాకిస్థాన్ డీజీఎంఓ భారత డీజీఎంవోకు ఫోన్ చేశారు. కాల్పుల విరమణకు ఇరు దేశాల సైనికాధికారులు అంగీకరించారు. సాయంత్రం 5గంటల నుంచి ఇది అమల్లోకి వచ్చింది. భూ,



గగన, సముద్రతలాల నుంచి ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ కొనసాగుతుంది. వీటికి సంబంధించి ఇరుదేశాల సైన్యానికి తగిన ఆదేశాలు వెళ్లాయి. ఈ నెల 12న సాయంత్రం డీజీఎంవోలు మళ్లీ చర్చలు జరుపుతారు" అని విదేశాంగ మంత్రి విక్రమ్ మిస్రీ వెల్లడించారు.

ఉగ్రవాదంపై రాజీపడేది లేదు: జైశంకర్

ఇరు దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణపై విదేశాంగశాఖ మంత్రి ఎస్ జైశంకర్ ఎక్స్ వేదికగా స్పందించారు. కాల్పుల విరమణ, సైనిక చర్యలను నిలిపివేయడంపై భారత్, పాక్ ఈ రోజు ఓ అవగాహనకు వచ్చాయన్నారు. ఉగ్రవాదం విషయంలో మాత్రం భారత్ తన రాజీలేని వైఖరిని కొనసాగిస్తుందని పేర్కొన్నారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన

భారత్-పాకిస్తాన్ మధ్య ఘర్షణలు పూర్తిగా ఆగిపోవాలని కోరుకుంటున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే వెల్లడించారు. ఇరు దేశాలు సంయమనం పాటించాలని కోరారు. ఇప్పటిదాకా జరిగింది చాలు, ఇకనైనా ఘర్షణలకు తెరదించాలని భారత్, పాక్‌లకు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో తన వంతు సాయం అందించడానికి సిద్ధంగా ఉన్నానని సూచించారు. భారత్, పాక్ మధ్య శాంతి కోసం తాను చేయగలిగినదంతా చేస్తానని ప్రకటించారు.

## పార్లమెంట్ ప్రత్యేక సెషన్ నిర్వహించండి.. సీజ్‌ఫైర్‌పై కాంగ్రెస్

**ఢిల్లీ:** భారత్- పాక్ మధ్య కాల్పుల విరమణకు అంగీకారంపై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. ప్రధాని మోదీ నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించి రాజకీయ పార్టీలన్నింటికి జరిగిన పరిణామాలను వివరించాలని కోరింది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేసింది. పహల్గాం ఉగ్రదాడి ఘటన అనంతరం గడిచిన 18 రోజులుగా జరిగిన పరిణామాలు, కలికట్టుగా తీసుకున్న నిర్ణయాలను చర్చించేందుకు సమావేశం నిర్వహించాలని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

స్వాగతిస్తున్నా: ఒమర్ అబ్దుల్లా

భారత్- పాక్ మధ్య కాల్పుల విరమణను స్వాగతిస్తున్నట్లు జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. ఇదే ఒప్పందం రెండ్రోజుల ముందు జరిగి ఉంటే కొంత రక్తపాతాన్ని, కొన్ని జీవితాలను కాపాడిటనట్లయ్యేదని పేర్కొన్నారు. ఎట్టకేలకు ఇరు దేశాల మిలటరీ ఆపరేషన్ డైరెక్టర్ జనరల్స్ (%ణ+మీ%) సరిహద్దుల్లో కాల్పుల విరమణకు అంగీకరించడం స్వాగతించదగ్గ పరిణామమని పేర్కొన్నారు. దాడుల కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఉపశమనం చర్యలు చేపట్టాల్సిన బాధ్యత జమ్మూకశ్మీర్ అధికార యంత్రాంగం ఉందని ఒమర్ అబ్దుల్లా అన్నారు.



# పాపం పాకిస్తాన్
# భుకంపాలు, దాడులు, బాంబులు

**ఇస్లామాబాద్ :** ఓ వైపు సరిహద్దుల్లో భారత్‌తో ఘర్షణ పెట్టుకుని ఆ మంట ఆర్పుకోవడానికి కిందా మీదా పడుతున్న పాకిస్తాన్ కు వరుస భూకంపాలు సమస్యగా మారాయి. ఇటీవలి కాలంలో నాలుగు భూకంపాలు వచ్చాయి.శనివారం తెల్లవారుజామున కూడా భూకంపం వచ్చిటన్లుగా తెలుస్తోంది. బలూచిస్తాన్, ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా, గిల్గిట్-బాల్టిస్తాన్, పంజాబ్, సింధ్, పాక్ ఆక్రమిత కశ్మీర్ వంటి ప్రాంతాల్లో భూకంపాల వచ్చాయి. గత 30 రోజులలో, పాకిస్తాన్‌లో 2.0 మాగ్నిట్యూడ్‌కు పైగా 25 భూకంపాలు నమోదయ్యాయి. వీటిలో అత్యధిక తీవ్రత 5.7 మాగ్నిట్యూడ్‌తో ఏప్రిల్ 19, 2025న ఆఫ్ఘనిస్తాన్‌లోని అష్కాషమ్ సమీపంలో సంభవించింది.తాజాగా శనివారం తెల్లవారుజాము 1:44 గంటలకు పాకిస్తాన్‌లో 4.0 మాగ్నిట్యూడ్ తీవ్రతతో భూకంపం సంభవించింది. నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ (ఔఆ) ప్రకారం ఈ భూ కంపం వల్ల ఎటువంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం నమోదు కాలేదు ఈ భూకంపం ఎక్కువ లోతు లేనిది కావడంతో ఉపరితలంపై ఎక్కువ ప్రభావం చూపుతాయి, కానీ ఈ భూకంపం తీవ్రత సాపేక్షంగా తక్కువగా ఉండటం పెద్ద నష్టం జరగలేదని భావిస్తున్నారు. మే 5,2024.2 మాగ్నిట్యూడ్ భూకంపం, ఖైబర్ పఖ్తూన్‌ఖ్వాలోని చిత్రాల్ జిల్లా సమీపంలో, ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దు వద్ద సంభవించింది. ఈ భూకంపం వల్ల కూడా నష్టం నమోదు కాలేదు, కానీ స్థానికులు భయాందోళనకు గురయ్యారు. గత 25 సంవత్సరాలలో, పాకిస్తాన్‌లో సగటున సంవత్సరానికి 314 భూకంపాలు నమోదవుతున్నాయి, వీటిలో 4.0 మాగ్నిట్యూడ్‌కు పైగా 172,5.0మాగ్నిట్యూడ్‌కు పైగా 11.8 భూకంపాలు ఉన్నాయి. 7.0 మాగ్నిట్యూడ్‌కు పైగా భూకంపాలు సగటున ప్రతి 7.8 సంవత్సరాలకు ఒకసారి సంభవిస్తాయి.2005లో సంభవించిన 7.6 మాగ్నిట్యూడ్ భూకంపం 74,000 మంది మరణాలకు కారణమైంది, ఇది అత్యంత వినాశకరమైన భూకంపాలలో ఒకటి. 1945లో 8.1 మాగ్నిట్యూడ్ భూకంపం తుర్బత్ సమీపంలో సంభవించింది, ఇది 1900 నుండి అత్యంత తీవ్రమైనది. తాజా భూకంపం తీవ్రత తక్కువగా ఉన్నప్పటికీ, పాకిస్తాన్‌లోని భూకంప ప్రమాదం ఎప్పటికీ ఉంటుంది.



లోతులేని భూకంపాలు తరచూ ఆఫ్టర్‌షాక్‌లకు దారితీస్తాయి.అయితే ఈ భూప్రకంపనలను కొంత మంది భారత్ చేసిన దాడులే కారణం అని చెబుతున్నారు కానీ ఎలాంటి ఆధారాలు లేవు.

**పాకిస్తాన్ ను ఆడేసకుంటున్న ఎంపీలు, ప్రజలు**

పాకిస్తాన్ ప్రభుత్వంపై అక్కడి ప్రజల్లోనే అసంతృప్తి వ్యక్తమవుతోంది. పార్లమెంట్ ఎంపీలు ప్రభుత్వాన్ని చెడుగుడు ఆడుకుంటున్నారు. తాజాగా మహిళా ఎంపీ జరీన్ రియాజ్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఆమె పాకిస్తాన్ పార్లమెంట్‌లో జరిగిన చర్చలో ఖ్వాజా ఆసిఫ్ చేతకాని తనాన్ని ప్రశ్నించారు. ప్రధానంగా భారత్-పాకిస్తాన్ మధ్య ఇటీవలి ఉద్రిక్తతలు, ముఖ్యంగా పహల్గాం దాడి , "ఆపరేషన్ సింధూర్" సందర్భంలో పాకిస్తాన్ రక్షణ వైఫల్యాలపై ఆమె ప్రభుత్వాన్ని నిలదీశారు. జరీన్ రియాజ్ తన ప్రసంగంలో తీవ్రమైన స్వరంతో కఠిన సత్యాలు చెప్పారని సోషల్ మీడియాలో ప్రశంసలువస్తున్నాయి.పాకిస్తాన్ సైనిక సామర్థ్యం భారత్‌తో పోలిస్తే బలహీనంగా ఉందని, దీర్ఘకాల యుద్ధంలో పాకిస్తాన్‌కు విజయావకాశాలు తక్కువని ఆమె స్పష్టం చేశారు. పాకిస్తాన్ సైన్యం బలహీనతలు, ఆర్థిక అస్థిరత, మరియు బలూచిస్తాన్ వంటి అంతర్గత సమస్యలను ఆమె లేవనెత్తినట్లు తెలుస్తోంది. ఈ విషయాలు పాకిస్తాన్ పార్లమెంట్‌లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.విపక్ష పార్టీలకు చెందిన వారు పాకిస్తాన్ ప్రధానిని తప్పు పట్టడానికి ఏ మాత్రం వెనుకాడటం లేదు. షహబాజ్ షరీఫ్.. మోదీపేరు ఎత్తడానికి భయపడుతున్నారని మండిపడుతున్నారు. పిరికి ప్రధాని అని విమర్శలు గుప్పిస్తున్నారు. మాజీ సైనికాధికారి అయిన ఎంపీ.. పాకిస్తాన్ ను దేవడే కాపాడాలని కన్నీళ్లు పెట్టుకున్న దృశ్యాలు ఇప్పటికే వైరల్ అయ్యాయి. ఓ వైపు ప్రభుత్వం సమర్థంగా వ్యవహరించలేకపోతోంది. ఉగ్రవాదులకు మద్దతుగా లేమని కూడా చెప్పలేకపోతున్నారు. ఈ క్రమంలో పార్లమెంట్ ప్రభుత్వ పరువు తీస్తున్నారు విపక్ష ఎంపీలు.సమాధానం చెప్పలేకపోతోంది అక్కడి ప్రభుత్వం.

## 'ఇకపై ఉగ్ర చర్యలను యుద్ధంగానే పరిగణిస్తాం'

భారత్ - పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. దేశంలో ఎప్పుడైనా (భవిష్యత్తులో) ఉగ్రదాడులు జరిగినా.. వారికి మద్దతుగా నిలిచినా, దాన్ని యుద్ధ చర్యగానే పరిగణిస్తామని భారత ప్రభుత్వం ప్రకటించింది. చర్యకు, ప్రతిచర్య గట్టిగానే ఉంటుందని హెచ్చరించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ న్యూఢిల్లీలోని తన నివాసంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, రక్షణ సిబ్బంది చీఫ్, త్రివిధ దళాల అధిపతులతో ఉన్నత స్థాయి భద్రతా సమావేశానికి అధ్యక్షత వహించిన కొద్దిసేపటికే ఈ ప్రకటన వెలువడింది. కాగా తాజా పరిస్థితులపై ప్రధాని మోదీ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూనే ఉన్నారు. పాకిస్తాన్ 26 భారత స్థావరాలపై దాడి చేసినందుకు ప్రతిస్పందనగా శనివారం తెల్లవారుజామున పాకిస్తాన్‌లోని నాలుగు వైమానిక స్థావరాలపై భారతదేశం దాడులు చేసిన తరువాత ఈ సమావేశం జరిగింది. భారత్.. పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య జరుగుతున్న పరిణామాల గురించి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మీడియాకు వివరించారు.



## దేశ రక్షణ కోసం అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నాం



**న్యూఢిల్లీ:** భారత్, పాకిస్తాన్ ల మధ్య కాల్పుల విరమణకు అంగీకారం కుదిరింది. శనివారం సాయంత్రం ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్వీట్ చేశారు. అనంతరం దీన్ని భారత కూడా ధృవీకరించడంతో ఇరు దేశాలు యుద్ధానికి ముగింపు దొరికింది. అనంతరం ఇండియన్ ఆర్మీ.. ప్రెస్ మీట్ నిర్వహించింది. ' దేశ రక్షణ కోసం అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నాం. ఇరు దేశాల యుద్ధంలో పాక్ ఆర్మీకి భారీ నష్టం వాటిల్లింది. పాక్ తప్పుడు కథనాలు ప్రచారం చేసింది. భారత్ ఎయిర్ బేస్ పై దాడి చేసినట్లు అసత్య ప్రచారం చేశారు. పాక్ చెప్పినట్లు.. భారత్ ఆర్మీకి ఏమీ నష్టం జరగలేదు. భారత సైన్యం.. పాక్ ఆర్మీ బేస్ లను ధ్వంసం చేసింది. భారత్ పై కవ్వింపు చర్యలకు దిగి, పాక్ తీవ్రంగా నష్టపోయింది. ఎల్ఓసీ దగ్గర పాక్ తీవ్రంగా నష్టపోయింది. బారత్, పాక్ ల మధ్య ఒప్పందం కుదిరింది.

**భారత్-పాక్‌ల మధ్య కాల్పుల విరమణ**

భారత్-పాకిస్తాన్‌లు కాల్పుల విరమణకు అంగీకారం తెలిపాయి. ఈ విషయాన్ని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ అధికారికంగా పేర్కొన్నారు. సాయంత్రం(శనివారం, మే10) 5 గంటల నుంచి కాల్పుల విరమణ అమలులోకి వచ్చినట్లు ఆయన వెల్లడించారు.ఈ రోజు మధ్యాహ్నం 3.35 గంటలకు పాక్ %ణ+మీ%.. భారత్ %ణ+మీ%కు ఫోన్ చేసి కాల్పులు విమరణ చేయాలని కోరినట్లు మిస్రీ పేర్కొన్నారు. పాకిస్తాన్ అభ్యర్థనతో.. భారత్ కాల్పుల విరమణకు అంగీకరించినట్లు చెప్పారు. కాగా ఎల్లుండి (సోమవారం, మే 12) మధ్యాహ్నం 12 గంటలకు ఇరుదేశాల మిలటరీ జనరల్స్ మధ్య చర్చలు జరుగుతాయని ప్రకటించారు.

## మే 27నే కేరళకు నైరుతి రుతుపవనాలు



**ఢిల్లీ:** ఈసారి దేశంలోకి నైరుతి రుతుపవనాలు అంచనాల కంటే ముందే ప్రవేశించనున్నాయి. సాధారణంగా జూన్ 1 నాటికి రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించడం ద్వారా దేశమంతటా వర్షాలు మొదలవుతాయి. జులై 8 నాటికి ఇవి దేశమంతా విస్తరిస్తాయి. మళ్లీ వాయవ్య భారతం నుంచి సెప్టెంబరు 17తో రుతుపవనాల ఉపసంహరణ మొదలై అక్టోబరు 15 నాటికి ముగుస్తుంది. ప్రస్తుతం ఇవి జూన్ 1 కంటే ముందుగా మే 27న కేరళను తాకే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ శనివారం ప్రకటించింది. గతేడాది మే 30న రాగా.. 2023 జూన్ 8న, 2022 మే 29న దేశంలోకి ప్రవేశించాయి. ఈ సీజన్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. భారత ఉపఖండంలో సాధారణం కంటే తక్కువ వర్షాలు కురిసే ఎల్‌నినో పరిస్థితుల అవకాశాన్ని సైతం తోసిపుచ్చింది. మన దేశంలో 52% నికర సాగు భూమికి ఇప్పటికీ వర్షపాతమే ప్రధాన ఆధారం. దేశ మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో ఈ సాగు భూమి నుంచి ఏకంగా 40% దిగుబడి వస్తుంది. అందుకే భారత ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో నైరుతి రుతు పవనాలు కీలక పాత్ర పోషిస్తాయి. దేశవ్యాప్తంగా తాగునీరు, విద్యుత్ ఉత్పత్తికి కీలకమైన జలాశయాలను తిరిగి నింపడానికి, దేశ జీడీపీకి 18.2 శాతం తోడ్పాటుకు ఇది ఎంతో ముఖ్యం.

## రూ.300 కోట్లతో లక్నోలో బ్రహ్మోస్ ఉత్పత్తి యూనిట్




**న్యూఢిల్లీ:** భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో బ్రహ్మోస్ ఉత్పత్తి యూనిట్, ఇతర రక్షణ ప్రాజెక్టులు ఆదివారం ప్రారంభం కానున్నాయి. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ ఢిల్లీ నుంచి వర్చువల్‌గా వీటిని ప్రారంభిస్తారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో రూ.300 కోట్ల వ్యయంతో సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి బ్రహ్మోస్ ఉత్పత్తి యూనిట్‌ను నిర్మించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ మే 11న ఢిల్లీ నుంచి వర్చువల్‌గా దీనిని ప్రారంభిస్తారు. అలాగే ఏరోస్పేస్, రక్షణ రంగాలకు పదార్థాలను ఉత్పత్తి చేసే టైటానియం, సూపర్ అల్లాయ్స్ మెటీరియల్స్ ప్లాంట్ (స్ట్రాటజిక్ మెటీరియల్స్ టెక్నాలజీ కాంప్లెక్స్) నిర్మాణానికి శంకుస్థాన చేస్తారు. ఈ కాంప్లెక్స్‌లో డిఫెన్స్ టెస్టింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సిస్టమ్ (డీటీఐఎస్)ను కూడా అభివృద్ధి చేస్తారు. కాగా, 2021 డిసెంబర్‌లో బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం 80 ఎకరాల భూమిని ఉచితంగా ఇవ్వడమేగాక నిర్మాణ పురోగతిని నిశితంగా పరిశీలించిందని ఉత్తరప్రదేశ్ ఎక్స్‌ప్రెస్‌వేస్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏసీఈవో శ్రీహరి ప్రతాప్ షాహి తెలిపారు. కేవలం 3.5 సంవత్సరాలలోపు ఈ ప్రాజెక్ట్ పూర్తైందని చెప్పారు. లక్నో నోడ్ ఇతర రక్షణ పరికరాలను కూడా ఉత్పత్తి చేస్తుందని, నగరంతోపాటు రాష్ట్రానికి రక్షణ రంగంలో కొత్త గుర్తింపును ఇస్తుందని అన్నారు. మరోవైపు తమిళనాడు తర్వాత దేశంలో డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేసిన రెండవ రాష్ట్రం ఉత్తరప్రదేశ్.

# నేషన్ ఫస్ట్ అందరి నినాదం కావాలి

-మొదటిపేజీ తరువాయి

అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో రాజ్ భవన్‌లో శనివారం గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్ ఫెయిత్ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు.

**పహల్గాంలో మారణకాండ సృష్టించారు**

పహల్గాంలో ఉగ్రవాదులు మారణకాండ సృష్టించారు. ఉగ్రవాదుల కాల్పుల్లో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఇది పర్యాటకులపై జరిగిన దాడి కాదు... దేశ శాంతి సుస్థిరతను దెబ్బతీసే అంశం. మనందరం కులమతాలకు అతీతంగా ముక్తకంఠంతో ఉగ్రదాడిని ఖండించాం. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యుల బాధను ఎవరూ తీర్చలేరు. ఉగ్రవాదుల కాల్పుల్లో మన రాష్ట్రానికి చెందిన ఇద్దరు పర్యాటకులు చనిపోయారు. మన దేశం ఉగ్రవాదంపై పోరాడుతోంది. పహల్గాం కాల్పుల తర్వాత సరిహద్దుల్లో ఐదారు రోజులుగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పాడ్డాయి. ఈ సమయంలో మన త్రివిధ దళాలు వీరోచితంగా పోరాడాయి. ఈ పోరాటంలో కొందరు సైనికులు, పౌరులు ప్రాణాలు కోల్పోయారు. యుద్ధంలో మన రాష్ట్రానికి చెందిన వీర సైనికుడు మురళీ నాయక్ ప్రాణాలు వదిలారు. 25 ఏళ్ల వయసులో దేశ రక్షణ కోసం ప్రాణాలు వదిలారు. తన దేహంపై జాతీయ జెండా కప్పుకుని చనిపోతానని చెప్పి వీరోచితంగా పాకిస్తాన్‌తో పోరాడి మురళీనాయక్ చనిపోయారు.

**ప్రజల్ని బాధపెట్టే ఉగ్రవాదాన్ని ఉపేక్షించం**

ఇతర దేశాలను దెబ్బతీసే ఆలోచన భారతదేశం చేయదు. మనదేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటూనే ఎవరైనా మనమీదకు వస్తే గట్టిగా సమాధానమిస్తాం. ప్రజల్ని బాధపెట్టే తీవ్రవాదం, ఉగ్రవాదాన్ని ఎప్పటికీ ఉపేక్షించం. దేశంలోని ప్రతి కులం, ప్రాంతం, మతం దేశంకోసం పని చేస్తామని చెప్పాయి. ప్రజాస్వామ్యంలో విభేధాలు ఉండొచ్చు, అభిప్రాయలు, సిద్ధాంతాలను ఏకీభవించకపోవచ్చు. కానీ



రాష్ట్ర, దేశ భవిష్యత్ కోసం ఎప్పుడూ వెనకడుగు వేసిన సందర్భాలు లేవు. మత విద్వేషాలు లేని రాష్ట్రం ఏపీ. అందుకే ఇక్కడ అన్ని మతాల ప్రతినిధులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసుకున్నాం. దేశ రక్షణలో ప్రాణాలు పోగొట్టుకున్న సైనికుల త్యాగాన్ని మనం గుర్తు చేసుకుని సంఘీభావంగా ఉండాలి. భారతదేశం చేసే పోరాటానికి సంఘీభావాన్ని తెలియజేయాలి. సరిహద్దు రాష్ట్రాల్లోని ప్రజలు ఐదారు రోజుల బాంబుల మోతతో ఇబ్బందులు పడ్డారు. చదువుకునే విద్యార్థులు స్వరాష్ట్రాలకు తిరిగొచ్చారు.

**కాల్పుల విరమణ శుభపరిణామం**

శనివారం మధ్యాహ్నం 3.30 గంటలకు భారత్-పాక్ దేశాల ఆర్మీ చీఫ్‌లు మాట్లాడుకుని కాల్పుల విరమణ చేయాలని నిర్ణయించారు. ఈ పిలుపు కూడా ముందు పాకిస్తాన్ నుంచి రావడంతోనే భారత్ అంగీకరించింది. మన దేశానికి యుద్ధం చేయాలనే ఆలోచన లేదు. కానీ ఉగ్రవాదం, తీవ్రవాదంపై రాజీలేని పోరాటం చేస్తామని కేంద్రం తెలిపింది. రెండు దేశాల ప్రతినిధులు 12వ తేదీన సమీక్ష చేసుకుంటామని ప్రకటించాయి. యుద్ధంలో నష్టపోయిన వారందరికీ సంతాపం తెలుపుతూ తీర్మానం చేద్దాం. దేశ సమగ్రతకు ప్రధాని, కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా తెలుగుజాతి, ఏపీ ప్రజలు అండగా ఉంటారు' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

# సరిహద్దుల్లో ఉద్రిక్తత

**హైదరాబాద్:** యుద్ధ ప్రాంతంలో చిక్కుకుపోయామని.. తమను ఆదుకోవాలని, కశ్మీర్ నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు షేర్-ఇ-కాశ్మీరీ వ్యవసాయ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయం యూనివర్సిటీకి చెందిన ఏపీ, తెలంగాణ విద్యార్థులు శనివారం లేఖ రాశారు.ఎ౦టనే కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. జిల్లా కలెక్టర్, వర్సిటీ డీన్‌తో బండి సంజయ్ మాట్లాడారు. తక్షణమే సురక్షిత ప్రాంతానికి తరలించాలని బండి సంజయ్ కోరారు. ఏపీ, తెలంగాణకు చెందిన 23 మంది విద్యార్థులను జమ్మూకశ్మీర్ యంత్రాంగం తరలిస్తున్నారు.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో జమ్మూ కశ్మీర్ లోని యుద్ధ ప్రాంతంలో చిక్కుకుపోయి ఆందోళనకు గురవుతున్న తెలుగు విద్యార్థులను జమ్మకశ్మీర్ అధికార యంత్రాంగం సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధమైంది. తెలంగాణ, ఏపీకి చెందిన మొత్తం 23 మంది విద్యార్థులు కశ్మీర్ యుద్ధ ప్రాంతం నుంచి సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జమ్మూ కశ్మీర్ లోని షేర్-ఇ-కాశ్మీరీ వ్యవసాయ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయం లో



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 23 మంది తెలుగు విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. గత కొద్దిరోజులుగా పాకిస్తాన్ డ్రోన్ల సాయంతో, క్షిపణులతో కశ్మీర్‌లోని ప్రజలు నివసిస్తున్న ఇళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆర్మీ శిబిరాలపై దాడి చేస్తుండటంతో ఆ ప్రాంత ప్రజలంతా తీవ్రమైన భయాందోళనల్లో ఉన్నారు. ఎప్పుడు ఏమవుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. దీనికితోడు అక్కడి ఎయిర్ పోర్టులు మూసివేయడంతో అక్కడ చదువుకుంటున్న తెలుగు విద్యార్థులు బయటకు రాలేక ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో తమ దుస్థితిని వివరిస్తూ 23 మంది తెలుగు విద్యార్థులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు లేఖ రాశారు.

పరిస్థితి భయానకంగా ఉంది.. సాయం చేయండి...


'మేము యుద్ధ ప్రాంతంలో చిక్కుకుని ఉన్నాం. మేం చదువుకునే విశ్వవిద్యాలయాల్లోనే ఉన్నప్పటికీ ఇక్కడి పరిస్థితి వేగంగా దిగజారిపోతోంది. పరిస్థితి భయానకంగా ఉంది. విమాన సేవలు నిలిపివేయడంతో మేము జమ్మూ కశ్మీర్ నుంచి బయటకు వెళ్లలేకపోతున్నాం. ఈ ప్రమాదకర ప్రాంతం నుంచి మమ్మల్ని తక్షణమే తరలించి ఆదుకోండి' అని విద్యార్థులు అభ్యర్థించారు. ఆ లేఖను పరిగణనలోకి తీసుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ విద్యార్థులతో నేరుగా మాట్లాడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత జిల్లా కలెక్టర్, %ాఖఖాూూ% వర్శిటీ డీన్‌లతో మాట్లాడి తెలుగు విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచనతో జమ్మూకశ్మీర్ అధికార యంత్రాంగం 23 మంది విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టింది.

# తిరుమలలో అడగుడుగునా నిఘా

**తిరుమల :** భారత్, పాక్ ల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో కలియుగ వైకుంఠ క్షేత్రం తిరుమలలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. తిరుమల భద్రత దృష్ట్యా అణువణువు పర్యవేక్షిస్తున్నారు పోలీసు శాఖ. కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికల నేపథ్యంలో ఏరియా డామినేషన్ నిర్వహించింది. దేశ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణంతో అప్రమత్తంగా ఉన్నామన్న పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దేశంలో ముఖ్యమైన ప్రాంతాల్లో తిరుమల ఒకటని, డీజీపీ హరీష్ గుప్తా ఆదేశాల మేరకు తిరుమలలో ఏరియా డామినేషన్ గస్తీ నిర్వహించామన్నారు తిరుమల డీఎస్పీ విజయ్ శేఖర్. ఈ గస్తీ నిరంతరం కొనసాగిస్తా మన్నారు. ఆక్టోపస్ బలగాలు, విజిలెన్స్, పోలీసులతో కలిపి నాలుగు బృందాలుగా ఏర్పడి 138 మంది సిబ్బందితో తనిఖీ చేస్తున్నట్లు చెప్పారు. మరోవైపు అలిపిరి వద్ద తనిఖీలు ముమ్మరం చేశారు. భక్తులను, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశాకే కొండ కు అనుమతిస్తున్న భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉంది.ఇక తిరుపతి విమానాశ్రయంలో హై అలర్ట్ కొనసాగుతోంది. ఇండియా పాక్ మధ్య యుద్ధ వాతావరణం నేపథ్యంలో దేశంలోని విమానాశ్రయాల భద్రత పై కేంద్రం ముందస్తు హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు తిరుపతి విమానాశ్రయం అధికారులతో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు అత్యవసర సమావేశం నిర్వహించారు. ఎయిర్పోర్ట్ భద్రత పై సమిక్ష చేశారు. ప్రతి ప్రయాణికుడ్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపాలని ఆదేశించారు. అనుమానిత వస్తువులు, ప్రయాణికుల లగేజీ ని డాగ్ స్క్వాడ్ తో తనిఖీ చేసి అనుమతించాలని విమానాశ్రయ భద్రత సిబ్బందికి సూచించారు. సిఐఎస్ఎఫ్, ఆక్టోపస్, జిల్లా పోలీసు అధికారులతో సమిక్ష సమావేశంలో పాల్గొనగా ఈ మేరకు భద్రతా చర్యలపై జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేశారు


ఏరియా డామినేషన్?.

ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో శుక్రవారం తిరుమలలో



ఏరియా డామినేషన్ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా 130 మంది ఆక్టోపస్, పోలీసు, నిఘా మరియు భద్రత విభాగం, బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. మొత్తం నాలుగు బృందాలుగా విడిపోయి పలు కార్యక్రమాలు చేపట్టారు.భారత్-పాక్ వార్ నేపథ్యంలో భక్తుల్లో ధైర్యాన్ని నింపేలా ముందస్తు జాగ్రత్తగా ఏరియా డామినేషన్ నిర్వహించారు. తిరుమలలో శ్రీవారి ఆలయం, కాటేజీలు, బస్టాండ్ వంటి రద్దీ ప్రాతాల్లో తనిఖీలు చేశారు. అనుమానిత వ్యక్తులను ప్రశ్నించడంతో పాటు బ్యాగులను క్షుణ్ణంగా తనికీ చేశారు. తిరుమలలో భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు. ప్రతిరోజు తిరుమల తిరుపతి దేవస్థానాల భద్రతా వ్యవస్థ ఎంత అప్రమత్తంగా ఉందో దుండగులకు ఒక హెచ్చరికలాగా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. స్వామి వారి భక్తులకు భరోసాలాగా సందేశం ఇవ్వడం జరుగుతుందన్నారు.ఇందులో ఆక్టోపస్, పోలీస్, టీటీడీ నిఘా మరియు భద్రత సిబ్బంది పాల్గొంటున్నట్లు చెప్పారు. ఏరియా డామినేషన్ భద్రత సిబ్బంది నాలుగు గ్రూపులుగా విడిపోయి సిఆర్ఓ, ఆర్ టిసి బస్టాండ్, శ్రీవారి ఆలయం, నందకం పరిసర ప్రాంతాలు, ఎంబిసి మరియు శ్రీవారి మెట్టు తదితర ప్రాంతాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలియజేశారు.

## వారిపై చర్యలు తప్పవు



**గుంటూరు:** తన వ్యక్తిగత జీవితం, వైఎస్సార్‌సీపీ శ్రేణులపై కిరాక్ ఆర్పీ, సీమరాజు సోషల్ మీడియాలో పెడుతున్నారని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. వాటిపై పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని పేర్కొన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు తనపై కూడా చేసిన సోషల్ మీడియాలో పోస్టులపై ఫిర్యాదులు చేశాను. మొదట ఒక్క కేసు కూడా రిజిస్టర్ చేయలేదు.. న్యాయస్థానాల ద్వారా పోరాటంతో నాలుగు కేసులను రిజిస్టర్ చేశారు. మరొక కేసు రిజిస్టర్ చేయాల్సి ఉంది" అని అంబటి పేర్కొన్నారు. "ఈ నెల 18వ తేదీన ఆ కేసుపై స్వయంగా నేనే హైకోర్టులో వాదనలు వినిపించనున్నాను. పోలీసులు రాజకీయ ఒత్తిడితో అక్రమ కేసులు నమోదు చేసి, అరెస్టులు చేస్తున్నారు. మహిళలను ఉదయం ఆరు లోపు అదుపులోకి తీసుకోకూడదని చట్టం చెబుతోంది. కానీ రాజకీయ ఒత్తిడికి గురై పోలీసులు అక్రమ అరెస్టులు చేస్తున్నారు. చట్టాన్ని అతిక్రమించిన అధికారులపై రానున్న రోజుల్లో చర్యలు తప్పవు. కాంతేరులో దళిత ఆడబిడ్డను బలవంతంగా లాక్కెళ్లారు. బట్టలు మార్చుకునేందుకు కూడా అవకాశం ఇవ్వకపోవడం దుర్మార్గం. "గుంటూరు సీఐడి కార్యాలయానికి రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి వస్తే.. ఖాళీగా ఉన్న కుర్చీల్లో కూర్చుంటే వైఎస్సార్‌సీపీ శ్రేణులకు పోలీసులు రాచ మర్యాదలు అంటూ ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికల్లో ప్రచురించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సైన్యం తగ్గడం లేదు.. మరింతగా పెరుగుతుంది. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైఎస్సార్‌సీపీ తిరిగి అధికారంలోకి వస్తుంది" అని అంబటి రాంబాబు చెప్పారు.

## జాతీయ రక్షణ నిధికి ఏపీ అసెంబ్లీ స్పీకర్ నెల వేతనం విరాళం

**అమరావతి:** ఉగ్రవాద నిర్మూలనలో సాయుధ దళాల ధైర్యసాహసాలు దేశ ప్రజలందరికీ గర్వకారణమని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. దేశ రక్షణ కోసం పోరాడుతున్న వీరజవాన్లకు సంఘీభావంగా తన ఒక నెల వేతనం (రూ. 2,17,000) జాతీయ రక్షణ నిధి(నేషనల్ డిఫెన్స్ ఫండ్)కు విరాళంగా ప్రకటించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. దేశభక్తి గల పౌరులందరూ ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. డిఫెన్స్ ఫండ్‌కు తన ఒక నెల వేతనాన్ని ఆన్‌లైన్ ద్వారా అందించారు

## నేడు మురళీనాయక్ అంత్యక్రియలు

-మొదటిపేజీ తరువాయి

నివాళులర్పించి మురళీ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు.

మరోవైపు మహారాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి ఉదయ్ సమంత్ శనివారం ఉదయం కళ్లితండాకు చేరుకొని మురళీనాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ క్రమంలోనే ఉప ముఖ్యమంత్రి ఏక్?నాథ్? శిందే మురళీ నాయక్ తల్లిదండ్రులతో ఫోన్?లో మాట్లాడి వారిని ఓదార్చారు. వీర జవాన్ కుటుంబ సభ్యులకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

మరోవైపు శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణంలోని ఊరివాకిలి ఆంజనేయస్వామి దేవాలయంలో బీజేపీ ఆధ్వర్యంలో భారత సైనికుల క్షేమం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యుద్ధంలో అమరులైన సైనికులకు శాంతి కలగాలని ప్రార్థించారు. అనంతరం భారత్ మాతాకీ జై, మురళీనాయక్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు.

వీర జవాన్ మురళీ నాయక్ నివాళి కార్యక్రమాన్ని జనసేన పార్టీ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. పాకిస్థాన్ అన్యాయంగా భారత్?పై దాడులు చేస్తుందని జనసేన నేతలు మండిపడ్డారు. ఈ దాడుల్లో మురళీనాయక్ మరణించడం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా పాక్?కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. భారత సైనికులకు మద్దతుగా కర్నూలులో ప్రైవేట్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. నగరంలోని వివేకానంద కూడలి నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ఉపాధ్యాయులు, విద్యా సంస్థల అధినేతలు పాకిస్థాన్?కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. కలెక్టర్ కార్యాలయం ముందు ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి యుద్ధంలో మరణించిన వీర జవాన్ మురళీనాయక్ చిత్రపటానికి నివాళులర్పించారు.

## ఆచితూచి దెబ్బ..

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏం చేసినా చేతికి మట్టి అంటకుండా చేసుకుంటారు. ప్రత్యర్థికి సానుభూతి కంటే తనపై వ్యతిరేకత రాకుండా చూసుకోవడంలో చంద్రబాబును మించిన వారు లేరు. జగన్ తరహాలో దూకుడుగా వ్యవహరించరు. అందుకే జగన్ అరెస్ట్ చేయాలని టీడీపీ సోషల్ మీడియాలో హోరెత్తిపోతున్నప్పటికీ తాను మాత్రం చట్టం తన పని తాను చేసుకుపోతుందని, తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరిస్తూ కార్యకర్తలకు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఇదే సమయంలో తనను యాభై రెండు రోజుల పాటు రాజమండ్రి జైలులో వేసిన జగన్ ను క్షమించి చంద్రబాబు వదిలేస్తారని అనుకోవడం కూడా అవివేకమే అవుతుందిఅయితే రాష్ట్ర ప్రభుత్వం అరెస్ట్ చేసినా, ఏ కేసు నమోదు చేసినా అది జగన్ కు ప్లస్ గా మారి వచ్చే ఎన్నికల్లో తమకు నష్టం చేకూరుస్తుందని నలభై ఐదేళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబుకు తెలియంది కాదు. అందుకే రాష్ట్ర పరిధిలో కాకుండా కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నట్లే కనపడుతుంది. జగన్ కు ప్రధానంగా మద్యం కుంభకోణం మెడకు చుట్టుకునేలా ఉంది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను ఏర్పాటు చేసింది. ఈ టీం మద్యం కుంభకోణంలో కీలక సూత్రధారులను ఇప్పటికే అరెస్ట్ చేసింది. రాజ్ కసిరెడ్డితో పాటు చాణక్య, దిలీప్ ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. అయితే తాజాగా ఈ మద్యం కుంభకోణం కేసులో ఈడీ ఎంటర్ కావడమే ఇప్పుడు ట్విస్ట్కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థ ఈడీ మద్యం కుంభకోణానికి సంబంధించిన వివరాలను అందించాలని స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను కోరినట్లు తెలిసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వేలాది కోట్ల రూపాయలు చేతులు మారాయని, మనీలాండరింగ్ కూడా పెద్దయెత్తున జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ విచారణకు సిద్ధమయింది. అంటే ఒక రకంగా కేంద్ర ప్రభుత్వం నుంచి జగన్ కు స్పష్టమైన సంకేతాలు అందినట్లే అనుకోవాలి. మనీలాండ్ రింగ్ చట్టకింద ఈకేసును టేకప్ చేసిన ఈడీ కేసు నమోదు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఈడీ ఊరికే వచ్చి విచారణ చేస్తుందని అనుకోవడానికి వీలులేదు. దీని వెనక చంద్రబాబు నాయుడు ఉన్నారని వైసీపీ నేతలు ఇప్పటికే ఆరోపణలు చేస్తున్నారు.ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ రాజ్ కసిరెడ్డి తో పాటు వైసీపీ పార్లమెంటు సభ్యుడు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డితో పాటు మరికొందరిని ఈడీ నిందితులుగా చేర్చడంతో ఇది జగన్ ను కూడా ఇరికించడానికి ముందస్తు ట్రయల్ అని ఈ కేసు తెలిసిన వారు అంటున్నారు. అయితే జగన్ మానసికంగా సిద్ధమయినప్పటికీ కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ తో పాటు సీబీఐ కూడా ఈ కేసులో ఎంటర్ అయ్యే అవకాశాలున్నాయని అంటున్నారు. అదే జరిగితే జగన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు కూడా కేంద్ర ప్రభుత్వ సంస్థలు విచారించే అవకాశాలు కూడా లేకపోలేదని పలువురు న్యాయనిపుణులు చెబుతున్నారు. అదే జరిగితే చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించడలో సక్సెస్ అయినట్లేనని రాజకీయంగా కూడా కామెంట్స్ వినపడుతున్నాయి.

# సంపాదకీయం

## ఉగ్రవాదానికి ఊతం.. పాకిస్తాన్ పతనం

స్వాతంత్ర్యం తర్వాత కూడా భారతదేశానికి శత్రుబాధలు తప్పలేదు. అప్పటి ఆల్ ఇండియా ముస్లింలీగ్ నాయకుడు మహ్మద్‌అలీ జిన్నా భారత్ నుండి ముస్లింలను వేరు చేసి ప్రత్యేక ముస్లిం దేశం కోసం ఒత్తిడి తేవడం జరిగింది. మత ప్రాతిపదికన 1947 ఆగస్టు 14 వ తేదీన ఇండియా విభజన జరిగి పాకిస్తాన్ ఏర్పడింది. పాకిస్తాన్ స్వతంత్ర దేశంగా ఏర్పడి సుమారు 78 సంవత్సరాలు కావస్తున్నా, భారత్‌పై ఆ దేశం ఇంకా ప్రతీకారాలతో రెచ్చిపోవడం దేనికి సంకేతం? భారత్‌పాక్ మధ్య కుదిరిన సిమ్లా, లాహెూర్ ఒప్పందాలు ఏమైనాయి? రక్తపాతంతో పాక్ ఇప్పటివరకు ఏం సాధించింది? తన శక్తికిమించిన ఆయుధాలను కొనుగోలుచేసి, అణ్వస్త్రాలను ప్రోదిచేసి, క్షిపణులకు పదును పెట్టి, ఉగ్రవాదులకు ప్రోత్సాహమిచ్చి, భారత ఉపఖండంలో శాంతికి విఘాతం కలిగిస్తున్న దాయాది దేశానికి ఒనగూడే ప్రయోజనమేమీ లేదు. ఇప్పటికే ఆర్థికంగా చితికిపోయి, అంతర్గత కలహాలతో కకావికలమైన పాక్ తన పొరుగుదేశం భారత్‌తో యుద్ధం చేసి, విజయం సాధించగలదనుకోవడం భ్రమ మాత్రమే. ఉగ్రవాదుల ఏరివేతకు భారత్ తలపెట్టిన ఒక చిన్న చర్యకే పాకిస్తాన్ వెన్నులో వణుకు పుట్టింది. పహల్గాం నరమేధానికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సింధూర్'ను చేపట్టింది. ఉగ్రవాదులను మట్టుపెట్టడంతో భారత్ శాంతిస్తుందని అంతా భావించారు. పాకిస్తాన్ తాను చేసిన పొరపాట్లతో భారత్‌ను రెచ్చగొట్టేలా చేసింది. తత్ఫలితమే పాక్ ప్రస్తుత పరిస్థితికి కారణం. గతంలో భారత్ పాక్ మధ్య అనేక సంఘర్షణలు జరిగాయి. కొన్ని సంఘర్షణలు యుద్ధాలకు దారితీసాయి. 1947- 48 మధ్య, 1965 లోను, 1971 లోను భారత్ పాక్ మధ్య తీవ్రమైన యుద్ధాలు జరిగాయి. ఇరు దేశాల మధ్య 1999లో కార్గిల్ యుద్ధం జరిగింది. భారత్‌తో తలపడిన ప్రతిసారి పాక్ పరాజయం పాలయింది. అయినా ఈ యుద్ధాల నుండి పాక్ గుణపాఠం నేర్చుకోలేదు. పైగా చైనా అండ చూసుకుని భారత్ సమగ్రతను దెబ్బకొట్టాలని పాక్ ప్రయత్నించడం సిగ్గుచేటు. గత నెలలో పహల్గాంలో ఉగ్రవాదులు అమాయకులను మతం పేరు చెప్పి చంపడాన్ని భారత్ తీవ్రంగా పరిగణించింది. పైగా భారత్‌కు హెచ్చరికలు జారీ చేసింది. ఇందుకు ప్రతీకార చర్యలు తీసుకుంటామని భారత ప్రభుత్వం ప్రతినబూనింది. పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ లోకి చొచ్చుకుపోయిన భారత సైన్యం 9 ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేయడంతో సుమారు 100 మందికి పైగా కరడుగట్టిన ఉగ్రవాదులు హతమైనారు. ఈ దాడుల్లో కరడు గట్టిన తీవ్రవాది మసూద్ అజహర్ కుటుంబ సభ్యులంతా హతులవడం, కాందహార్ విమానం హైజాక్‌లోను, పార్లమెంట్, పఠాన్‌కోట్, పుల్వామా దాడుల్లోను ప్రధాన పాత్ర పోషించిన జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ ప్రముఖ నాయకుడు అబ్దుల్ రవూఫ్ అజార్ హతమవడం ఉగ్రవాదుల వెన్ను లో వణుకు పుట్టించింది. భారత్ ఇంతటి సాహసానికి ఒడిగట్టదనుకున్న పాక్ నేలవిడిచి సాము చేసింది. ఎల్‌ఒసి వెంబడి పాక్ కాల్పులు జరుపుతున్నది. పాక్ భారత దేశంలోని 15 నగరాలను టార్గెట్ చేసింది. నార్త్ నుంచి వెస్ట్రన్ సరిహద్దు వరకు భారత్ మిలిటరీని మట్టుపెట్టడానికి పాక్ ఆర్మీ ప్రయత్నించింది. పాక్ మిస్సైళ్ళు, డ్రోన్లు భారత్ ముందు నిలవలేకపోయాయి. భారత్ ఎయిర్ ఢిఫెన్స్ వ్యవస్థ పాక్ దాడులను తిప్పికొట్టింది. భారత్ ఎయిర్ డిఫెన్స్‌ను లక్ష్యంగా చేసుకున్న పాక్‌కు బుద్ధి చెప్పడానికి భారత్ కూడా పాక్ ఎయిర్ ఢిఫెన్స్ ను టార్గెట్ చేయడం స్వాగతించాలి. రష్యా నుంచి కొనుగోలు చేసిన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలకు సంబంధించిన ఒప్పందాన్ని అప్పట్లో అమెరికా వ్యతిరేకించి, ఆంక్షలు విధించింది.ఇప్పుడు పాక్‌ను తిప్పికొట్టడానికి రష్యా ఆయుధాలు ఉపకరిస్తున్నాయి. పాక్ ఎంత ప్రమాదకరమో, భారత్‌కు రక్షణ ఎంత ముఖ్యమో అమెరికా ఇప్పటికైనా తెలుసుకోవాలి. చైనా, అమెరికాల వద్ద పాకిస్తాన్ కొనుగోలు చేసిన యుద్ధ విమానాలను భారత్ గగనతలంలోనే పేల్చేసింది. ఈ చర్యతో పాకిస్తాన్ త్రివిధ దళాలు కకావికలమై నాయి. ఎల్‌ఒసి వద్ద (నియంత్రణ రేఖ) ఇరుదేశాల సైన్యం మోహరించి ఉంది. భారత్ సైనికుల సాహసానికి పాక్ సైన్యం ప్రతీకార చర్యలకు దిగినా, భారత్ వ్యూహాలకు దాయాది దేశం బెంబేలెత్తిపోతున్నది. ఆపరేషన్ సిందూర్ పేరుతో జరుగుతున్న పాక్ ప్రేరిత ఉగ్రవాదుల ఏరివేత కార్యక్రమం క్రమేపీ ఇరుదేశాల మధ్య తీవ్రమైన యుద్ధానికి దారితీసే ప్రమాదముంది. పాక్ ఆర్మీ, సివిలియన్స్ జోలికి పోకుండా కేవలం ఉగ్రవాద పోస్టులను నిర్వీర్యం చేయడానికే పరిమితమైన భారత్‌ను పాక్ రెచ్చగొట్టింది. ఉగ్రవాదులతో తమకు సంబంధం లేదని వాదిస్తున్న పాక్ నాయకులు, మిలిటరీ పెద్దలు ఆపరేషన్ సిందూర్‌లో హతులైన ఉగ్రవాదుల అంత్యక్రియలకు హాజరుకావడం, ఉగ్రవాద చర్యలకు సంఘీభావం ప్రకటించడం ద్వారా ప్రపంచం దృష్టిలో పాక్ దోషిగా నిలబడింది. ఉగ్రవాదులకు పాక్ ఇస్తున్న ప్రాధాన్యం గురించి ప్రత్యేకంగా ఇంతకంటే నిదర్శనమేముం టుంది?భారత్‌లోని పలు నగరాల ఎయిర్ ఫోర్టులను, ఎయిర్ బేస్ లను పాక్ టార్గెట్ చేసింది. యుద్ధ విమానాలతో విరుచుకుపడాలని ప్రయత్నించి, తప్పిదం చేసిన పాక్‌కు భారత్ తగిన గుణపాఠం చెప్పింది. లాహెూర్, కరాచీల్లో నిప్పుల వర్షం కురిసింది. జమ్మూకశ్మీర్, ఉద్దంపూర్‌లపై పాక్ క్షిపణి దాడులను భారత్ తిప్పికొట్టింది. లాహెూర్, ఇస్లామాబాద్, కరాచీ సియాల్ కోట్‌లను భారత్ టార్గెట్ చేసింది. పాక్ ఈ నగరాలను షట్‌డౌన్ చేసింది. పాక్ ప్రధాని పారిపోయినట్లుగా, బంకర్లలో దాకున్నట్టుగా వార్తలు వెలువడుతున్నాయి. భారత్ ప్రతీకారం ఈ విధంగా ఉంటుందని ఎవరూ ఊహించలేదు. టర్కీ తప్ప ప్రపంచదేశాలేవీ పాక్‌కు మద్దతుగా నిలిచే సాహసం చేయబోవు. ఇస్లామిక్ దేశాలు సైతం పాక్‌కు వ్యతిరేకంగా ఉన్నాయి. పాక్ దుర్మార్గాలు రుచించకపోవడమే కాకుండా భారత్‌తో గల వాణిజ్య సంబంధాలు కూడా ఇందుకు కారణం కావచ్చు. చైనా ప్రత్యక్షంగా పాక్‌కు మద్దతునీయకపోయినా, పరోక్ష సహకారం అందచేస్తుందనడంలో సందేహం లేదు. భారత్‌లో ఉగ్రవాదుల కార్యకలాపాలకు పాక్ మద్దతునిస్తున్నది. ఇందుకు పాక్ ఆక్రమిత కశ్మీర్ భూభాగం ఉగ్రవాదులకు స్వర్గధామంలా మారిందని భారత్ ఎప్పటి నుంచో ఐక్యరాజ్యసమితిలోను, ఇతర అంతర్జాతీయ సంస్థలకు మొరపెట్టుకుంటున్నా ప్రయోజనం లేకుండా పోయింది. జనరల్ జియా ఉల్ హక్ నుండి, ముషారఫ్ వర కు భారత్‌తో పాక్ పలు శాంతి ఒప్పందాలు చేసుకుంది. ఇరు దేశాల మధ్య సుహృద్భావం కోసం అప్పటి ప్రధాని వాజ్ పేయీ లాహెూర్ బస్సు యాత్ర కూడా చేపట్టారు. అయినా ప్రయోజనం లేకుండాపోయింది. అన్ని ఒప్పందాలను పాక్ తుంగలో తొక్కింది. సరిహద్దుల వద్ద కాల్పులకు తెగబడుతూ, కవ్వింపులకు పాల్పడుతూ జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులను చొప్పించడానికి నిరంతరం ప్రయత్నిస్తున్నది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కొంతకాలం కశ్మీర్‌లో అలజడులు చెలరేగినా, వాస్తవాన్ని అర్థం చేసుకున్న కశ్మీర్ యువత క్రమేపీ తమ జీవితాలను బాగు చేసుకోవడానికి, ఉపాధి అవకాశాల కోసం ప్రయత్నిస్తూ, ఉగ్రవాదం పట్ల విముఖత ప్రదర్శిస్తున్నది. కశ్మీర్‌లో టూరిజం వ్యాప్తిచెందుతూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నది. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ పరిస్థితిని అర్థం చేసుకుని, పాకిస్తానీయుల చర్యలపట్ల విసుగెత్తి భారత్‌లో ఉంటేనే తమకు మేలని కశ్మీర్ ప్రజలే కాకుండా పిఒకెలోని యువత కూడా భావిస్తున్నది. పాక్‌లోని బెలూచిస్తాన్, సింధు ప్రాంతాల ప్రజలు ఎందుకు పాకిస్తాన్‌పై తిరుగుబాటు బావుటా ఎగరేస్తున్నారో కశ్మీర్ ప్రజానీకం అవగతం చేసుకుంది.అభివృద్ధి బాటలో పయనిస్తున్న బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యాన్ని ఖతం చేసి, ఎలా అరాచకాన్ని సృష్టిస్తున్నదో, పాక్ ప్రమేయంతో బంగ్లాదేశ్‌కు ఏ గతి పట్టిందో విదితమే. తాలిబాన్లతో అంటకాగిన పాకిస్తాన్‌కు ప్రస్తుతం అఫ్ఘానిస్తాన్ కు తీవ్రమైన శత్రుత్వం నెలకొంది. పాక్‌లో అంతర్యుద్ధం చెలరేగింది. పాక్‌లోని బలూచిస్తాన్, సింధ్‌లతో పాటు పాక్‌లోని పలు ప్రాంతాల ప్రజలు పాక్ పాలకులకు, సైన్యానికి వ్యతిరేకంగా తీవ్రమైన పోరు కొనసాగిస్తున్నారు. పాక్ పాలకులపై అక్కడి ప్రజలకు నమ్మకం లేదు. ప్రస్తుత భారత్- పాక్ సరిహద్దులు బాంబులతో దద్దరిల్లుతున్నాయి. పలుచోట్ల పాక్ ప్రతీకార దాడులకు తెగబడుతూ క్షిపణులను ప్రయోగిస్తున్నది. పాక్ క్షిపణులను భారత్ గగనతలంలోనే భస్మం చేస్తున్నది. జమ్మూ టార్గెట్‌గా పాక్ దాడులు చేస్తున్నది. పఠాన్ కోట్, శ్రీనగర్, జైసల్మీర్‌పై పాక్ డ్రోన్లను ప్రయోగించినా భారత్ వాటిని కుప్పకూల్చింది. ఏదిఏమైనప్పటికీ భారత దేశం గతంలో మాదిరిగా ప్రపంచ దేశాల ఒత్తిడికి లొంగకుండా పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను వశం చేసుకోవాలి.

# సాంకేతిక రంగ విజయాలు




భారతదేశంలో జాతీయ సాంకేతిక దినోత్సవం (జాతీయ సాంకేతిక పరిజ్ఞాన దినోత్సవం) ప్రతి సంవత్సరం మే 11న భారతదేశ సాంకేతిక పురోగతికి సూచకంగా నిర్వహించ బడుతుంది. భారతదేశం 1944 లో సొంత అణు కార్యక్రమాన్ని ప్రారంభించింది. క్రమానుగత పరిశోధన, ఆవిష్కరణల ద్వారా దేశంలో మొట్టమొదటి అణు పరీక్షలను 1974లో నిర్వహించారు. ఆ తర్వాత చాలా కాలానికి అంటే సుమారు 24 ఏళ్ల తర్వాత రెండవ అణు పరీక్షలు జరిగాయి. భారత సైన్యం 1998, మే 11న రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి నేతృత్వంలో రెండవ అణ్వస్త్ర పరీక్షలు నిర్వహించారు. దీన్నే పోఖ్రాన్-×× (ఐదు న్యూక్లియర్ బాంబుల విస్ఫోటనాల పరీక్షల వరుస) అంటారు. అప్పటి ఏరోస్పేస్ ఇంజనీర్ డా.అబ్దుల్ కలాం నిర్వహించిన మన మొదటి దేశీయ విమానం హంస-3 పరీక్షలు, త్రిశూల్ క్షిపణులు, ఆపరేషన్లు విజయ వంతంగా పరీక్షించబడ్డాయి. ఈ విజయానికి గుర్తుగా భారత దేశాన్ని అణు దేశంగా ప్రకటించడమే కాకుండా మే 11వ తేదీని జాతీయ సాంకేతిక దినోత్సవంగా ప్రకటించి, అధికారికంగా సంతకం చేశారు. అలా జాతీయ సాంకేతిక దినం(టెక్నాలజీ డే)గా జరుపుకుంటున్నారు. అణుశాస్త్ర మరియు సాంకేతిక పరిజ్ఞానంలో అభివృద్ధి చెందిన దేశంగా మన దేశానికి గుర్తింపు తేవడంలో రాజా రామన్న పాత్ర అద్వితీయం. భారత దేశం శాస్త్ర, సాంకేతిక రంగాలలో సంచలన విజయాలు సాధించడంలో, అద్భుతమైన ప్రగతిని సాధించడంలో కీలకపాత్ర వహించిన వారిలో డాక్టర్ రాజారామన్న ఒకరు. భారతదేశం అణుబాంబును తయారు చేయడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. ఇందిరా గాంధీ హయాంలో భారత దేశం 1974 మే 18 తేదీన జరిపిన అణు పరీక్ష అప్పట్లో ఒక సంచలనం. దాని వెనక రామన్న కృషి అసమానం. ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు భారత దేశపు మొట్టమొదటి భూగర్భ అణు పేలుడులో రాజా రామన్న కీలక పాత్ర పోషించారు. అణు పేలుడు పరికరం తయారీకి వెళ్ళే వివిధ విభాగాలలో నైపుణ్యం ఉన్న అనేక బృందాలను ఆయన కలిసి తీసుకు వచ్చారు. రాజస్థాన్ ఎడారిలో పోఖ్రాన్ వద్ద జరిపిన ఈ అణు పరీక్ష ఫలితంగా అమెరికా, యూరోపియన్ దేశాలు ఇండియాపై ఆంక్షలు విధించాయి. ఇండియా పట్ల అణు అంటరాని తనాన్ని పాటించాయి. తాము ఒక పక్క అణ్వస్త్రాలను గుట్టలుగా పేర్చుకుంటూనే ఇండియా లాంటి మూడో ప్రపంచ దేశాలు అణ్వస్త్రాలు సమకూర్చు కోవడానికి వీలు లేదని శాసించాయి. భారత దేశ మొట్ట మొదటి అణు బాంబు నిర్మాణం దేశంలో కూడా రహస్యంగానే సాగింది. బాంబు రూపకల్పన, నిర్మాణం, పరీక్షలలో పాల్గొన్న రాజా రామన్న, పికె అయ్యంగార్, రాజగోపాల చిదంబరం, ఇతరుల నేతృత్వంలో 75 మంది శాస్త్రవేత్తలు, ఇంజనీర్ల బృందం 1967 నుండి 1974 వరకు దీనిపై పనిచేసింది. 75 మంది శాస్త్రవేత్తలకు (బార్క్ అధిపతి రాజా రామన్న నాయకుడు) తప్ప భారత మంత్రులకు ఎవరికీ బాంబు నిర్మాణం అవుతున్న సంగతి తెలియదు. శాస్త్రవేత్తలు కాకుండా భారత ప్రధాని ఇందిరాగాంధి, ఆమె సలహాదారు మరియు అప్పటి మాజీ ప్రిన్సిపల్ కార్యదర్శి పి.ఎన్.హక్సర్, అప్పటి ప్రిన్సిపల్ కార్యదర్శి డి.పి.ధర్ లకు తప్ప రక్షణ మంత్రికి కూడా బాంబు సంగతి తెలియదు. 1972 సెప్టెంబరులో బార్క్ సందర్శించిన ఇందిర నోటిమాటతో బాంబు నిర్మాణానికి, పరీక్షకు ఆదేశాలు ఇచ్చారని భావించ బడింది. 1997లో డాక్టర్ రాజా రామన్న స్వయంగా పోఖ్రాన్ లో పేల్చింది అణు బాంబే అని చెప్పే వరకూ అధికారికంగా దాని గురించి తెలియక పోవడం గమనార్హం. ఇక 1998 మే 11న పోఖ్రాన్-×× పరీక్షల్లో ఐదు విస్ఫోటనాలు జరిగాయి, మొదటిది ఫ్యూజన్ బాంబు కాగా మిగిలినవన్నీ ఫిషన్ బాంబులు (అణువిచ్ఛిత్తి బాంబులు). ఆపరేషన్ శక్తి పేరిట ఒక ఫ్యూజన్ బాంబు, రెండు ఫిషన్ బాంబుల విస్ఫోటనంతో పరీక్షలు 1998 మే 11న ప్రారంభ మయ్యాయి. 1998 మే 13న అదనంగా మరో రెండు ఫిషన్ బాంబులు కూడా విస్ఫోటనం చేశారు. కొద్దిసేపటికి ఆనాటి భారత ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి ఆధ్వర్యంలోని భారత ప్రభుత్వం ఒక పత్రికా సమావేశం నిర్వహించి భారతదేశం పూర్తి-స్థాయి అణ్వస్త్ర దేశమని ప్రకటించింది.ఈ పరీక్షల కారణంగా తర్వాత జపాన్, అమెరికా సంయుక్త రాష్ట్రాలు సహా పలు ప్రధాన దేశాలు భారతదేశంపై రకరకాల ఆంక్షలు విధించాయి. అలా భారత దేశం విజ్ఞాన శాస్త్ర మేధావుల అకుంఠిత కార్యదీక్ష అంకితభావం అన్నిటికీ మించి చిత్తశుద్ధితో చేసిన కృషి వల్ల శాస్త్ర సాంకేతిక రంగాల్లో గణనీయ అభివృద్ధి సాధించగలిగింది. నాటి రాతియుగం నుంచి నేటి రాకెట్ యుగం వరకు జరిగిన మానవ అభివృద్ధి పరిణామ క్రమంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన క్రమాభివృద్ధిదే కీలక పాత్ర. నేడు శాస్త్ర సాంకేతిక రంగమే ప్రపంచాన్ని శాసిస్తున్నది. అభివృద్ధి అంతా సైన్స్ పైనే ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం శాస్త్ర సాంకేతిక విద్యా రంగంలో ...విషయ ప్రాధాన్యం నుంచి ఉత్పత్తి ప్రధాన విద్య దిశగా మార్పు చోటుచేసు కుంటోంది. ఇటీవలి కాలంలో భారత్‌లో సాంకేతిక విద్యా సంబంధ కళాశాలల సంఖ్య శరవేగంగా పెరిగింది. ఐఐటీలు, మరికొన్ని ప్రతిష్ఠాత్మక సంస్థలు మినహా దేశంలోని అత్యధిక శాతం ప్రైవేటు సాంకేతిక కళాశాలలు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించలేకపోతున్నాయి. పలక బలపం పెన్ను పెన్సిల్ బ్లాక్ బోర్డ్ కనుమరుగు అవుతూ, పాఠ్యపుస్తకాల స్థానంలో ఈబుక్స్, టాబ్ ల ద్వారా విద్యాబోధన జరుగుతున్న నేటి విద్యా వ్యవస్థలో, సాంకేతికత వలన అందరికి అందుబాటులోకి వచ్చింది. చెప్పేవారు ఉంటే, ఏ సమయంలోనైనా ఆన్ లైన్ ద్వారా విద్య అభ్యసించ వచ్చు. అయితే సమకాలీన, సమాజ పరిస్థితులకు అనుగుణంగా బహుళ అంశాల సమన్వయ కూర్పుతో కూడిన సెలబస్, విద్య అనివార్యంగా మారింది. నేర్చుకునే విద్యలో నాణ్యత ఉండాలి. మేధాపరమైన నైపుణ్యాలను విజ్ఞానాన్ని అభివృద్ధి పరచడమే ప్రధానం కావాలి. తద్వారా యువ మేధావులు... నాణ్యమైన విద్య ఆర్జించి, నైపుణ్యాలు సాధించి, అంతర్జాతీయ వ్యవస్థలో నూతన ఆవిష్కర్తలు గా, సమర్థ నిర్ణాయకులుగా భాసిల్లి సమాజాభి వృద్ధికి దోహదపడ గలుగుతారనేది నూటికి నూరుపాళ్లు నిజం.

# అసమాన నృత్యకళాకారిణి



ప్రముఖ నృత్య కళాకారిణి, పద్మ భూషణ్ పురస్కార గ్రహీత మృణాళినీ సారాభాయ్ పేరు శాస్త్రీయ నృత్య రంగంలో ఎరుగని వారు అరుదు. శాంతినికేతన్లో గురు రవీంద్రనాథ్ ఠాగూర్ దగ్గర విద్యాభ్యాసం చేసిన మృణాళిని భరత నాట్యం, మోహినీ యాట్టం, కథాకళి నాట్య రీతులలో శిక్షణ పొందారు. నాట్యకారిణిగానే కాదు, కవయిత్రిగా, రచయితగా, నృత్య దర్శకురాలిగా ఆమె ఖ్యాతి పొందారు. మృణాళినికి భరతనాట్యం పంచ ప్రాణం. నాట్యమే సర్వస్వం. నాట్యం కోసం జీవితంలో అసలు పెళ్లే చేసుకో కూడదని అనుకున్నారు. ఆమె కుటుంబానికి సన్నిహితులైన పరమాణు శాస్త్రవేత్త హెూమీ జహంగీర్ భాభానే ... మరో శాస్త్రవేత్త విక్రమ్ సారాభాయ్‌ని మృణాళినికి పరిచయం చేశారు. విక్రమ్ ఆమెను కలిసిన తర్వాత ఆమె కూడా మారారు. తర్వాత... మృణాళిని విక్రమ్ పెళ్లి చేసుకున్నారు. మృణాళిని సారాభాయ్ (1918 మే 11 - 2016 జనవరి 20) భారతీయ సాంప్రదాయ నృత్య కళాకారిణి, నృత్య దర్శకురాలు, నృత్య గురువు. ఆమె "దర్పణ అకాడమీ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్"కు వ్యవస్థాపకురాలు. అహ్మదాబాదు లోని ఈ సంస్థలో నృత్య రీతులు, నాటకాలు, సంగీతం, తోలుబొమ్మపాటలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఆమె 18,000 మంది శిష్యులకు భరత నాట్యం, కథాకళి లలో శిక్షణ ఇవ్వడం సామాన్యమైన విషయం కాదు. మృణాళిని కేరళ లోని మాజీ పార్లమెంట్ సభ్యులు, సామాజిక కార్యకర్త అయిన అమ్ము స్వామినాథన్ కుమార్తె. ఆమె బాల్యం స్విడ్జర్లాండ్ లో గడిచింది. ఆమె "డాల్‌క్రోజ్" పాఠశాలలో తొలి పాఠాలుగా పశ్చిమాది నృత్య భంగిమలను నేర్చుకున్నారు... ఆమె శాంతి నికేతన్‌లో రవీంధ్ర నాథ్ ఠాగూర్ మార్గదర్శకత్వంలో విద్యాభ్యాసం చేశారు. అక్కడ జీవిత యదార్థాలను గ్రహించే అవకాశాలు కలిగాయి. తర్వాత ఆమె కొంతకాలం అమెరికా సంయుక్త రాష్ట్రాలకు వెళ్ళి... అమెరికన్ అకాడమీ ఆఫ్ ఫ్రెంచ్ ఆర్చివ్స్ ఇంటర్నేషనలాలిస్ డి లా డాన్సె నుండి డిప్లొమాడ్రామాటిక్ ఆర్ట్స్ లో చేరారు. తర్వాత భారత దేశానికి వచ్చి ఆమె దక్షిణాది సాంప్రదాయక నృత్యం అయిన భరతనాట్యాన్ని "మీనాక్షి సుందరంపిళ్ళై" ద్వారా, కథాకళి నృత్యాన్ని "తకఘి కుంచు కురూప్" ద్వారా శిక్షణ పొందారు.మృణాళిని 1948 లో దర్పణ అనే సంస్థను స్థాపించారు. ఒక సంవత్సరం తరువాత పారిస్ లో "థియేటర్ నేషనల్ డి చైల్లోట్" లో ప్రదర్శన ఇచ్చారు. మృణాళిని సుమారు మూడు వందలకు పైగా నాటకాలకు దర్శకత్వం వహించారు. ఆమె అనేక నవలలు, కవితలు, నాటకాలు, కథలు పిల్లల కోసం రచించారు. ఆమె గుజరాత్ రాష్ట్ర హాండీక్రాఫ్ట్స్ అండ్ హాండ్ లూం డెవలప్ మెంట్ సంస్థకు చైర్‌పర్సన్ గా, గాంధీ ఆశయాల ప్రోత్సాహం కోసం యేర్పడిన, సర్వోదయ ఇంటర్నేషనల్ ట్రస్ట్‌కు ఆమె ఒక ట్రస్టీగా కూడా ఉన్నారు. మృణాళిని సారాభాయ్ 1965లో పద్మశ్రీ, 1992 లో భారతదేశ విశిష్ట పురస్కారం పద్మభూషణ అవార్డును అందుకున్నారు. 1997 లో యు.కె లోని న్యూయాచ్ కు చెందిన అంగిలియా విశ్వ విద్యాలయం ఆమెకు గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేసింది. ఫ్రెంచ్ ఆర్చివ్స్ ఇంటర్నేషనలాలిస్ డి లా డాన్సె నుండి డిప్లొమా, మెడల్ అందుకున్న మొదటి వ్యక్తిగా చరిత్రలో నిలిచారు. 1990 లో పారిస్ లోని ఇంటర్నేషనల్ డాన్స్ కౌన్సిల్ లో ఎగ్జిక్యూటివ్ కమిటీలో నామినేట్ చేయ బడ్డారు. 1994 లో న్యూఢిల్లీ లో సంగీత నాటక అకాడమీ పురస్కారాన్ని అందుకున్నారు. మెక్సికో ప్రభుత్వం నుండి బంగారు పతకాన్ని పొందారు. సాంప్రదాయిక నృత్య రంగంలో "మృణాళినీ సారాభాయ్ అవార్డ్ ఫర్ క్లాసికల్ ఎక్స్‌లెన్స్" అవార్డును ప్రకటించింది. 2013లో కేరళ ప్రభుత్వ వార్షిక పురస్కారమైన నిషాగంధి పురస్కారానికి ఆమె మొదటి గ్రహీత. మృణాళిని కుటుంబీకులు పేరు మోసిన వారు కావడం విశేషం. ఆమె తండ్రి డా.స్వామినాథన్ మద్రాసు హైకోర్టులో పేరు పొందిన బారిష్టరు. మద్రాసు లా కాలేజీలో ప్రిన్సిపాల్‌గా పని చేశారు. అమె తల్లి అమ్ము స్వామినాథన్ ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధురాలు. మాజీ ఎం.పీ. మృణాళిని సోదరి డా. లక్ష్మీ సెహగల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్ లోని "రాణి ఆఫ్ ఝాన్సి రెజిమెంట్" విభాగానికి కమాండర్ గా ఉండేది. ఆమె సోదరుడు "గోవింద స్వామినాథన్" మద్రాసు హైకోర్టులో పేరుమోసిన న్యాయ వాది. ఆయన మద్రాసు రాష్ట్ర (తమిళనాడు) కు అటార్నీ జనరల్ బాధ్యతలు కూడా నిర్వహించారు. మృణాళిని భర్త భారతీయ భౌతిక శాస్త్రవేత్త విక్రం సారాభాయ్ కాగా, భారతీయ అంతరిక్ష కార్యక్రమ పిత విక్రం సారాభాయ్ తన భార్యకు తన కెరీర్ ను పెంపొందించు కునేందుకు సంపూర్ణ స్వాతంత్ర్యం ఇచ్చారు. వారికి ఒక కుమారుడు కార్తికేయ సారాభాయ్, ఒక కుమార్తె మల్లికా సారాభాయ్ ఉన్నారు. కుమార్తె మల్లిక కూడా నృత్య కళాకారిణియే. మృణాళిని అహ్మదాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2016, జనవరి 21న మరణించారు.

# తిరుపతిలో సిజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు

## ఎంపీ గురుమూర్తి లేఖ - కేంద్ర ఆరోగ్య శాఖ స్పందన

**మే 10,(ప్రజా జ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుపతిలో సిజీహెచ్ఎస్ (సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్) వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుకు సంబంధించి కీలక పురోగతి నమోదైంది. తిరుపతి పార్లమెంటు సభ్యులు డా. మద్దిల గురుమూర్తి గత ఏప్రిల్ 4వ తేదీన కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు లేఖ రాశారు. ఈ లేఖకు స్పందనగా మంత్రిత్వ శాఖ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రకటనలో దేశవ్యాప్తంగా కొత్తగా 22 సిజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్లను ప్రారంభించేందుకు కేంద్రం ఇప్పటికే ఆమోదం తెలిపిందని స్పష్టం చేసింది. వీటిలో తిరుపతిలో స్థాపించనున్న వెల్‌నెస్ సెంటర్ కూడా ఒకటిగా పేర్కొంది. తద్వారా తిరుపతిలోని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించేందుకు మార్గం సుగమమవుతోంది. తిరుపతిలో సిజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు కోసం నిరంతర కృషి చేస్తున్న ఎంపీ డా. గురుమూర్తికి అదనపు కార్యదర్శి రోలి సింగ్ అబినందనలు తెలియజేశారు. ఈ క్రమంలో, సిబ్బంది నియామకాలకు సంబంధించి వ్యక్తిగత మరియు శిక్షణ విభాగం నుంచి అవసరమైన అనుమతులు ఇప్పటికే మంజూరయ్యాయని



మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇక, వెల్‌నెస్ సెంటర్ నిర్వహణకు అవసరమైన నిధుల మంజూరుకు సంబంధించి ఆర్థిక మంత్రిత్వ శాఖ అనుబంద విభాగం అయినటువంటి ప్రభుత్వ ఖర్చులను పర్యవేక్షించడం, సమర్థవంతమైన విధంగా ఖర్చు జరిగేలా చూసే వ్యయ విభాగానికి (డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎక్స్పెండిచర్) ఆర్థిక అనుమతుల కోసం ప్రతిపాదన పంపబడిందని తెలియజేశారు. అయితే, వ్యయ విభాగం ఈ ప్రతిపాదనపై కొన్ని వివరణలు కోరినట్లు మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ నేపథ్యంలో వాటి సమీకరణ ప్రక్రియ కొనసాగుతోందని తెలియజేశారు. తిరుపతిలో సిజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుక వేగవంతంగా పూర్తి చేయడానికి ఆరోగ్య మంత్రిత్వ శాఖ అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటోందని పేర్కొంది. ఈ ప్రకటన నేపద్యంలో ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ కేవలం విజయవాడ, నెల్లూరు, విశాఖ పట్టణం మరియు గుంటూరు కి మాత్రమే పరిమితమైన సి.జి.హెచ్.ఎస్ వెల్ నెస్ సెంటర్ తిరుపతిలో ఏర్పాటు వలన దాదాపు 15 వేల మంది కేంద్ర ప్రభుత్వ సంస్థాగత ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పదవీ విరమణ పొందినవారు ఉన్నారని వారికి సరైన వైద్యం, రిఫరల్ సౌకర్యాలను పొందేందుకు వారికి సులభతరం అవుతుందని తెలిపారు. ఎంప్యానెల్ సౌకర్యాలలో నమోదు చేసుకున్న సభ్యులందరికీ ఇన్‌పేషెంట్ చికిత్స, ఎంపానెల్డ్ హాస్పిటల్స్ మరియు డయాగ్నస్టిక్ సెంటర్లలో నగదు రహిత చికిత్స అందించబడుతుందని తెలియజేశారు.

# 1214 మెమోను రద్దు చేసి కార్మికుల సంక్షేమ పథకాలు అమలుచేయాలి.

**పోడూరు, మే 10, ప్రజాజ్యోతి న్యూస్ :** 1214 మెమో రద్దు చేసి కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం పోడూరు మండల కార్యదర్శి మోడీ మోజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోడూరు మండలం తూర్పు పాలెం గ్రామం ఆనందారావు పేటలో పోడూరు మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఉపాధికూలీలకు మజ్జిగ పంపిణి చేశారు . ఈసందర్బంగా మోజేష్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న లేబర్ కోడ్ లను అపాలన్నారు. ఉపాధికూలీలకు వేతనం రూ. 600 ఇవ్వాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు సొంత ఇంటి నిర్మాణానికి రుణాలు, పిల్లల చదువులకు స్కాలర్షిప్ లు సంక్షేమ బోర్డు ద్వారా అమలు చేయాలని అన్నారు. ఇప్పటి వరకు శాంక్షన్ చేసిన నిధులు ఇవ్వకుండా ఆపేసిన క్లయిమ్ లకు వెంటనే నిధులు విడుదల చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చర్యలను ఆపాలని డిమాండ్ చేశారు.కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో



రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మె జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో అరిగెల కిషోర్, కారెం సుజాత, పొలుమూరి లలిత, తాడిపర్తి పుష్పరత్నం, బూసి అనిల్, కారెం రెడ్డియ్య, కారెం మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పట్టిసీమ సుదర్శన కళ్యాణ వెంకటేశ్వరస్వామికి ఆలయంలో ప్రత్యేక పూజలు

**ఆలయ అర్చకులు శంకరమంచి వెంకట్రామ శర్మ**

**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ మే 10** పట్టిసీమ సుదర్శన కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలవరం తాళ్ళపూడి గోపాల పురం మండలాల నుండి మహిళా భక్తులు కాలినడకన వచ్చి మొక్కులు తీర్చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న గరుత్మంతుడు, ఆంజనేయుడు పంచముఖ ఆంజనేయుడు, శ్రీకృష్ణుడి విగ్రహాలకు గోమాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవిష్ణు సహస్రనామార్చన, అష్టోత్తర పూజలు, తులసి దళార్చన కార్యక్రమాలు ఆలయ అర్చకులు శంకరమంచి వెంకట్రామ శర్మ ఆధ్వర్యంలో అర్చకలు పండితులు నిర్వహించారు. ఆలయ కమిటీ మహిళలు





ఉదయం భక్తులకు పులిహోర, శెనగలు, పాయసం ప్రసాద వితరణ, కార్యక్రమం నిర్వహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు అన్న ప్రసాదాలు స్వీకరించారు. పోలవరం నాగరేశ్వరస్వామి, నూతనగూడెం శ్రీ దత్త వెంకటేశ్వరస్వామి, బోడిగూడెం వెంకటేశ్వరస్వామి ఆలయంలో, పాతపోలవరం అలివేలుమంగ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో, గుంజవరం ఉమా సహిత బోగలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

# గంగమ్మకు వజ్రాలు పొదిగిన తిలకం బహూకరణ





**మే 10,(ప్రజా జ్యోతి)తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది.. శనివారం ఉదయం అమ్మవారికి మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాధీశ్వరి శ్రీ రమ్యానంద భారతి స్వామినీ పసుపు కుంకుమ పట్టు వస్త్రాలతో కూడిన సారేను అందజేశారు. ఆలయం వద్దకు చేరుకున్న స్వామినికి ఆలయ ఈవో జయకుమార్ ఆధ్వర్యంలో అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం రమ్యానంద భారతి స్వామినీ గంగమ్మను దర్శించచుకున్నారు. అనంతరం రెండు లక్షలు విలువగల కెంపు, వజ్రాలతో కూడిన తిలకాన్ని అమ్మవారికి బహూకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తులు కోరిన కోర్కెలను నోసంగతూ భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజల్లుతున్న తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ ఆశీస్సులతో సకాలంలో వర్షాలు కురిసి దేశం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. దేశ సరిహద్దుల్లో పోరాడుతున్న మన సైనికులకు గంగమ్మ ఆశీస్సులు మెండుగా ఉండాలని ఎలాంటి ప్రాణ నష్టం ఆస్తి నష్టం వాటిల్లకూడదని, మన సైనికులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.

## ఘన నివాళులు అర్పించిన బోయ/వాల్మీకి సమితి రాష్ట్ర అధ్యక్షులు మారెళ్ళ అంజి వాల్మీకి

**ప్రజా జ్యోతి తుగ్గలి** దేశ రక్షణలో శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ శాసనసభ నియోజకవర్గం, గోరంట్ల మండలానికి చెందిన మురళి నాయక్ అనే సైనికుడు ప్రాణాలు కోల్పోవడం విషాదకరమని బోయ వాల్మీకి సమితి రాష్ట్ర అధ్యక్షులు మారెళ్ళ అంజి వాల్మీకి,తెలిపారు. దేశ రక్షణ లో వీర మరణం పొంది భరతమాత ఋణం తీర్చుకున్న నిజమైన దేశభక్తుడు, భారత త్రివర్ణ పతాకాన్ని గౌరవంగా నిలబెట్టేందుకు ఆయన చూపిన ధైర్యం త్యాగం మరిచిపోలేనిది. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్ కు బోయ వాల్మీకి సమితి,తరపున ఘన నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ దేవుడు వారికి ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. దేశం కోసం వీరమరణం పొందిన వీర సైనికుడు మృతికి మన హృదయాలు వేదన చెందుతున్నా, ఆయన దేశభక్తి, ధైర్యం, త్యాగం, సమర్పణ భారత యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని బోయ వాల్మీకి సమితి రాష్ట్ర అధ్యక్షులు మారెళ్ళ అంజి వాల్మీకి,తెలిపారు.



## అనంతగిరిలో కాఫీ హబ్ ఏర్పాటు.



**మే 10.ప్రజా. జ్యోతి న్యూస్.రిపోర్టర్.శంకర్** గిరిజన వ్యాపారులు. ఆర్థికంగా బలోపేత కావాలనే లక్ష్యంతోపాడేరు ప్రాజెక్టు అధికారి ప్రత్యేక శ్రద్ధ కనబరిచి.అనంతగిరి మండలం. ఎగువ శోభ పంచాయితీ పరిధి. బిసి పురము గ్రామ సూర్య డ్వాక్రా గ్రూపుకు ఐ.టీ.డీ.ఏ. నిధులు కేటాయిస్తూ 36.లక్షల రూపాయలు మంజూరు చేశారని.గ్రూప్ సభ్యులు తెలిపారు. నిధులు మంజూరు చేస్తూ స్వయంగా ఐ.టీ.డీ.ఏ.అధికారులే సామాగ్రి కొనుగోలు చేసి సభ్యులకు అప్పగించారని దీంతో మండల కేంద్రమైన అనంతగిరి వెలుగు గోడౌన్లో కాఫీ హబ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని సభ్యులు వివరించారు ఈ సందర్భంగా సభ్యులు శనివారం నాడు ప్రజా జ్యోతి తో మాట్లాడుతూ కాఫీ హబ్బు కేంద్రంలో ఎటువంటి రసాయనాలు కలపకుండా. అరకు కాఫీ తయారుచేసి కాఫీ వినియోగదారులకు.వ్యాపారులకు సరసమైన ధరకే అందజేయడం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా గిరిజన రైతులుహబ్ కేంద్రానికి కాఫీ గింజలు తీసుకుని వస్తే కాఫీ పౌడర్ తయారుచేసి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో కాఫీ పౌడర్ విక్రయం జరిగేందుకు చర్యలు తీసుకుంటున్నామని గ్రూపు సభ్యులు తెలిపారు.

## ముక్తి మార్గానికి హరినామ సంకీర్తన సోపానం..



**మే 10,(ప్రజా జ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** మోక్షమార్గం పొందడానికి హరినామ స్మరణ లేక హరి సంకీర్తన సులువైన మార్గమని రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి అన్నారు. కలియుగ వైకుంఠంగా పేరు పొందిన తిరుపతి నగరంలో అడుగడుగున ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడుతుంది. ముఖ్యంగా నగరవాసులు భజన మండలి గా ఏర్పడి ప్రతి శనివారం నగర సంకీర్తన చేయడం నగరానికి మరింత ఆధ్యాత్మిక శోభను తీసుకుని వస్తోంది. ఎప్పటిలాగే ఈ శనివారం కూడా భజన మండలి కళాకారులు సాంప్రదాయ వస్త్రధారణలతో నుదుటిపైన గోవింద నామలు తో మేళ తాళాలతో గోవింద నామ సంకీర్తనలు ఆలపిస్తూ భక్తి భావాన్ని తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరినామ సంకీర్తన లేక హరినామ స్మరణ మనిషిని దేవునికి దగ్గర చేస్తుందని మోక్షమార్గాన్ని ప్రసాదిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నగర సంకీర్తన మండలి సభ్యులు గుండాల గోపీనాథ్, వాసుదేవరెడ్డి, మునినాథ రెడ్డి, కొండే చెంగారెడ్డి, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, పొన్నాల జేజిరెడ్డి, విద్వాన్ కస్పా పద్మనాభం, మధు, కన్నప్ప గారి కేశవరెడ్డి, చంద్రబాబు నాయుడు, మేకల గంగయ్య, మల్లారపు వాసు, మురళి, విగ్రహాల కళ్యాణి, కళావతి, పార్వతి,జయమ్మ, సుభద్రమ్మ,అరుణ లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్దే లక్ష్యం గా సబ్సిడీ రుణాలు- ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ గారు



**మే 10,(ప్రజా జ్యోతి)తిరుపతి జిల్లా ప్రతినిధి** మహిళలు స్వయం ఉపాధి పొంది తద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేస్తున్నారని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. శనివారం వడమాలపేట మండలం వడమాల దళిత వాడ కు చెందిన కే. కావ్య, ఎనమల పాలెం దళిత వాడకు కు చెందిన సత్య, అప్పలాయగుంట దళిత వాడకు చెందిన గుణ లకు ప్రధానమంత్రి అజయ్, ఉన్నతి పథకం క్రింద ఒక్కొక్కరికి రు. 1,00,000/- చెక్కు ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ గారు పంపిణీ చేశారు..

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి 500 వెండి కలశాలతో గంగాజల అభిషేకం

**గుంతకల్లు మే 10 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి నాలుగవ రోజు జన్మోత్సవాలల్లో భాగంగా శనివారం అమ్మవారికి ఉదయం అలంకారం చేసి తదుపరి ప్రత్యేక కలశ పూజ చేసి దాదాపు 500 వెండి కలశాలతో గంగా జలాన్ని అమ్మవారికి అభిషేక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి మంగళహారతి నిర్వహించా రు.అన్న ప్రసాదం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దాదాపు 1000 మంది భక్తులు పాల్గొన్నారు.



# ప్రయాణికులు ఆర్టీసీ బస్ సర్వీస్‌ఉపయోగించుకోవాలి

**తాళ్లపూడి, మే10, ప్రజాజ్యోతి న్యూస్** కొవ్వూరు మరియు పరిసర ప్రాంత ప్రజలకు ఆర్.టి.సి కొవ్వూరు డిపో నుండి ప్రతి రోజు సాయంత్రం కొవ్వూరు బస్టాండ్ నుండి బయలుదేరి కాపవరం, తాళ్లపూడి, జంగారెడ్డిగూడెం, ఖమ్మం మీదగా మరియు కాపవరం తాళ్లపూడి,పోలవరం, దొండపూడి, కన్నాపురం జంగారెడ్డిగూడెం మీదగా హైదరాబాదు కు బస్ సర్వీసులునడపబడుతున్నవని డిపో మేనేజర్ వైవివియన్ కుమార్ తెలిపారు.ఆర్టీసీ బస్సులలోప్రయాణించి సురక్షితంగా గమ్య స్థానానికి చేరవచ్చునని తెలిపారుఅలాగే హైదరాబాదు బీహెచ్ఈఎల్ నుండి రాత్రి మరలా అదే రూట్లో కొవ్వూరు కు సర్వీస్. కలదని కావున కొవ్వూరు పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ యొక్క సర్వీసులనుఆదరించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని తెలిపారు.ఎందుకంటే మీ యొక్కఆదరణ లేకపోతే ఈ సర్వీసులను రద్దు చేయవలసిన పరిస్థితి ఉంటుదని దీనివల్ల ప్రైవేటు ట్రావెల్స్ వారికి అవకాశం కల్పించినట్లు అవుతుంది. ఇప్పటికే వారు సీజన్లో రేట్లు ఎలా పెంచుతున్నారో మీ అందరికీతెలిసినవిషయమేనని ఇక ఆర్టీసీబస్సులు కూడా లేకపోతే ఇక వారి ఇష్టారాజ్యం అయిపోతుందన్నారు కనుక ఆర్ టి సి బస్సుల్లో ప్రయాణం



చేసి ఒ ఆర్ (ఆక్యుపెన్సీ రేషియో) పెంచినట్లయితే బస్సులు తిప్పగలమని కావున దయచేసి ఆర్ టిసి ని ఆదరించండి అని

అన్నారు. అంతేకాకుండా కొవ్వూర్ డిపో నుండి ఉదయం 06.30 గంటలకు ఏలూరు కు ఎక్స్ప్రెస్ సర్వీసు నడపబడుతున్నది. ఈ సర్వీసు పంగిడి, దేవరపల్లి, నల్లజర్ల మరియు భీమడోలు మీదుగా ఏలూరు కేవలం 01.40 నిమిషములలో చేరును. కావున కొవ్వూరు నుండి విజయవాడ వెళ్ళుటకు గామన్ బ్రిడ్జి దగ్గరకు వెళ్ళి ఇబ్బంది పడకుండా కొవ్వూరు బస్టాండ్ నుండి ఈ ఎక్స్ప్రెస్ సర్వీసు లో ఏలూరు వరకు ప్రయాణించి ఏలూరు నుండి ఏలూరు డిపో నుండి నాన్ స్టాప్ బస్సు ద్వారా విజయవాడ చేరుటకు సులభతరం అవుతుంది. కావున కొవ్వూరు పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్టిసిని మరింతగా ఆదరించి మరిన్ని ఎక్స్ప్రెస్ సర్వీసులు పెంచుకుని మీ మా కొవ్వురు డిపో ను నిలబెట్టి అభివృద్ధి పథంలో నడిపించాలని అన్నారు. కొవ్వూరు డిపో కి సంబంధించి సరుకు రవాణా చెయ్యడానికి 10 టన్నుల పట్టే 2 క్లోస్ట్ గూడ్స్ వాహనాలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. ఆర్టీసీని ఆదరిస్తూ డిపో ఆదాయం వచ్చేలా అందరూ సహకరించాలని కోరారు

# పి4 పేరిట పేదలను అవమానిస్తున్న చంద్రబాబు

మావోయిస్టులను హతమార్చడం దారుణం...

పత్రికా స్వాతంత్ర్యాన్ని మంటగలుపుతున్న కేంద్ర ప్రభుత్వం..

సిపిఐ (ఎం) పోలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు.

**మే 10,(ప్రజా జ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** పి4 పేరిట చంద్రబాబు నడుపుతున్న నాటకం పేదలను అవమానించేదని సిపిఐ (ఎం) పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. తిరుపతిలో జరుగుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలకు హాజరైన బివి రాఘవులు మీడియాతో శనివారం మధ్యాహ్నం వేమన విజ్ఞాన కేంద్రం లో మాట్లాడారు. చంద్రబాబు నాయుడు దారిద్ర్యాన్ని నిర్మూలించే పేరిట రాష్ట్రంలో సాగిస్తున్న పథకం పి4... పేదలను అవమానించేదని, ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకొని పేదలను కార్పొరేటు శక్తులకు అప్పచెబుతున్నాదని, కార్పొరేట్ సామాజిక బాధ్యత పేరిట కొన్ని కంపెనీలు కేటాయించే డబ్బులను కొన్ని కుటుంబాలకు ఖర్చు చేయడం ద్వారా దారిద్యం రాష్ట్రంలో పోతుందనుకోవడం భ్రమేనని అన్నారు. దారిద్ర్య నిర్మూలనకు సహకరించే మార్గదర్శకులైన వారు ఆయా కంపెనీల్లో పని చేసే కార్మికులకు వేతనాలు పెంచి వారి నిజాయితీని నిరూపించుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పత్రికా స్వాతంత్రానికి, వాక్ స్వాతంత్రానికి, సభా స్వాతంత్రానికి భంగం కలిగించే రీతిలో వ్యవహరిస్తున్నదని తాజాగా ద వైర్ పత్రికను బ్లాక్ చేసిందని అన్నారు. కొన్ని




న్యూస్ పోర్టల్స్ ని, కొంతమంది జర్నలిస్టుల మీడియా వేదికలను, జమ్మూ కాశ్మీర్ లోని మక్తూం న్యూస్ పోర్టల్ ను, అనురాధ భాషిన్ అనే జర్నలిస్టు, అర్పిత శర్మ అనే పొలిటికల్ కామెంటేటర్ వెబ్ సైట్లను, సోషల్ మీడియా వేదికలను బ్లాక్ చేశారని ఆరోపించారు. బ్లాక్ చేసిన వెబ్ సైట్లను సోషల్ మీడియా వేదికలను అనుమతించాలని కోరారు.

## తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి ఎన్నిక ఏకగ్రీవం



**మే 10,(ప్రజా జ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుపతి రూరల్ మండలం లోని గ్రామపంచాయతీలలో తెలుగుదేశం పార్టీ కార్యవర్గ ఎన్నికలు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎలక్షన్ అబ్జర్వర్ నరసింహారెడ్డి తిరుపతి రూరల్ మండలం పార్టీ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి అధ్యక్షతన తిరుచానూరు క్లస్టర్ ఇంచార్జ్ చెరుకూరి మధుశేఖర్ ఆధ్వర్యంలో జరుపగా తిరుచానూరు గ్రామ కమిటీ అధ్యక్షులుగా వి. కిషోర్ రెడ్డి, జనరల్ సెక్రటరీగా దామా సాయి రాయల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు ఘనంగా సన్మానించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, అల్యూమినేని మధు, మధుశేఖర్, హరి రామ్ రెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.


## శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతరను పరిశీలించిన జిల్లా ఎస్పి వి.హర్షవర్ధన్ రాజు.



**మే 10,(ప్రజా జ్యోతి)తిరుపతి జిల్లా ప్రతినిధి** గంగమ్మ జాతర సంబంధించిన బందోబస్తు ఏర్పాట్లు తిరుపతి డిఎస్పి భక్తవత్సం కలిసి పరిశీలించారు. రోజుకు ఎంత మంది భక్తులు వస్తున్నారు... అనేదాని పై డిఎస్పిని అడిగి తెలుసుకున్నారు. క్యూలైన్ లను ఏర్పాట్లను పరిశీలించి... భక్తులతో మాట్లాడారు.డ్రోన్ కెమెరా తో ట్రాఫిక్ సమస్యలను పరిశీలించి... వేంటనే ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలన్నారు. జాతరకు వస్తున్న భక్తులకు అమ్మవారిని దర్శించుకొని క్యూలైన్వలో త్వరగా వెళ్ళె విధంగా చర్యలు తీసుకొవాలని సిబ్బంది ని ఆదేశించారు. అనంతరం దేవాలయం కమిటి సభ్యులతో మాట్లాడి.. ఎమైన సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలన్నారు. ఇతర ప్రాంతాల నుండి వస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో భక్తవత్సలం డిఎస్పి తిరుపతి టౌను, రామకృష్ణ చారి డిఎస్పీ ట్రాఫిక్ , శ్రీనివాసులు సిఐ ఈస్ట్ పోలీస్ స్టేషన్ తదితర సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీ పద్మావతి అమ్మవారి వసంతోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ





**మే 10,(ప్రజాజ్యోతి)తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వసంతోత్సవాలకు శనివారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. సాయంత్రం 6 నుండి రాత్రి 7.30 గంటల వరకు పుణ్యాహవచనం, రక్షాబంధనం, అంకురార్పణ, సేనాధిపతి ఉత్సవం నిర్వహించారు. శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మే 11 నుండి 13వ తేదీ వరకు వార్షిక వసంతోత్సవాలు జరుగనున్నాయి. భక్తులు ఒక్కొక్కరు రూ.150/- చెల్లించి వసంతోత్సవంలో పాల్గొనవచ్చు. ఈ ఉత్సవాల్లో భాగంగా మూడు రోజుల పాటు మధ్యాహ్నం 2.30 నుండి 4.30 గంటల వరకు శుక్రవారపు తోటలో అమ్మవారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం చేపడతారు. అలాగే రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. మే 12వ తేదీ ఉదయం 9.45 గంటలకు స్వర్ణ రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది. ఈ కార్యక్రమంలో ఆలయ సీనియర్ అర్చకులు బాబు స్వామి, డిప్యూటీ ఈవో గోవింద రాజన్, సూపరింటెండెంట్ రమేష్, ఆలయ ఇన్స్పెక్టర్లు చలపతి, సుభాస్కర్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయతే లక్ష్యంగా ప్రతీ ఒక్క పౌరుడు నిలబడాలి. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వైట్ల.



**పోడూరు /ఆచంట, మే10,ప్రజాజ్యోతి న్యూస్.** ఉగ్రవాద దుష్కర ముష్కర మూకల పై భారత సైన్యం వీరొచిత పోరాటం జరిపే వేళ, అందరం చేయి చేయి కలిపి పార్టీలు,వర్గాలు, ప్రదేశాలు అన్ని వదిలేసి ఒక్క భారతీయతే లక్ష్యం గా ప్రతి ఒక్క పౌరుడు నిలబడాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వైట్ల కిషోర్ కుమార్ అన్నారు.ఆచంట స్థానిక వైసీపీ కార్యాలయం లో శనివారం అయన మాట్లాడుతూ సరిహద్దులలో మన భారత సైన్యం ప్రాణాలొడ్డి పోరాడుతుందన్నారు. ఇప్పటికే ఇద్దరు వీర జవానులు వీర మరణం పొందారు,వారి త్యాగానికి గుర్తుగా అందరం సంఘటితం అవుదాంఅని పార్టీలకతీతం గా భారత ప్రభుత్వనీకి మద్దతుగా నిలుద్దాం, “పగవాడు మనపైకి వస్తె అందరం ఒకటేనని భారతీయతే మన ఎజెండా” అని తెలియజేద్దాం అని అయన తెలిపారు.ప్రతి ఒక్కరి భావనలో భారత దేశ మువ్వన్నెల జెండాను మాత్రమే తలచుకుందా మని తరతరాల ఉగ్రవాద ముష్కరుల పై జై భారతమాత అంటూ ఏక కంఠంతో నినదిద్దాం “ అని ఒక ప్రకటనలో అయన పిలుపునిచ్చారు.

## కబ్జాకు గురైన ప్రజా రహదారి.



**మే.10.( ప్రజా జ్యోతి) రిపోర్టర్.శంకర్** గిరిజన ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసి ప్రజానీకానికి అభివృద్ధి బాటలో పయనించే విధంగా విద్య వైద్యం .విద్యుత్..రహదారి వంటి మెరుగైన సౌకర్యాలు కల్పించి. అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లాలని ఉద్దేశంతో ప్రభుత్వాలు లక్షలాది రూపాయలు నిధులు మంజూరు చేస్తూ వస్తున్న సందర్భంలో. కొందరు భూ వ్యాపారులు భూములు కబ్జా చేయడమే కాకుండా ప్రజా రహదారులను కూడా వదలకుండా కబ్జా చేసిన వైనం. మండలంలో తోకూరు పంచాయతీ పరిధి లో గల దొరగుడా గ్రామానికి రహదారి నిర్మాణం నిమిత్తం 2024వ సంవత్సరంలో ఉపాధి హామీ పథకము కింద సుమారు 8. లక్షల రూపాయల నిధులు మంజూరు కాగా ఆ నిధులతో మండల కేంద్రమైన అనంతగిరి గ్రామానికి దగ్గర్లో గల ప్రధాన రహదారి నుండి దొరగుడా గ్రామానికి గ్రామ ప్రజల అవసరం నిమిత్తం రహదారి నిర్మాణం జరిగింది. అయితే ఈ రహదారిని ఒక మైదాన ప్రాంత వ్యాపారి కబ్జా చేసి అదే రహదారి నిర్మాణం పై తన అవసరం నిమిత్తం మరలా తిరిగి నిర్మాణం జరిపి ఉపయోగించుకుంటున్నారు. అంతేకాకుండా ఎనిమిది లక్షల రూపాయల ఖర్చుతో ప్రభుత్వం రహదారి నిర్మిస్తే రహదారికి ముందు భాగంలో వ్యక్తిగతంగా గేట్లు వేసి మూసివేసిన వైనం కనబడింది. ప్రజా రహదారులు కబ్జా చేసిన అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమైన విషయమని ప్రజలు వాపోతున్నారు. అధికారులు స్పందించి.మూసివేసిన గేట్లను తెరిపించి. స్థానిక ప్రజల రాకపోకలకు అవకాశం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## స్టేషన్ సిబ్బందికి హెల్మెట్లు బహుకరించిన ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా సైనికులు



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్.. ప్రత్తిపాడు నియోజకవర్గం** రోడ్డు భద్రతా నియమాల్లో భాగంగా వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పోలీస్ శాఖాధికారులు పదేపదే ప్రజలకు అవగాహన కల్పిస్తున్న నేపథ్యంలో స్టేషన్ సిబ్బందికి రక్షణ కవచంలా ఉండాలనే సదుద్దేశంతో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా సైనికులు,కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వెలుగుల నాని,యువ నాయకులు అంబటి బుజ్జి,గోపిశెట్టి శ్రీను,కార్మిక నాయకుడు పత్రి రమణల ఆధ్వర్యంలో ఎస్సై ఎస్ లక్ష్మి కాంతం చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ సిబ్బందికి హెల్మెట్లు బహుకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం అనేక కేసుల నిమిత్తం స్టేషన్ సిబ్బంది మండలంలో ఉన్న గ్రామాలు తిరగాల్సి ఉంటుందని,విపరీతమైన ఎండలు కాస్తున్న నేపథ్యంలో అన్ని కాలాల్లో కూడా రక్షణ కల్పించే వారి శిరస్సుకి రక్షణగా ఉండాలని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు హెల్మెట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముత్యాల రాంబాబు,జనసేన యువనాయకులు పి శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు

## చెక్ డాం నిర్మాణపు పనుల బిల్లులు అందక గిరిజన కాంట్రాక్టర్లు ఇబ్బందులు



గిరిజన ప్రజల వ్యవసాయం నిమిత్తం ఆయా గ్రామాలకు చెక్ డాం నిర్మాణాలు జరిపి ఆదుకునే భాగంలో ఉపాధి హామీ పథకం కింద మండలంలో తాడిగుడ. వాలాసి.సరియాపల్లి. లంగు పర్తి మొదలగు గ్రామాలలో చెక్ డాం నిర్మాణపు పనులు జరిగాయని. నిర్మాణలు పూర్తి చేసి నేటికీ ఐదు నెలలుగడుస్తున్న చెక్ డాం నిర్మాణపు పనుల బిల్లులు సంబంధిత శాఖ అధికారులు చెల్లించకపోవడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నామని. గిరిజన కాంట్రాక్టర్ పాంగి సందీప్( బాబి ) శనివారం నాడు ప్రజా జ్యోతి కలిసి తెలిపారు అధికారులు స్పందించి బిల్లులు చెల్లించాలనికోరారు.

# పాక్ ఉగ్ర దాడులలో వీరమరణం పొందిన జవాన్ మురళి నాయక్ ప్రాణ త్యాగం వృధా కాదు

**– సిపిఎం పట్టణ కార్యదర్శి కె.శ్రీను**




**బద్వేల్ మే 10 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక పట్టణంలో శనివారం నాడు సిందూర్ ఆపరేషన్ లో భాగంగా జమ్ముకాశ్మీర్ వద్ద భారత్, పాకిస్తాన్ మధ్య జరుగుతున్న దాడుల్లో శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన సైనికుడు మురళి నాయక్ వీర మరణానికి బాధతప్త హృదయాలతో సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి కె.శ్రీను మాట్లాడుతూ మే 8వ తేది గురువారం రాత్రి పాకిస్తాన్ జరిపిన కాల్పుల్లో సత్యసాయి జిల్లా, పెనుకొండ నియోజకవర్గం, గోరంట్ల మండలం, కళ్లితండాకు చెందిన జవాను మురళీనాయక్ (22) వీరోచిత పోరాటం నిర్వహించి ఐదు మంది పాకిస్తాన్ ఉగ్రవాదులను హతం చేసి వీరమరణం పొందారని, మురళీనాయక్ డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న రోజుల్లో 29-12-2022న ఆర్మీలో చేరారని,నాసిక్‌లో శిక్షణ,అస్సాంలో ఏడాది పాటు ఉద్యోగం తర్వాత పంజాబ్‌లో విధులు నిర్వహించారు. భారత్,పాకిస్తాన్ మధ్య యుద్ధ వాతావరణం ప్రారంభం కావడంతో జమ్ము కాశ్మీర్ సరిహద్దుకు వెళ్లారు.అక్కడ జరిగిన కాల్పుల్లో వీరమరణం పొందారని, ఆయన ప్రాణ త్యాగం వృధా కాదని దేశాన్ని రక్షించడంలో తన ప్రాణాలను త్యాగం చేసిన ధైర్య సైనికుడికి నివాళులు అర్పించారు.దేశం కోసం జవాన్ చేసిన అత్యున్నత త్యాగం మనకు ఎప్పటికీ స్ఫూర్తినిస్తుందని,జవాన్ కుటుంబానికి సానుభూతిని ప్రకటిస్తూ వీర జవాన్ కుటుంబానికి కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు తగిన సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ముడియం చిన్ని, షేక్ మస్తాన్ షరీఫ్, సగిలి రాయప్ప , పసుపుల మోక్షమ్మ, గంప అనంతమ్మ, నాగబాబు, పార్టీ కార్యకర్తలు మస్తాన్ బీ,సుబ్బరాయుడు, రామలక్ష్మమ్మ, వెంకటేశ్వర్లు, ఓబయ్య, ఈశ్వరమ్మ, లక్ష్మమ్మ, రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామికవేత్తలను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**జిల్లా కలెక్టర్ వెంకట మురళి..**

**సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల స్థాపనలో అన్ని ప్రభుత్వమే సమకూర్పు..**

**ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన..**

**కార్యక్రమంలో ఎమ్మెల్యేతో, పాల్గొన్న కలెక్టర్ ..**






**బాపట్ల, మే 10 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనల్లో భాగంగా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల కోసం ప్రభుత్వమే అన్ని సమకూరుస్తుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బాపట్ల మండలం తూర్పు బాపట్ల కొండబొట్లపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల పక్కనే ఏర్పాటు చేయనున్న ఎం ఎస్ ఎం ఈ ఎఫ్ ఎఫ్ సి (సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల, ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ వెంకట మురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కలిసి శనివారం భూమి పూజ చేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి ఇంటి నుండి పారిశ్రామికవేత్తలను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో సూక్ష్మ, చిన్న పరిశ్రమల కొరకు ఇండస్ట్రియల్ పార్క్ నిర్మిస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పం తక్షణమే అమల్లోకి వచ్చేలా ప్రభుత్వం వేగంగా పనిచేస్తుందన్నారు. ప్రకటించిన వెంటనే భూమిని గుర్తించడం, నిర్మాణ పనులు ప్రారంభించడానికి ఏర్పాట్లు జరిగాయన్నారు. మొదటిగా బాపట్లలో 4.5 ఎకరాల భూమిలో పార్క్ నిర్మిస్తున్నట్లు వివరించారు. జాతీయ రహదారికి పక్కనే పార్క్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం నుంచి ఈ పార్క్ కి రూ.12 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. రెండు నుంచి మూడు అంతస్తులు ఉండేలా 80 గదులు నిర్మిస్తున్నామన్నారు. ఇందులో 30 గోదాములు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎఫ్ ఎఫ్ సి (ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్)లో ఉత్పత్తుల తయారీదారులకు అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. పొదుపు మహిళలు, యువతీ, యువకులు ఎవరైనా ఉత్పత్తులు తయారు చేసుకుంటామని ముందుకు వస్తే వారికి కేటాయిస్తామన్నారు. అన్ని మౌలిక సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రహదారులు, విద్యుత్, భవనం, గోదాములు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఇక్కడకు వచ్చి తమ ఉత్పత్తులు ప్రారంభించడానికి అన్ని సిద్ధం చేస్తామన్నారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. యువతి, యువకులను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలనుగా మార్చాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి చిన్న, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు ఎంతగానో సహకరిస్తున్నాయన్నారు. అన్ని రకాల ఉత్పత్తులకు ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ కేంద్రంగా మారనుందన్నారు. రైతుల సైతం తమ పంటలను నిల్వ చేసుకునేలా గోదాములు నిర్మించనున్నట్లు వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చేయడానికి ఉన్నత లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు వెళ్తున్నారని చెప్పారు. పార్కుల నిర్మాణం, అందులో మౌలిక సదుపాయాలు కల్పించడం ఔత్సాహికులకు ఎంతో మేలు చేసినట్లేనన్నారు. చిన్నచిన్న ఉత్పత్తులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఎంతో సహకరిస్తున్న విషయాలను ప్రజలు గుర్తించాలన్నారు. ముఖ్యంగా యువతీ, యువకులకు ప్రభుత్వం కల్పించే గొప్ప అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పరిశ్రమల స్థాపనతో యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా దొరుకుతాయని బాపట్ల పట్టణ అభివృద్ధి సంస్థ చైర్మన్ సలకల రాజశేఖర్ బాబు పేర్కొన్నారు. ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా అమలులోకి తెస్తోందన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడానికి మౌలిక సదుపాయాలన్నీ ప్రభుత్వమే కల్పించడం అభినందనీయమ న్నారు. కార్యక్రమంలో బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, ఏపీఐఐసీ గుంటూరు జోనల్ మేనేజర్ నరసింహారావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వై రామకృష్ణ, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏలకు ప్రమోషన్లు కల్పించాలి

**ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి – ఈశ్వరయ్య**






**బద్వేల్ మే 10 (ప్రజా జ్యోతి న్యూస్) :** కడప జిల్లా బద్వేల్ రెవిన్యూ డివిజన్ పరిధి లో రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ)లకు ప్రభుత్వం వీఆర్ఏల విద్యార్హతలు మేరకు సీనియార్టీ ప్రకారం లిస్టు తయారుచేసి అటెండర్ వాచ్ మెన్ పోస్టులు నియామకాలు చేయాలని ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మది ఈశ్వరయ్య ప్రభుత్వాన్ని కోరారు. బద్వేల్ పట్టణం లోని ఎన్జీవో హెూం నందు రాష్ట్ర కార్యదర్శి గుర్రాల హరికృష్ణ అధ్యక్షతన ఏర్పాటుచేసిన వీఆర్ఏ లు సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా వీఆర్ఏల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా తిష్ట వేసి ఉన్నాయని ఉద్యోగుల అభీష్టం మేరకు ఏర్పడిన కూటమి ప్రభుత్వం వీఆర్ఏలకు తక్షణమే ప్రమోషన్లు కల్పించి ఊరట కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం యొక్క స్పందన కొరకు వీఆర్ఏలు ఎదురుచూస్తున్నారని. బద్వేలు రెవిన్యూ డివిజన్ కేంద్రం నూతనంగా ఏర్పడడంతో పాటు డివిజన్ లోని అన్ని తాహాశీల్దార్ కార్యాలయాలలో ఖాళీగా ఉన్న అటెండర్ వాచ్ మెన్ పోస్టుల నందు వీఆర్ఏలను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇందుకోసం త్వరలో అధికారులను స్వయంగా కలిసి వినతి పత్రాలు ఇవ్వాలని ఈ బృహత్తరమైన కార్యక్రమం నకు వీఆర్ఏ లు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నల్లిపోగు నాగేశం. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెల్లూరు సురేష్. కడప జిల్లా అధ్యక్షులు కే పుల్లయ్య. జిల్లా ప్రధాన కార్యదర్శి బి నాగసుబ్బయ్య యాదవ్. జిల్లా ఉపాధ్యక్షులు సి.మణికుమార్. బద్వేల్ మండలం అధ్యక్షులు ఆర్ గురవయ్య. మండల కార్యదర్శి రాజేష్ కుమార్ .మండల ఉపాధ్యక్షురాలు నాగరాణి. ఏరియా గౌరవ అధ్యక్షులు వి.వీరశేఖర్. ఎఐటియుసి ఏరియా కార్యదర్శి పి.వి. రమణ. ఏఐవైఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి పి.బాలు.దళిత హక్కుల పోరాట సంఘం జిల్లా నాయకులు పడిగే వెంకటరమణ. వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా అధ్యక్షులు పొంగూరు నాగరాజు. వీఆర్ఏలు లావణ్య. ప్రియాంక. మాణిక్యమ్మ. మద్దెల సుబ్బయ్య. వెంకటసుబ్బయ్య యాదవ్. నారాయణ.సంపత్ కుమార్. కర్ణ. చెన్నయ్య. తదితరులు పాల్గొన్నారు.

## అమర జవాన్ మురళీనాయక్‌కి ఘన నివాళి.



**నందిగామ, మే 10 –** ప్రజాజ్యోతి భారత్-పాకిస్తాన్ యుద్ధంలో అమరుడైన మురళీనాయక్‌కు నందిగామ వైస్సార్సీపీ కార్యాలయంలో డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పార్టీ నేతలు తో కలసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు మాట్లాడుతూ యుద్ధంలో మురళీ నాయక్ చూపించిన తెగువ, ఆయన త్యాగం దేశంలోని ప్రతి పౌరునికీ స్ఫూర్తినిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.


## మద్యపాన వ్యసనాలు దుష్ఫలితాలు పై అవగాహన కార్యక్రమం..



**బాపట్ల, మే 10 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** నవోదయం 2.%వా% కార్యక్రమంలో భాగంగా శనివారం బాపట్ల 3వ వార్డు, రాజీవ్ గాంధీ కాలనీ లో కేర్ – కమిటీ ఫర్ ఆల్కహాల్ అవేర్నెస్ అండ్ రెస్పాన్సివ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో బాపట్ల డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ బి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మద్యపాన వ్యసనం వల్ల దుష్ఫలితాలు దానివలన సమాజంలో ఎదురయ్యే సమస్యలు వ్యసన విముక్తికి అవకాశాలను ఆయన వివరించారు. డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ శ్రీమతి ఎస్ . విజయమ్మ మాట్లాడుతూ వ్యసనం నుండి విముక్తి పొందాలనీ డి అడిక్షన్ సెంటర్లలో చేర్పించిన ఎడల వారు వ్యసన విముక్తికై అన్ని విధాల తోడ్పాటు అందిస్తారని తెలిపారు. డిస్ట్రిక్ట్ సోషల్ వెల్ఫేర్ అధికారి శ్రీమతి రాజా దెబోరా మాట్లాడుతూ మద్యపాన వ్యసనం వల్ల వ్యక్తులు కుటుంబము ఎదుర్కొనే ఆర్థిక, సామాజిక ఇబ్బందులను గురించి కూలంకషంగా వివరించారు. కార్యక్రమంలో నరాల మరియు మానసిక వైద్య నిపుణులు డాక్టర్ సందీప్, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ , బాపట్ల ఏరియా కోఆర్డినేటర్ అబ్జర్వేషన్ సైకాలజిస్ట్ శ్రీమన్నారాయణ, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ గీతిక, ఎస్సై లు ప్రభుదాస్ మరియు మౌనిక, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 12న జరగను స్వామివారి రథోత్సవం కోసం ట్రయల్ రన్..

**కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేగేశన..**



**బాపట్ల, మే 10 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ఈనెల 12వ తేదీన జరగనున్న భావపురి క్షీర భావన్నారాయణ స్వామి వారి రథోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకుందామని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం రథోత్సవానికి ముందుగా నిర్వహించిన రథం ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. భక్తుల సహకారం, నిర్వాహకుల సమన్వయం, పోలీసులు మరియు సేవా సంఘాల అంకితభావంతో ఈ కార్యక్రమం శాంతియుతంగా జరిగినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రథాన్ని లాగేందుకు వచ్చిన భక్తుల ఉత్సాహం,భక్తి భావం చూడముచ్చటగా ఉంది అని అన్నారు. ఈ నెలలో 12 వ తేదీన జరగబోయే స్వామి వారి రథోత్సవాన్ని మరింత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకుందామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## ప్రకృతి వ్యవసాయం లాభదాయకం


**మాజీ సర్పంచ్, విజయనగరం పార్లమెంట్ బీసీ కమిటీ అధికార ప్రతినిధి కంచరాన సూరన్న నాయుడు**





**జి సిగడాం , ప్రజా జ్యోతి న్యూస్:** ప్రకృతి వ్యవసాయం ఎంతో లాభదాయకం అని మాజీ సర్పంచ్, విజయనగరం పార్లమెంట్ బీసీ కమిటీ అధికార ప్రతినిధి కంచరాన సూరన్న నాయుడు అన్నారు.జి సిగడం మండలం ధవళ పేట గ్రామంలో గ్రామసభను ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా ఎం.టి కృష్ణ మాట్లాడుతూ గ్రామంలో ఎక్కువగా వరి ప్రధాన పంట కాబట్టి వరి పంటలో ఉడుపు లో నవధాన్యాలు కిట్టు 650 రూపాయలు, వరి ఎదలో 200 రూపాయలు కిట్టు గా తయారుచేసి రైతులకు వాటి ఉపయోగాలు లాభాలు గురించి వివరించారు. ప్రకృతి వ్యవసాయ పై అవగాహన కలిగి ఉన్న మాజీ సర్పంచ్, విజయనగరం పార్లమెంట్ బీసీ కమిటీ అధికార ప్రతినిధి కంచరాన సూరన్న నాయుడిని,పి నారాయణ రావు ను రైతులు సమక్షంలో సన్మానం చేశారు.అనంతరం ధవళ పేట గ్రామంలో ప్రకృతి వ్యవసాయం నవధాన్యాలు విస్తరించేలా ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సూరన్న నాయుడు మాట్లాడుతూ సహజ వ్యవసాయ పద్ధతులను అవలంభించడం ద్వారా పంటలు అధిక దిగుబడులు లభించడమే కాకుండా మానవాళి ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన యువనేత రితేష్ రెడ్డి



**బద్వేల్ మే 10 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త యువనేత రితేష్ రెడ్డి బద్వేల్ మండలం తిరువెంగళాపురం గ్రామపంచాయతీ లోని పాపిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన భూమిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి గారి కుమార్తె వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి. జోగిరెడ్డిగారిపల్లె రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిట్టూరి వారి వివాహ వేడుకలో పాల్గొన్న మురళిరాజు




**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలు ఫంక్షన్ హాల్ లో జరుగుచున్న ధర్మవరం గ్రామానికి చెందిన చిట్టూరి రాంబాబు కుమారుడు రాజేష్ వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు %ః% నరసాపురం పార్లమెంటు పరిశీలకులు%ః% ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ముదునూరి సీతారామరాజు ,కోలా తాత బాబు ,జువ్వల సత్యనారాయణ బొల్లు నాగేశ్వరరావు ,జువ్వల దొరబాబు,మరియు వైస్సార్సీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామ మాజీ సర్పంచ్‌కు నివాళి అర్పించిన దళిత జేపీసీ




**తాళ్లపూడి ,మే10, ప్రజా జ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామమాజీ సర్పంచ్ మల్లిపూడి చిన్న రాములు ఇటీవల మరణించారు మరణ వార్త తెలుసుకుని మండల దళిత జేఏసీ తరపున శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసినివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చడం జరిగిందిపరామర్శించిన వారిలో జేఏసీ చైర్మన్ యాళ్ళ బాబురావు,ఎంపీపీ పోసిరాజు, సర్పంచ్ గండిరాంబాబు,గూడా విజయరాజు, పిట్టా శ్రీనివాస్,కొల్లిదుర్గారావు, నూతంగి సురేష్, దాకే రాజు, బాబ్జీ తదితరులు ఉన్నారు


## తిరుపతి గంగమ్మను దర్శించుకున్న రైల్వే స్టేషన్ డైరెక్టర్

**మే 10(ప్రజా జ్యోతి)తిరుపతి జిల్లా ప్రతినిధి**



తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం తాతయ్య కొండ గంగమ్మ గంగ జాతర సందర్భంగా దొర వేషం, భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడం జరుగుతున్నది. తిరుమల తిరుపతి దేవస్థానం వారు అమ్మవారి సారే ఉరేగింపు తిరుపతి గోవిందరాజ స్వామి వారి ఆలయం నుండి గంగమ్మ ఆలయం కు ఊరేగింపుగా చేరుకుంది. గంగమ్మ జాతర సందర్భంగా తిరుపతి రైల్వే స్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర సందర్భంగా గంగమ్మ ఆలయంలో అమ్మవారికి వెయ్యి కళ్ళు దుత్తలు తొ తిరుపతి రైల్వేస్టేషన్ స్టేషన్ డైరెక్టర్ కూప్పాల సత్యనారాయణ ప్రదక్షణ చేసి మొక్కులు చెల్లించుకొన్నరు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో జయకుమార్ పాల్గొన్నారు.


## పైప్ లైన్ పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**బద్వేల్ మే 10 (ప్రజా జ్యోతి న్యూస్)** నేషనల్ హైవే విస్తరణలో భాగంగా బ్రహ్మంసాగర్ నుండి బద్వేల్ మునిసిపాలిటీ కి నీళ్లు వచ్చే పైప్ లైన్ ను 5.7 కోట్లు తో రీప్లేస్ చేస్తున్న పైప్ లైన్ పనులను శనివారం మున్సిపల్ కమిషనర్ పరిశీలించారు.

# అమరవీరులు, స్వతంత్ర సమరయోధులుకామ్రేడ్స్‌కు ఘన నివాళులు.



**పోడూరు /పెనుమంట్ర, మే 10,ప్రజాజ్యోతి న్యూస్.** అమరవీరుడు ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు కామ్రేడ్ కలిదిండి సూర్యనారాయణ రాజు 75 వర్ధంతి మరియు గొలగాని అచ్చియ్య (పేరంటాలు ) 34వ వర్ధంతి సందర్భంగా పెనుమంట్ర మండలం పొలమూరు గ్రామం నుండి వీరవాసరం మండలం బుధ రాయుడు చెరువు మోటార్ సైకిల్ పై ర్యాలీగా అమరవీరుడు సూర్యనారాయణ రాజు పేరంటాలు జోహార్లు అంటూ నినదిస్తూ సాధిస్తాం అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తామని సిపిఎం నాయకులు శనివారం నినదించారు. సూర్యనారాయణ రాజు స్తూపం వద్ద పార్టీ స్థూపంపై ఉన్న పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు జుత్తుగా నరసింహా మూర్తి ఆవిష్కరించారు. అనంతరం స్థూపంపై ఉన్న సూర్యనారాయణ రాజు చిత్రపటంపై మహిళా నాయకులు సాంబయ్యమ్మ, కె పద్మజ, భారతి,సూర్య కుమారి నివాళులర్పించారు. కామ్రేడ్ పేరంటాలు చిత్రపటానికి పాలమూరు శాఖ కార్యదర్శి రాపాక ఆశీర్వాదం ,లింగం సత్యనారాయణ, బాబురావు పూలమాల వేసి నివాళులర్పించారు. స్థూపం వద్ద జరిగిన సభ కార్యక్రమనికి పెనుమంట్ర మండల కార్యదర్శి కె ప్రసాద్ అధ్యక్షత వహించి న సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ మాట్లాడుతూ అమరవీరుడు నారాయణరాజు. పేరంటాలు ప్రజలకోసం చేసిన త్యాగాలు నేటి యువతకు వివరించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.భవిష్యత్తు సోషలిజం ఆవశ్యకత గురించి ప్రజలందరికి వివరించడం కోసం కమ్యూనిస్టు పార్టీ సభ్యులు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికులు కౌలు రైతులు వ్యవసాయ యేతర కార్మికులను చిన్న సన్నకారు రైతులు సంఘటతం చేయడం ద్వారానే అమరవీరుల త్యాగాలకు నిజమైన నివాళ్ళని గోపాలన్ అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు నరసింహమూర్తి మాట్లాడుతూ అమరవీరుల ఆశయాలు సాధనకు మనందరం కృషి చేయడం ద్వారానే వారికి నిజమైన నివాళ్ళని అన్నారు లింగం సత్యనారాయణ చింతపల్లి సత్యనారాయణ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ సభ్యులు చింతపల్లి తిరుమలరావు కె ప్రసాద్ పిల్లి రాజారావు పి సూర్యనారాయణ పి సత్యనారాయణ తూటే సురేష్ . పిల్లి శ్రీనివాస్ . నాగేశ్వరరావు . మారియా నాయుడు. కోప్పిశెట్టి నారాయణమూర్తి. గంటి ఆంజనేయులు పెచ్చెట్టి ప్రసాద్. శ్రీరామ మూర్తి దొంగ నాగేశ్వరరావు. కే ప్రమోద్. పి లక్ష్మీనారాయణ మంగ సూర్య నారాయణ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన




**బద్వేల్ మే 10 (ప్రజా జ్యోతి న్యూస్)** శనివారం నాడు బద్వేల్ మండలం తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోనీ అంతరాజుపురం,సచివాలయం, గుండంరాజు పల్లి, యసి. టీ కాలనీ నందు సికిసిల్ అనిమియా రీప్రొడక్టివ్ మరియు చైల్డ్ హెల్త్ , ప్రధానమంత్రి జననీ యోజన , కిషోరి వికాస్ లో భాగంలో తల్లికి వందన, గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాల ఆరోగ్య కార్యక్రమములపై అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ బి.వెంగయ్య మాట్లాడుతూ గిరిజనులైన జనాభాలో సీక్సెల్ అనీమియా ఏర్పడే దానికి అవకాశం ఉన్నందువలన ముందు జాగ్రత్తల కోసం ప్రభుత్వం వారు సీకసెల్ అనిమియా గుర్తించేదానికి రాపిడ్ టెస్టు నిర్వహించారు. ఈ సికిసిల్ అనిమియా పైన గిరిజనులు అందరికీ రాపిడ్ టెస్ట్ తో స్క్రీనింగ్ చేసి పాజిటివ్ ఉన్నవారికి పై అధికారులకు తెలియజేసి చికిత్స ఇప్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అదే విధంగా టీకాల కార్యక్రమంలో ప్రతి పుట్టిన బిడ్డనుండి ఐదు సంవత్సరాల పిల్లలందరికి కూడా వ్యాక్సిన్ ప్రివెంటబుల్ డిసీజెస్ సంబంధించిన టీకాలు ఇప్పించి వ్యాధులు నివారణ కొరకు తోడ్పడునని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి యోజన కార్డులను ఈ కేవైసీ 70 సంవత్సరాల పైబడిన అందరికీ చేసి ఐదు లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించవలసిందిగా పేర్కొన్నది, మాతృ మరియు శిశు సంరక్షణలో భాగంగా ప్రతి అర్హులైన దంపతులను గుర్తించి 12 వారాల లోపల గర్భిణీ స్త్రీలను నమోదు చేసి తల్లి పిల్లలను సంరక్షణ చేసి మాతృ మరణాలు శిశు మరణాలను తగ్గించవలసినదిగా పేర్కొన్నారు. అదేవిధంగా బాల్య వివాహాలను నివారించాలి గర్భస్థ శిశువు పిండ నిర్ధారణ చేయకూడదు బాలికల సంరక్షణ చేయవలసిన బాధ్యత మన పైన ఉన్నది కాబట్టి ప్రతి ఒక్కరూ బాలికల సంరక్షణలో భాగంగా ప్రతి బాలికను చదివించాలి సంరక్షించాలి తర్వాత పిండ నిర్ధారణ చట్టం పైన అవగాహన కలిగి, గర్భంలో లింగ నిర్ధారణ చేయకూడదని అడగకూడదని అలా అడిగిన చెప్పిన ప్రోత్సహించిన వారికి జైలు శిక్ష తప్పదని, ప్రజలకు అవగాహన కల్పించారు. ఎండలు తీవ్రంగా ఉండటం వలన ప్రతి ఒక్కరూ ఉదయం నుండి 11 గంటలకు పనులు ముగించుకొని ఇంటికి చేరవాలని అదేవిధంగా దాహము, నీరసం ఉన్నట్లయితే మీ సమీప ఆరోగ్య కేంద్రానికి లేదా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరానికి వెళ్లి మరి మీ దగ్గర అందుబాటులో ఉన్నటువంటి అంగన్వాడి సెంటర్ లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంటాయి, అ ద్రావణం ఉపయోగించుకొని డీహైడ్రేషన్ మరియు డయోరియల్ నివారణ చేసుకొని ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని పేర్కొన్నారు, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలు,వయస్సు బారిన వారు వేసవికాలంలో చాలా జాగ్రత్తలు తీసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కిషోరి వికాస్ ప్రోగ్రాంలో ఈరోజు అంగన్వాడి సెంటర్ నందు తల్లికి వందనాలు ప్రోగ్రామ్ పైన ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేట్ బి వెంగయ్య. ఏ.ఎన్.ఎం వాణిశ్రీ, స్వాతి అంగన్వాడి టీచర్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎడారిగా మారుతున్న మూసీ ప్రాజెక్టు

**నల్గొండ :** నాగార్జునసాగర్ ప్రాజెక్టు తర్వాత ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండో అతిపెద్ద ప్రాజెక్టు మూసీకి ముప్పు పొంచి ఉంది. ఓవైపు మూసీ జలాశయానికి పూడిక ముప్పు ముంచుకొస్తుండగా.. మరోవైపు జలాశయ నీటి సామర్థ్యం తగ్గి ఆయకట్టు విస్తీర్ణం తగ్గిపోయింది.ఉమ్మడి పాలకులకు తోడు.. గత బీఆర్ఎస్ సర్కారు నిర్లక్ష్యం పుణ్యమం టూ మూసీ ప్రాజెక్టు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యింది. పలుమార్లు ప్రాజెక్టు గేట్లు వరద నీటికి కొట్టుకుపోయిన నీరంతా సముద్రం పాలయ్యింది. 42వేల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో నిర్మిం చిన మూసీ ప్రాజెక్టు నేడు శిథిలావస్థకు చేరుకుంటోంది.ఏటా వరద నీటికి భారీగా మట్టి వచ్చి ప్రాజెక్టులోకి చేరుతోంది. ఇటీవల కేంద్ర జలసంఘం నిర్వహించిన సర్వేలోనూ మూసీ ప్రాజెక్టు 15 శాతానికి పైగా పూడిపోయినట్టు నివేదికతో సహా బహిర్గతం చేసింది. నిజానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా నిండా ఉద్దండ నేతలే ఉన్నా.. మూసీ ప్రాజెక్టుపై మాత్రం శీతకన్ను వీడడం లేదు. మరోవైపు ప్రాజెక్టులో నీటి సామర్థ్యం తగ్గి రైతాంగం భారీగా నష్టపోతున్నా.. అధికారులు, ప్రజాప్రతినిధులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు.మూసీ ప్రాజెక్టు నిర్మాణంలో అప్పట్లో మంచి టెక్నాలజీ వినియోగించారు. ప్రాజె క్టుకు గేట్ల కింది భాగంలో 10 స్కవర్ గేట్లను ఏర్పాటు చేశారు. వరద నీటిరూపంలో ప్రాజెక్టు గేట్ల వద్దకు చేరే మట్టి, బురదను స్కవర్ గేట్లు ఎత్తి బయటకు పంపే వీలు ఉంటుంది. అయితే 1987లో మూసీకి వచ్చిన వరద తాకిడికి 8వ నంబర్ స్కవర్ గేటు పూర్తిగా కొట్టుకుపోయిందిశిథిలావస్థకు చేరిన 10 స్కవర్ గేట్లను కాం క్రీట్తో పూర్తిగా మూసేయడంతో అప్పటికీ సమస్య తీరిపోయింది. కానీ ప్రాజెక్టు భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారని చెప్పాలి. వాస్తవానికి రంగారెడ్డి జిల్లా వికా రాబాద్ అడవుల్లో మొదలై.. హైదరాబాద్, భువనగిరి, నల్లగొండ జిల్లాల మీదుగా సూర్యాపేటకు వచ్చి చేరుతుంది.పైప్రాంతంలోని వరద నీటితో పాటు ఉపనదులు, వాగులు వంకల్లోని ఇసుక, మట్టి కొట్టుకుని ప్రాజెక్టులోకి భారీగా చేరు తుంది. ఈ పరిస్థితిని అప్పట్లోనే అంచనా వేసిన నిపుణులు మూసీ ప్రాజెక్టుకు స్కవర్ గేట్లు ఏర్పాటు చేశారు. కానీ గత పాలకులు వాటిని పట్టించుకోకుండా కాంక్రీట్తో స్కవర్ గేట్లను మూసేయడంతో సిల్ట్ బయటకు పోయే పరిస్థితి లేకపోయింది. దీంతో మూసీ ప్రాజెక్టు ఏటేటా పూడిపోతోంది.మూసీ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నకిరేకల్, సూర్యాపేట, మిర్యాలగూడ, నల్లగొండ నియోజకవర్గాల పరిధిలోని 40 గ్రామాలకు చెందిన 41,800 ఎకరాల్లో ఖరీఫ్ వరి సాగుకు నీటిని అందించేలా లక్ష్యంగా పెట్టుకున్నారు.అయితే ఆ సమయంలో ఆశించిన మేరకు వరద ప్రాజెక్టుకు చేరకపోవడంతో 1973లో దీన్ని యాసంగిలో ఆరుతడి పంటలకు నీటిని అందించే ప్రాజెక్టుగా మార్చిన అధికారులు సాగు విస్తీర్ణాన్ని 33వేల ఎకరాలకు కుదించారు. నిజానికి ఈ ప్రాజెక్టు నిర్మించిన మొదట్లో సదరు 4 నియోజకవర్గాల్లోని 45వేల ఎకరాలకు సాగునీరు, సూర్యాపేట పట్టణానికి తాగునీటిని అందించిన ఘన చరిత్ర ఉన్న ఈ ప్రాజెక్టులో పూడిక చేరడంతో ప్రస్తుతం కేవలం 30వేల ఎకరాలకు సైతం నీటిని అందించలేని దుస్థితికి చేరింది. పూడికతో నిండి ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యాన్ని కోల్పోయింది.మూసీ ప్రాజెక్టులో పూడిక తొలగిస్తే.. దాదాపు 15వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం దక్కుతుంది. కొత్త ప్రాజెక్టులు నిర్మించడం కంటే.. ఉన్న ప్రాజెక్టులను కాపాడుకుంటే.. ఎన్నో వ్యయప్రయాసలు తప్పుతాయని రైతాంగం అభిప్రాయపడుతోంది.కేంద్ర జలసంఘం(సీడబ్ల్యుసీ) గతేడాది హైడ్రోగ్రాఫిక్, రిమోట్ సెన్సింగ్ సాంకేతికతతో నిర్వహించిన సర్వే మూసీకి పూడిక ముప్పును హెచ్చరించింది. దేశవ్యాప్తంగా 87జలాశయాలు పూడిక కారణంతో వేగంగా నీటినిల్వ సామర్థ్యాన్ని కోల్పోతున్నాయని పేర్కొన్న సీడబ్ల్యుసీ సర్వేలో తెలంగాణలోని ఉస్మాన్సాగర్తో పాటు మూసీ జలాశయం ఉన్నాయి.మూసీ జలాశయంలో ఇప్పటికే 15.32శాతం మేర సెడిమెంటేషన్(పూడిక) ఉందని పరిరక్షణ చర్యలు తప్పనిసరని ఈ సర్వే సూచించింది. 4.46టీఎంసీల నీటినిల్వ సామర్థ్యంతో నిర్మితమైన మూసీ నిర్మించిన నాటి నుంచి

# ఆపరేషన్ కగార్‌కు తాత్కాలిక బ్రేక్

**హైదరాబాద్ :** తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌కు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇండియా- పాకిస్తాన్ సరిహద్దుల్లో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం అత్యవసరంగా ఈ నిర్ణయం తీసుకుంది. మావోయిస్టుల కంచుకోటగా భావిస్తున్న కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో విస్తృతంగా తనిఖీలు చేస్తున్న అఖీఖఈ బలగాలను వెంటనే వెనక్కి రావాల్సిందిగా ఉన్నతాధికారులు ఆదేశించారు. తెలంగాణ సరిహద్దుల్లో వ్యూహాత్మకంగా మోహరించిన అఖీఖఈ కోబ్రా ప్రత్యేక దళాల జవాన్లు వెంటనే తమ హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు అందాయి. దీంతో ములుగు జిల్లాలోని సున్నితమైన ప్రాంతాల నుంచి బలగాలు ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొనడానికి హుటాహుటిన బయలుదేరుతున్నాయి. భారత్-పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొన్న నేపథ్యంలో, దాదాపు 5 వేల మంది అఖీఖఈ జవాన్లను కర్రెగుట్టల నుంచి వెనక్కి రప్పిస్తున్నారు. ఈ బలగాలు రేపటి ఉదయానికల్లా అంతర్జాతీయ సరిహద్దుకు చేరుకోనున్నాయి. దేశ భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే, ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యంలో మావోయిస్టులపై పోరాటం మాత్రం కొనసాగుతుంది. అక్కడ ఆఖీఉ, ౫ఈ, బస్తర్ ఫైటర్స్ ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్ యథావిధిగా కొనసాగనుంది. దాదాపు 20 రోజులుగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు హతమయ్యారు. ఏప్రిల్ 26న 38 మంది, మే 7న 22మందితో పాటు మరికొందరు మరణించారు. ఈ ఆపరేషన్‌లో నలుగురు పోలీసులు సైతం ప్రాణాలు కోల్పోయారు. ఇదిలా ఉండగా.. తెలంగాణ రాష్ట్ర కమిటీకి చెందిన మావోయిస్టులు ఆరు నెలల పాటు కాల్పుల విరమణను ప్రకటించారు. పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజల నుండి శాంతి చర్చల కోసం వస్తున్న డిమాండ్ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు మావోయిస్ట్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రతినిధి జగన్ లేఖ విడుదల చేశారు. శాంతి చర్చలకు అనుకూలమైన వాతావరణం ఏర్పరచడానికి ఈ కాల్పుల విరమణ ప్రకటన ఒక ప్రయత్నంగా చూడాలన్నారు. తాజాగా భారత్, పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తల నేపథ్యంలో ఆపరేషన్ కగార్‌కు కేంద్రం తాత్కాలికంగా బ్రేక్ వేసింది.



# పిల్లలను చంపే పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదు

**హైదరాబాద్ :** భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక పరిస్థితులు నెలకొన్నాయి. పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలకు భారత్ దీటుగా స్పందిస్తోంది. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులు, యుద్ధ విమానాలతో వరుసగా దాడులకు పాల్పడుతోంది. అయితే, భారత సైన్యం ఈ దాడులను సమర్థవంతంగా తిప్పికొడుతోంది. ప్రతీకారంగా భారత దళాలు పాకిస్తాన్‌లోని సైనిక స్థావరంతో పాటు ఉగ్రవాదుల లాంచ్ ప్యాడ్‌ను ధ్వంసం చేశాయి. పాక్ దాడులపై సైన్యం ఇవాళ ఉదయం మీడియా సమావేశం నిర్వహించింది. కల్నల్ సోఫియా ఖురేషీ మాట్లాడుతూ.. పాక్ సరిహద్దు ప్రాంతాలతో పాటు భారత వైమానిక, సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని పాక్ దాడికి ప్రయత్నించిందని తెలిపారు. శ్రీనగర్, అవంతిపొర, పఠాన్‌కోట్ వైమానిక స్థావరాలపై జరిగిన దాడులను తిప్పికొట్టామని ఆమె స్పష్టం చేశారు. పాక్ యుద్ధ విమానాలు అనేకసార్లు భారత భూభాగంలోకి చొచ్చుకువచ్చాయని.. 24 చోట్ల ఫైటర్ జెట్‌లతో దాడికి ప్రయత్నించాయని ఆమె వెల్లడించారు. అంతేకాకుండా.. పాక్‌పై బాలిస్టిక్ క్షిపణులు కూడా ఉపయోగించినట్లు తెలిపారు. ఇలా పాక్ కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న వేళ.. రాజకీయాలకు అతీతంగా కేంద్రం, సైన్యం చర్యలకు పార్టీలు మద్దతు ప్రకటిస్తున్నాయి. నేషన్ ఫస్ట్ నినాదంతో సైన్యానికి అండగా నిలుస్తున్నాయి. తాజాగా.. ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ కీలక కామెంట్స్ చేశారు. పాకిస్తాన్ తీరుపై తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. అమాయకులను, చిన్నపిల్లలను చంపే పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదని అన్నారు. పాక్ మాటిమాటికి మజాక్ చేస్తుందని.. పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ వెనక్కి తగ్గదన్నారు. ఈ భూమ్మీదకు వచ్చాక.. చచ్చే వరకు ఈ భూమి కోసమే బ్రతకాలన్నారు.'అమాయకులను, చిన్న పిల్లలను చంపమని ఇస్లాం చెప్పలేదు. జవానులకు మద్దతుగా మనమందరం ఉండాలి. పాకిస్తాన్ మాటిమాటికి మజాక్ చేస్తుంది.. పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ వెనక్కి తగ్గదు. అమాయకులను, చిన్నపిల్లలను చంపే పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదు. అమ్మ కడుపులో నుండి ఈ భూమిపై పడినప్పుడు.. చచ్చే వరకు ఈ భూమి కోసమే బ్రతకాలి.' అసదుద్దీన్ ఒవైసీ వ్యాఖ్యనించారు. యుద్ధం జరిగితే.. భారతదేశంలోని ముస్లింలు దేశం కోసం పోరాడటానికి సిద్ధంగా ఉంటారని ఇటీవల ఓవైసీ కామెంట్స్ చేశారు. మా దేశాన్ని రక్షించడానికి ఏదైనా చేస్తామన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం మానుకోవాలని.. ఉగ్రవాదం ఏ దేశానికి మంచిది కాదని హితవు పలికారు.



# టపాసులు కాల్చితే జైలుకే

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో బాణాసంచా కాల్చడంపై పోలీసులు నిషేధం విధించారు. పెళ్లిళ్లు, పండుగలు, షాపుల ప్రారంభోత్సవాలు వంటి ఏ సందర్భంలోనైనా సరే బాణాసంచా కాల్చడంపై నిషేధం ఉంటుందని తెలిపారు. బాణాసంచా అమ్మేవారికి కూడా హెచ్చరికలు జారీ చేశారు. బాణాసంచా కాల్చితే జైలుకు పంపుతామని పోలీసులు స్పష్టం చేశారు. ఈ నిషేధానికి ప్రధాన కారణం దేశంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులే. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపిన వివరాల ప్రకారం, దేశంలో యుద్ధ వాతావరణం నెలకొనడం, నగరంలో భద్రతా చర్యలు కొనసాగుతుం డటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. బాణాసంచా శబ్దాలు పేలుళ్లుగా అన్వయించుకునే ప్రమాదం ఉండటంతో ప్రజల్లో భయాందోళనలు నెలకొనే అవకాశం ఉంది. ఇది శాంతి భద్రతలకు విఘాతం కలిగించవచ్చు. అంతేకాకుండా, బాణాసంచా శబ్దాలు భద్రతా దళాలపై అనవసరమైన ఒత్తిడిని కలిగిస్తాయి. దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఉగ్రవాద కార్యకలాపాల నేపథ్యంలో, బాణాసంచా కాల్చడం వల్ల ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే స్పందించడం కష్టమవుతుంది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ హైదరాబాద్ సిటీ పోలీస్ చట్టం, 1348 ఫస్లీ (నం. ఎచీ) సెక్షన్ 67 (సి) కింద ఆయనకు అప్పగించిన అధికారాలను వినియోగించుకుంటూ ఈ ఆదేశాలు జారీ చేశారు. ఈ చట్టం ప్రకారం ప్రజల భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉంటే బాణాసంచాపై నిషేధం విధించే అధికారం పోలీసులకు ఉంటుంది. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ నిషేధాజ్ఞలు తదుపరి ఆదేశాల వరకు కొనసాగుతాయని తెలిపారుఈ నిషేధం కేవలం బాణాసంచా కాల్చడంపై మాత్రమే కాకుండా, వాటి అమ్మకాలపై కూడా వర్తిస్తుంది. లైసెన్స్ ఉన్న బాణాసంచా దుకాణదారులు కూడా ఈ సమయంలో బాణాసంచా అమ్మకాలు జరపకూడదని పోలీసులు హెచ్చరించారు. ఒకవేళ ఎవరైనా ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే వారి లైసెన్సులు రద్దు చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని తెలిపారు. హైదరాబాద్ నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వేడుకల్లో బాణాసంచా కాల్చకుండా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం కాబట్టి ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏదైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.




# గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్ -2025 పోస్ట్ ఆవిష్కరణ

**హైదరాబాద్ :** గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ (గ్లోబల్ రీసెర్చ్ అండ్ క్యాన్సర్ ఎడ్యుకేషన్) ఆధ్వర్యంలో క్వాంబియంట్ డెవలపర్స్ గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్ -2025 ను ఎవర్‌నార్త్ పైన అనుబంధం తో నిర్వహించనున్నారు . హోటల్ దస్పల్లా, జూబ్లీ హిల్స్, హైదరాబాద్ లో జరిగిన ఒక కార్యక్రమం లో పోస్టర్ ఆవిష్కరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద క్యాన్సర్ అవగాహన పరుగుగా ఇది పేరుగాంచింది. ఈ ఏడాది యొక్క థీమ్: "రన్ ఫర్ గ్రేస్ అండ్ స్క్రీన్ ఫర్ లైఫ్"ఈ రన్ అక్టోబర్ 12న హైబ్రిడ్ మోడ్ లో నిర్వహించబడుతుంది హైదరాబాద్‌లో ప్రత్యక్షంగా మరియు ప్రపంచం నలుమూలల నుంచి వర్చువల్‌గా పాల్గొనవచ్చు. ఈ కార్యక్రమాణికి డా. అలగు వర్షిని, ఎయా, కార్యదర్శి, తెలంగాణా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ ? ముఖ్య అతిథి శిల్పా రెడ్డి, మిసెస్ ఇండియా, మోడల్, ఫ్యాషన్ డిజైనర్, సామాజిక కార్యకర్త ? గెస్ట్ ఆఫ్ హానర్ డా. చినబాబు సుంకవల్లి, సీనియర్ కన్సల్టెంట్, రోబోటిక్ సర్జికల్ ఆంకాలజిస్ట్, ఏ గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కార్యక్రమానికి డా. సుజాతారావు, డా. ప్రమీల చినబాబు, విజయ్ గారు, యోగేంద్రనాథ్ గారు, భరణేంద్ర నల్లమొట్టు, అశోక్ వెంకటాచలం తదితరులు హాజరయ్యారు. "జాతీయ క్యాన్సర్ వారం సందర్భంగా 70,000 బాలికలకు అవగాహన కల్పించాం. ఈసారి మా సంస్థ నుండి 10,000 విద్యార్థులను రన్‌కు పంపిస్తాం. క్యాన్సర్ గురించి ధైర్యంగా మాట్లాడాలి," అని డా. అలగు వర్షిని అన్నారు."ఆహారం మనకు ఔషధంగా మారొచ్చు లేదా విషంగా మారొచ్చు. ప్రాసెస్డ్ ఫుడ్‌ను తప్పించాలి. శరీరాన్ని వినాలి. అవసరమైన వారికి స్క్రీనింగ్ టెస్టులను గిఫ్ట్ చేయొచ్చు," అన్నారు శిల్పా రెడ్డి."క్యాన్సర్ తక్షణమయిన మరణదండన కాదు. తొలిదశలో గుర్తిస్తే, చికిత్స సాధ్యమే. ఈ పరుగులో పాల్గొనడం వల్ల ఆరోగ్యవంతమైన జీవనశైలిని ప్రోత్సహిస్తాం, అలాగే వెనుకబడిన వారికి ఇంటివద్దనే ఉచితంగా స్క్రీనింగ్ అందించవచ్చు," అన్నారు డా. చినబాబు సుంకవల్లి.జికల్ రన్ స్థలం: గచ్చిబౌలి, హైదరాబాద్మొనికంగా పాల్గొనబోయే వారు: 30,000?40,000 మంది, అందులో 10,000 నవోదయ విద్యార్థులురన్ కేటగిరీలు: 2కె, 5కె, 10కె,నమోదు ఫీజు: 600 2కె,?800 ? 5కె,?1200 ? 10కె,నమోదు కోసం సందర్శించండి:




## ఎమ్మెల్యే కోమటిరెడ్డికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ నిరసన ర్యాలీ

**నల్గొండ :** చండూరు పట్టణ కేంద్రంలో చేపడుతున్న డబ్బులు రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత లేదని, నిధులు దుర్వియోగం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పనితీరుపై చండూర్ పట్టణ కేంద్రం లో ర్యాలీ నిర్వహించారు. చౌరస్తలో నిరసన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి మంత్రి పదవి పై ఉన్న సోయి,ఈ ప్రాంత అభివృద్ధి పై లేదు. అబద్దాలు మాటలతో అధికారం లోకి వచ్చిండు. చండూరు పట్టణ అభివృద్ధికి గత టిఆర్ఎస్ ప్రభుత్వం 570 కోట్ల నిధులు మంజూరు చేసింది. మున్సిపాలిటీలో నిధుల దుర్వినియోగం చేస్తున్నారు. చండూర్ పట్టణంలో నాణ్యత లేకుండా డబుల్ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారు. పనులు నత్తనడకన సాగుతున్నవి.నిధులు దోచుకోవడం,దాచుకోవడం కోసమే అధికారం లోకి వచ్చారు. నియోజవర్గం అభివృద్ధి వెనకపడింది. అధికారం వచ్చి 16 నెలలు అవుతున్న నియోజకవర్గం అభివృద్ధి శూన్యం. ఎంపీ,ఎమ్మెల్యే గా ఈ ప్రాతం లో అధికారంలో ఉంది ఎం అవృద్ధి చేసారో చూపెట్టాలని ప్రశ్నిస్తున్నాం. మీరు చేసిన అభివృద్ధి మేము చేసిన అభివృద్ధి ఏంటో చూపిస్తాం చర్చకు సిద్ధమా అని అన్నారు..

## మిర్యాలగూడ పట్టణ సమస్యల పరిష్కారానికి కృషి

**మిర్యాలగూడ :** మిర్యాలగూడ కళాభారతిలో పట్టణ అభివృద్ధిపై రెవిన్యూ,మున్సిపల్ అధికారులు సమిక్ష సమావేశం నిర్వహించారు. సమిక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గోన్నారు. వీడియో ప్రజెంటేషన్ ద్వారా పట్టణ సమస్యలను కలెక్టర్ కు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి వివరించారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. .

## గచ్చిబౌలి స్టేడియం వద్ద ఉద్రిక్తత

**హైదరాబాద్ :** గచ్చిబౌలి స్టేడియం వద్ద ఉద్రిక్తత నెలకొంది. శనివారం సాయంత్రం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అక్కడ ప్రగతిశీల మహిళా సంఘం,ఇతర మహిళా సంఘాలు నిరసనకు దిగాయి. మిస్ వరల్డ్ పోటీలను నిలిపివేయాలని డిమాండ్ చేసారు. స్టేడియం లోపలకు దూసుకెళ్ళే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు,మహిళా కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. సీఎం రేవంత్ కు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. పోలీసులు నిరసనకారులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## లంచం తీసుకుంటూ దొరికిన ఎఈ

**కరీంనగర్ :** ప్రభుత్వ కార్యాలయాల్లో లంచం లేకుండా పనులు జరగడం లేదనే భావన చాలా మందిలో ఉంది. నిజాయితీగా పనిచేసే ఉద్యోగులు ఉన్నప్పటికీ.. కొందరు అవినీతికి పాల్పడటం వల్ల వ్యవస్థకు చెడ్డపేరు వస్తోంది.తాజాగా... రాజన్న సిరిసిల్ల నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ లంచం తీసుకొని అతి తెలివి ప్రదర్శించాడు. లంచం తీసుకొని తప్పించుకునే ప్రయత్నం చేసినా అది బెడిసికొట్టింది. వివరాల్లోకి వెళితే హనుమకొండకు చెందిన ఒక కాంట్రాక్టర్ సిరిసిల్ల జిల్లాలో రూ.8 కోట్ల చెక్‌డ్యామ్ ప్రాజెక్ట్‌ను పూర్తి చేశాడు. అయితే పెండింగ్‌లో ఉన్న బిల్లుల కోసం అమరేందర్‌రెడ్డి లంచం అడిగాడు. గతంలోనే రూ.4 లక్షలు లంచం తీసుకున్న ఈఈ.. మిగిలిన రూ.50 లక్షల బిల్లు కోసం మరో రూ.75 వేలు డిమాండ్ చేశాడు.అయితే, కథ ఇక్కడే ఊహించని మలుపు తిరిగింది. లంచం విషయం తెలుసుకున్న ఏసీబీ అధికారులు అతడ్నిపట్టుకునేందుకు ఇంటికి వెళ్లారు. ఏసీబీ అధికారులు తన ఇంటికి వస్తున్నారని ముందే పసిగట్టిన అమరేందర్‌రెడ్డి లంచం డబ్బును దాచే ప్రయత్నం చేశాడు. అతి తెలివి ఆలోచనతో ఆ డబ్బును తన చిన్న కుమారుడి టీషర్ట్‌లో చుట్టి ఎవరికీ కనిపించకుండా ఇంటి వెనుక వైపు విసిరివేశాడు. ఆ తర్వాత అమాయకంగా ఏమీ ఎరగనట్టు నటించాడు. కానీ ఆ విషయాన్ని పసిగట్టిన ఏసీబీ అధికారులు లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాల్లో లంచం తీసుకున్న దృశ్యాలు రికార్డయ్యాయి. అమరేందర్‌రెడ్డిని అరెస్టు చేసిన ఏసీబీ అధికారులు కరీంనగర్ అనిశా కోర్టులో హాజరుపరచారు. కోర్టు అతడికి రిమాండ్ విధించింది. ఈ ఘటన అవినీతిపరులు ఎంత తెలివిగా తప్పించుకోవాలని ప్రయత్నించినా.. చట్టం తన పని తాను చేస్తుందని మరోసారి నిరూపించింది.ఇటీవల ఓ పోలీస్ అధికారి కూడా అతి తెలివిగా లంచం డబ్బులు తీసుకునే ప్రయత్నం చేశాడు. శామీర్‌పేట ఎస్సై ఎం.పరశురాం రూ.2.22 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. ఓ వ్యాపారిని తప్పుడు కేసుతో బెదిరించి డబ్బు డిమాండ్ చేశాడు. టేబుల్ పక్కనున్న చెత్త డబ్బాలో డబ్బు వేయమని చెప్పగా.. బాధితుడు వెళ్లగానే లెక్కిస్తుండగా పట్టుబడ్డాడు. లంచం సొత్తు స్వాధీనం చేసుకుని ఎస్సైని రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన పోలీసు శాఖలోని కొందరి అవినీతిని మరోసారి బయటపెట్టింది.

## డ్రగ్స్ కేసులో ఒమేగా సీఈవో చిగురుపాటి నమ్రత అరెస్ట్

**హైదరాబాద్ :** హైదరాబాద్ పోలీసులు శుక్రవారం ఓ డ్రగ్స్ రాకెట్ లో కీలక వ్యక్తుల్ని అరెస్టు చేశారు. ఒకరు ఓ యువతి..మరొకరు డ్రగ్స్ కొరియర్. పక్కా సమాచారంతో డ్రగ్స్ డెలివరీ తీసుకుంటున్నప్పుడు అరెస్టు చేశారు. ఆమె ఎవరో తెలుసుకుని పోలీసులు కూడా ఆశ్చర్యపోయారు. హైదరాబాద్ లో ఉన్న ఓ ప్రముఖ కార్పొరేట్ ఆస్పత్రి ఓమెగా హాస్పిటల్ యజమాని అయిన వైద్యుడి కుమార్తె నమ్రత చిగురుపాటి. ఆమె కూడా స్వయంగా డాక్టర్.ఓమెగా ఆస్పత్రి సీఈవోగా కూడా వ్యవహరిస్తున్నారు. పోలీసులు ఆమెను పట్టుకున్నప్పుడు ఐదు లక్షల రూపాయల విలువైన సరుకును డెలివరీ తీసుకుంటోంది. ఆమెను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. రిమాండ్ కు తరలించారు. కానీ ఆమె పరిస్థితి చూసి.. రిహాబిలిటేషన్ సెంటర్ కు తరలించాల్సి వచ్చింది. ముంబైలోని ఓ పబ్ లో ఆమెకు డ్రగ్స్ అలవాటు అయ్యాయి. డాక్టర్ నమ్రత ముంబై నుండి వాట్సాప్ ద్వారా వంశ్ ధక్కర్‌ను సంప్రదించి రూ.5 లక్షల విలువైన కొకైన్ ఆర్డర్ చేశారు. ఈ మొత్తాన్ని ఆన్‌లైన్‌లో బదిలీ చేసి, వంశ్ కింద పనిచేస్తున్న డెలివరీ ఏజెంట్ బాలకృష్ణ అలియాస్ రాంప్యార్ రామ్ ద్వారా హైదరాబాద్‌కు డ్రగ్స్‌ను డెలివరీ చేశారు. సమాచారం అందడంతో రాయదుర్గం పోలీసులు 5:20 గంటల ప్రాంతంలో మాదకద్రవ్యాలను అందజేసేటప్పుడు నమ్రత ,బాలకృష్ణ ఇద్దరినీ అరెస్టు చేశారు, వారు 53 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనుమానితుల నుండి 53 గ్రాముల కొకైన్, రూ.10,000 నగదు మరియు రెండు మొబైల్ ఫోన్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో, డాక్టర్ నమ్రత ఏడాదిలో దాదాపు రూ.70 లక్షలు డ్రగ్స్ కోసం ఖర్చు చేసినట్లు అంగీకరించారు. ధనవంతుల కుటుంబం కావడంతో చేతిలో కావాల్సినంత డబ్బు ఉండటంతో దాన్ని దురలవాట్ల కోసం మహిళా వైద్యురాలు ఉపయోగించడం ప్రారంభించారు. ముంబైలోని ఓ పబ్ లో పరిచయం అయిన వ్యక్తితో డ్రగ్స్ అలవాటు చేసుకుని దాన్ని వ్యసనంగా మార్చుకున్నారు.

## మామిడి గోదాంలపై టాస్క్ ఫోర్స్ దాడులు

**హైదరాబాద్ :** ప్రజల ఆరోగ్యానికి హానికరమైన కాల్షియం కార్బైడ్ను వినియోగిస్తూ.. కృత్రిమ పద్ధతిలో మామిడి పండ్లను మగ్గ పెడుతున్న గోదాంలపై సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు,జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.. మలక్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సలీమ్ నగర్, శాలి వాహన నగర్ లలో గోదాములపై దాడి చేశారు . సలీమ్ నగర్ గోదాంలో సుమారు రూ.60 వేలు. శాలివాహన నగర్ లో రూ.3.50 లక్షల విలువ గల పండ్లను స్వాధీనం చేసుకున్నారు. ఇళ్లను గోదాంలుగా ఉపయోగిస్తూ నిబంధనలకు విరుద్ధంగా పండ్లను మాగ పెట్టేందుకు ఎథిలైన్, కాల్షియం కార్బైడ్, కాల్షియం ఎసిటిలైడ్ వంటి కెమికల్స్ను ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు . నిబంధనలకు విరుద్ధంగా కెమికల్స్ వాడటం వల్ల ప్రజలకు చర్మ, ఊపిరితిత్తులు.. తదితర ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. కాల్షియం కార్బైడ్ ఇది నిషేధిత పదార్థం. కానీ పండ్ల వ్యాపారులు మాత్రం 15 కిలోల మామిడికాయలు పండ్లుగా మారేందుకు కాల్షియం కార్బైడ్కు సంబంధించి చిన్న సాషెట్ను సబ్బు పెట్టెల్లో పెట్టి మగ్గిస్తున్నారు. దీంతో 3 .4 రోజుల్లో జరిగే మగ్గింపు ప్రక్రియ కేవలం 1 రోజులోనే పూర్తవుతుంది. ఇదే వ్యాపారులకు దురాశను కలిగించింది.

## బిజినెస్

### పాకిస్థాన్‌లో చమురు సంక్షోభం.. రాజధానిలో పెట్రోల్ బంకులు క్లోజ్




భారత్ దాడితో కుదేలవుతున్న పాక్‌ను ఇప్పుడు చమురు కొరత వేధిస్తోంది. ఇస్లామాబాద్ రాజధాని టెరిటరీ అడ్మినిస్ట్రేషన్ రాజధాని నగరంలోని అన్ని పెట్రోల్, డీజిల్ ఫిల్లింగ్ స్టేషన్లను రాబోయే 48 గంటల పాటు పూర్తిగా మూసివేయాలని తక్షణ ఉత్తర్వు జారీ చేసింది. భారత వైమానిక దాడులతో ఉక్కిరిబిక్కిరి అవుతోన్న పాక్‌కు మరో సంక్షోభం వచ్చిపడింది. భారత్ దాడితో కుదేలవుతున్న పాక్‌ను ఇప్పుడు చమురు కొరత వేధిస్తోంది. ఇస్లామాబాద్ రాజధాని టెరిటరీ అడ్మినిస్ట్రేషన్ రాజధాని నగరంలోని అన్ని పెట్రోల్, డీజిల్ ఫిల్లింగ్ స్టేషన్లను రాబోయే 48 గంటల పాటు పూర్తిగా మూసివేయాలని తక్షణ ఉత్తర్వు జారీ చేసింది. శనివారం ఉదయం 6 గంటల నుంచి 48 గంటల పాటు ఇస్లామాబాద్‌లోని అన్ని పెట్రోల్ బంకులను మూసివేస్తున్నట్టుగా అక్కడి ప్రభుత్వం ప్రకటించింది. అయితే, పెట్రోల్ బంకులు మూసి వేయడానికి గల కారణాలు ఏంటనే విషయంపై స్పష్టమైన వివరాలు మాత్రం తెలిసి రాలేదు. కాగా, పాక్‌లోని 4 ఎయిర్ బేస్‌లపై భారత్ దాడి చేసింది. దీంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రతరమయ్యాయి.


### పాకిస్తాన్‌కు అంతర్జాతీయ రుణ సంస్థల నుంచి భారీగా అప్పు!




గతంలో తీసుకున్న అప్పులను పాక్ సక్రమంగా వినియోగించులేదని ఆరోపించింది. ఐఎంఎఫ్ నుంచి నిధులు వస్తూ ఉంటే.. పాక్ వాటిని సైన్యానికి, ప్రభుత్వ ప్రాయోజిత సీమాంతర ఉగ్రవాదుల కోసం వినియోగిస్తుందని భారత్ ధ్వజమెత్తింది. ఆ నిధులను పాక్ సక్రమంగా వినియోగించి ఉంటే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉండేదని చెప్పుకొచ్చింది భారత్. అంతర్జాతీయ ద్రవ్య నిధి ఎక్స్‌టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ చివరకు పాకిస్తాన్‌కు రుణం ఇచ్చేందుక అంగీకరించింది. 1 బిలియన్ డాలర్ల(మన కరెన్సీలో దాదాపు రూ.8540 కోట్లు.)అదే పాకిస్థాన్ కరెన్సీలో దాదాపు రూ.28 వేల కోట్ల రుణం అందించడానికి అంగీకరించింది. ఐఎంఎఫ్ పాకిస్తాన్‌కు రుణాలు అందించటంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. రుణ ప్రతిపాదనను ఓటింగ్‌కు ఉంచినప్పుడు భారతదేశం మాత్రమే ఆ ఓటింగ్‌కు దూరంగా ఉంది. ఐఎంఎఫ్ నిర్ణయాన్ని వ్యతిరేకిం చడానికే భారతదేశం ఈ నిర్ణయం తీసుకుందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ కింద ఇవ్వదలచిన 700 కోట్ల డాలర్లలో 100 కోట్ల డాలర్ల విడుదల, కొత్త అప్పు కింద మరో 130 కోట్ల డాలర్లు.. మొత్తం కలిపి 230 కోట్ల డాలర్ల రుణం ఇచ్చే ప్రతిపాదనలను పరిశీలించేందుకు ఐఎంఎఫ్ శుక్రవారం బోర్డు మీటింగ్ నిర్వహించింది. కానీ, పాక్ అప్పు ఇచ్చే విషయంలో ఓటింగ్‌కు దూరంగా ఉండటం ద్వారా భారతదేశం తీవ్ర అసమ్మతిని వ్యక్తం చేసింది. అధికారికంగా తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేసింది. గత35 ఏళ్లలో 28 సార్లు పాక్ అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి రుణాలు తీసుకుందని, గడిచిన ఐదేళ్లలో నాలుగు ఐఎంఎఫ్ ప్రోగ్రామ్‌లు పాక్‌లో అమలయ్యాయని గుర్తుచేసింది. కానీ, ఆ రుణాలు ఇచ్చే సమయంలో ఐఎంఎఫ్ పెట్టే షరతులకు కట్టుబడి ఉండడంలో, వాటిని అమలు చేయడంలో మాత్రం పాక్‌కు ఎప్పుడు కట్టుబడి లేదని, ఈ విషయాల్లో పాక్‌కు ఎక్కడా మంచి రికార్డు లేదని భారత్ ధ్వజమెత్తింది. గతంలో తీసుకున్న అప్పులను పాక్ సక్రమంగా వినియోగించులేదని ఆరోపించింది. ఐఎంఎఫ్ నుంచి నిధులు వస్తూ ఉంటే.. పాక్ వాటిని సైన్యానికి, ప్రభుత్వ ప్రాయోజిత సీమాంతర ఉగ్రవాదుల కోసం వినియోగిస్తుందని భారత్ ధ్వజమెత్తింది.


## మే 15 వరకు పౌర విమానాల రాకపోకలపై ఆంక్షలు

ఆపరేషన్ సిందూర్ కింద పాకిస్తాన్‌పై కొనసాగుతున్న చర్యల మధ్య భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది . దేశవ్యాప్తంగా 32 విమానాశ్రయాలను గురువారం (మే 15) ఉదయం 5:29 గంటల వరకు మూసివేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. పాకిస్తాన్ చేస్తున్న క్షిపణి, డ్రోన్ దాడులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఆపరేషన్ సిందూర్ కింద పాకిస్తాన్‌పై కొనసాగుతున్న చర్యల మధ్య భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది . దేశవ్యాప్తంగా 32 విమానాశ్రయాలను గురువారం (మే 15) ఉదయం 5:29 గంటల వరకు మూసివేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. పాకిస్తాన్ చేస్తున్న క్షిపణి, డ్రోన్ దాడులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. అయితే, దేశవ్యాప్తంగా 24 విమానాశ్రయాలలో విమాన కార్యకలాపాలు శనివారం (మే 10) వరకు మూసివేస్తున్నట్లు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ గురువారం (మే 8) ప్రకటించింది. కానీ పాకిస్తాన్ నుండి నిరంతర దాడులు జరిగిన తరువాత, కేంద్ర ప్రభుత్వం తేదీని పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. మే 15 వరకు కేంద్ర ప్రభుత్వం మూసివేయాలని నిర్ణయించిన 24 విమానాశ్రయాలలో చండీగఢ్, శ్రీనగర్, అమృత్సర్, లూథియానా, భుంటార్, కిషన్‌గఢ్, పాటియాలా, సిమ్లా, జైసల్మేర్, పఠాన్‌కోట్, జమ్మూ, బికనీర్, లేహ్, పోర్‌బందర్ సహా అనేక ఇతర విమానాశ్రయాలు ఉన్నాయి. ఈ విమానాశ్రయాలన్నీ భారతదేశం-పాకిస్తాన్ సరిహద్దుకు సమీపంలో ఉన్న నగరాల్లో ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితిలో, భద్రత దృష్ట్యా ఇవన్నీ మూసివేయడం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది.భారతదేశం-పాకిస్తాన్ మధ్య కొనసాగుతున్న వివాదం దృష్ట్యా, అనేక విమానయాన సంస్థలు ప్రయాణీకులకు ప్రయాణ సలహాను జారీ చేశాయి. విమానాశ్రయ మూసివేతలు, పెరిగిన భద్రతా ప్రోటోకాల్‌ల గురించి ప్రయాణీకులు తమను తాము అప్‌డేట్ చేసుకోవాలని కోరుతూ కంపెనీలు సలహాలు జారీ చేశాయి. ఎయిర్ ఇండియా శుక్రవారం (మే 9) సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ -పోస్ట్‌ను షేర్ చేసింది. "విమానయాన అధికారులు జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, దేశవ్యాప్తంగా అనేక విమానాశ్రయాల మూసివేత ప్రస్తుతానికి కొనసాగుతుంది. ఇంతలో, జమ్మూ, శ్రీనగర్, లేహ్, జోధ్‌పూర్, అమృత్సర్, చండీగఢ్, భుజ్, జామ్‌నగర్, రాజ్‌కోట్‌లకు బయలుదేరే అన్ని విమానాలు గురువారం (మే 15) ఉదయం 5:29 గంటల వరకు రద్దు చేయబడ్డాయి" అని ఎయిర్‌లైన్ కంపెనీ పోస్ట్‌లో రాసింది. "ప్రస్తుత సమయంలో, ప్రయాణానికి చెల్లుబాటు అయ్యే టిక్కెట్లను కలిగి ఉన్న వినియోగదారులందరికీ ప్రయాణ మార్పు లేదా టికెట్ రద్దుపై పూర్తి వాపసు విషయంలో ధరపై ఒకేసారి తగ్గింపు ఇవ్వడం జరుగుతుంది" అని కంపెనీ పేర్కొంది.



## ఎఫ్ఎంసిజి అమ్మకాల్లో మందగమనం

రోజువారి అవసరాల కోసం అత్యంత ఎక్కువగా ఉపయోగించే ఎఫ్ఎంసిజి అమ్మకాలు మందగించాయి. ప్రస్తుత ఏడాది మార్చితో ముగిసిన త్రైమాసికంలో వీటి విక్రయాలు ఏకంగా 5.1 శాతం క్షీణించాయని నీల్సన్‌ఐక్యూ ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. పానియాలు, కస్మోటిక్స్, ప్యాకేజింగ్ ఫుడ్, క్లీనింగ్ ఉత్పత్తులు, పెన్నులు, పెన్సిళ్లు తదితర ఉత్పత్తులు ఎఫ్ఎంసిజి రంగంలోకి వస్తాయి. తక్కువ విలువ కలిగి ఎక్కువగా అమ్ముడయ్యే ఈ ఉత్పత్తుల అమ్మకాలు 2024 ఇదే మార్చి త్రైమాసికంలో 6.1 శాతం వృద్ధిని సాధించాయి. గడిచిన ఐదు త్రైమాసికాల నుంచి వీటి వృద్ధి సన్నగిల్లిందని నీల్సన్ రిపోర్ట్ పేర్కొంది. గ్రామీణ మార్కెట్ పట్టణ మార్కెట్ కంటే వేగంగా వద్ధి చెందుతూనే ఉంది. ఈ మార్కెట్ పట్టణాల కంటే గ్రామీణంలో ఎక్కువగా పెరుగుతున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లోనూ అమ్మకాలు అంతంత మాత్రంగానే నమోదయ్యాయి. "2024 తొలి త్రైమాసికంలోని డిమాండ్‌తో పోల్చితే 2025 ప్రథమ త్రైమాసికంలో గ్రామీణ వినియోగదా రుల డిమాండ్ స్వల్పంగా పెరిగింది. పట్టణ మార్కెట్లతో పోల్చితే గ్రామీణ మార్కెట్లే మెరుగ్గా ఉన్నాయి. ముఖ్యంగా ద్రవ్యోల్బణం పెరుగుదల, మార్కెట్లలో మార్పుల వల్ల చిన్న సంస్థలు, ఆన్‌బ్రాండెడ్ సంస్థలు రెండంకెల వృద్ధిని నమోదు చేశాయి. ఏడాదికేడాదితో పోల్చితే గడిచిన మార్చి త్రైమా సికంలో అహార వినియోగ వృద్ధి 6 శాతం నుంచి 4.9 శాతా నికి పడిపోయింది. గృహ, వ్యక్తిగత సంరక్షణ విభాగం అమ్మ కాల్లో 5.7 శాతం పెరుగుదల చోటు చేసకుంది. అయితే.. గతేడాది మార్చి



త్రైమాసికంలో 10.8 శాతం వృద్ధితో పోల్చితే చాలా తక్కువ." అని నీల్సన్‌ఐక్యూ రిపోర్ట్ పేర్కొంది.

## స్పోర్ట్స్

## ఆసియా కప్ స్థానంలో ఐపీఎల్.. బీసీసీఐ వ్యూహం ఫలించేనా!

సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో ఐపీఎల్ 18వ సీజన్‌ను వారం పాటు వాయిదా పడింది. వారం తర్వాత పరిస్థితి ఏంటీ? అనేది ఇప్పుడు అభిమానులతో పాటు ఫ్రాంచైజీ యజమానులకు అంతుచిక్కడం లేదు. అయితే.. బీసీసీఐ మాత్రం త్వరలోనే మిగతా 16 మ్యాచ్‌లకు కొత్త షెడ్యూల్ ప్రకటించేందుకు సిద్ధమవుతోంది. త్వరితగతిన టోర్నీని నిర్వహించడంపై దృష్టి సారించిన భారత బోర్డు.. కొన్ని కీలక నిర్ణయాలు తీసుకొనే అవకాశముంది. వాటిలో ఆసియా కప్ ఆతిథ్యాన్ని వదులుకోవడం ఒకటి. ఇక రెండోది బంగ్లాదేశ్‌తో పర్యటనను రద్దు చేసుకోవడం. వీటిలో ఏదో ఒకటి సాధ్యమైనా ఆగస్టు లేదా సెప్టెంబర్‌లో 18వ సీజన్ తదుపరి మ్యాచ్‌లు ఆడించేందుకు వీలుంటుంది. ఇంతకూ.. బీసీసీఐ వ్యూహం ఫలించేనా? అనేది అందరినీ ఆలోచింపజేస్తుంది.

**ఆగస్టు లేదా సెప్టెంబర్‌లో**

'దేశంలో నెలకొన్న పరిస్థితులు.. ఆటగాళ్ల భద్రత దృష్ట్యా ఐపీఎల్‌ను వారం పాటు వాయిదా వేశాం. ప్రస్తుతానికైతే లీగ్ నిర్వహణపై తుది నిర్ణయానికి రాలేదు. అయితే.. ఈ మూడు రోజుల్లో ఏం జరుగుతుంది? అనేది ఆసక్తిగా గమనిస్తున్నాం. పరిస్థితులు చక్కబడ్డాక కొత్త షెడ్యూల్ ప్రకటిస్తాం' అని బీసీసీఐ వర్గాలు తెలిపాయని క్రిక్‌బజ్ వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఐపీఎల్ తదుపరి మ్యాచ్‌లను ఆగస్టు లేదా సెప్టెంబర్‌లో నిర్వహిస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. అది కూడా రెండు మూడు డబుల్ హెడర్‌లు ఆడించడం ద్వారా తక్కువ సమయంలోనే ఐపీఎల్‌ను పూర్తి చేయవచ్చని బీసీసీఐ భావిస్తోందట. ఆగస్టులో భారత జట్టు బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. అదే సమయంలో ఇంగ్లండ్ వేదికగా ది హండ్రెడ్ లీగ్ షురూ కానుంది. ఆగస్టు 5 నుంచి 31 వరకు జరిగే ఈ లీగ్ కోసం విదేశీ ఆటగాళ్లు కొందరు ఐపీఎల్‌ను వీడాల్సి రావచ్చు. ఇక సెప్టెంబర్‌లో కరీబియన్ ప్రీమియర్ లీగ్ ఉంది. ఆగస్టు 14 నుంచి సెప్టెంబర్ 21 వరకూ ఈ టోర్నమెంట్ సాగుతుంది. అయితే.. బీసీసీఐ వినతి మేరకు వెస్టిండీస్ బోర్డు సీపీఎల్ తేదీలను మార్చే అవకాశం ఉంది. కానీ, భారత బోర్డు మాత్రం ఆసియా కప్ ఆతిథ్యం వదులుకోవడం లేదా తటస్థ వేదికపై జరిపించడం ద్వారా.. ఐపీఎల్‌ను విజయవంతం చేసే అవకాశముంది. టీ20 ఫార్మాట్లో జరిగే ఈ 17వ ఎడిషన్ తేదీలు, వేదికలో మార్పు చేర్పులపై బీసీసీఐ ప్రతిపాదన చేస్తే.. అందుకు ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి.




### లంకతో ఫైనల్.. టైటిల్‌పై కన్నేసిన భారత అమ్మాయిలు..!




వన్డే వరల్డ్ కప్ ముందు భారత మహిళల జట్టు ముక్కోణపు వన్డే సిరీస్ ఫైనల్లో శ్రీలంకతో తలపడనుంది. టాపార్డర్, మిడిలార్డర్ సమిష్టిగా రాణిస్తుండడం, బౌలర్లు చెలరేగుతుండడంతో టీమిండియాకు విజయావకాశాలు మెరుగ్గానే ఉన్నాయి. అయితే.. చమరి ఆటపట్టు బృందాన్ని తక్కువ అంచనా వేయడానికి లేదు. లీగ్ దశలో ఇరుజట్లు చెరొక మ్యాచ్ గెలుపొందాయి. దాంతో, ఆదివారం ప్రేమదాస స్టేడియంలో జరుగబోయే బిగ్ ఫైట్‌లో విజయం ఎవరిని వరిస్తుంది? ట్రోఫీని ముద్దాడేది ఎవరు? అనేది ఆసక్తికరంగా మారింది. టీ20 వరల్డ్ కప్‌లో దారుణ ప్రదర్శన తర్వాత భారత జట్టు పుంజుకుంది. ముక్కోణపు సిరీస్‌లో సమిష్టిగా రాణిస్తూ శ్రీలంక, దక్షిణాఫ్రికాలకు చెక్ పెట్టింది. ఆరంభ పోరులో ఓపెనర్లు ప్రతీకా రావల్ అర్ధ శతకంతో రెచ్చిపోగా లంకపై 9 వికెట్ల తేడాతో గెలుపొందింది హర్మన్‌ప్రీత్ సేన. ఆ తర్వాత సఫారీలను 15 పరుగుల తేడాతో చిత్తు చేసింది. అయితే.. తదుపరి పోరులో శ్రీలంక 3 వికెట్లతో విజయం సాధించి భారత్‌కు షాకిచ్చింది. ఆ తర్వాత దక్షిణాఫ్రికాను ఓడించిన ఇండియా.. ఫైనల్‌కు దూసుకెళ్లింది. టైటిల్ పోరులో ఆతిథ్య లంకను ఢీ కొట్టేందుకు సిద్ధమైంది. ఆదివారం 4:30 గంటలకు మ్యాచ్ షురూ కానుంది

**ట్రోఫీ కల సాకారం**

నిరుడు ఆసియా కప్ ఫైనల్లో భారత జట్టు ఆధిపత్యానికి శ్రీలంక గండి కొట్టింది. హర్మన్‌ప్రీత్ కౌర్ బృందానికి షాకిస్తూ శ్రీలంక విజేతగా నిలిచింది. దంబుల్లా వేదికగా జరిగిన మ్యాచ్‌లో లంక బౌలర్ల ధాటికి భారత్ 165 పరుగులకే పరిమితమైంది. ఛేదనలో ఆదిలోనే వికెట్లు పడినా హర్షిత సమరవిక్రమ 69 అజేయంగా నిలిచి చిరస్మరణీయ విజయంతో ట్రోఫీ కలను సాకారం చేసింది.

### పోరాడి ఓడిన యువ షట్లర్లు.. పతక ఆశలు ఆవిరి..!

తైపీ ఓపెన్ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత యువ షట్లర్ల పోరాటం ముగిసింది. దాంతో, పతక ఆశలు ఆవిరయ్యాయి. శనివారం జరిగిన సెమీఫైనల్లో ఆయుష్ శెట్టి ఉన్నాతి హుడాలు ఓటమి పాలయ్యారు. తమ తమ విభాగాల్లో అద్భుత విజయంతో పతంకపై ఆశలు రేపిన వీళ్లు.. ఊహించని పరాజయంతో టోర్నీ నుంచి నిష్క్రమిచారు. పురుషుల సింగిల్స్‌లో భారత సీనియర్ ఆటగాడు కిడాంబి శ్రీకాంత్‌ను ఇంటికి పంపిన ఆయుశ్.. సెమీస్‌లో స్థానిక ఆటగాడు చౌ థియెన్ జోరు ముందు నిలవలేకపోయాడు. హోరాహోరీగా తలపడిన ఈ యంగ్‌స్టర్ చివరకు 18-21, 17-21తో మ్యాచ్ చేజార్చుకున్నాడు. మహిళల సింగిల్స్‌లో అసమాన విజయాలతో క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లిన ఉన్నాతి కఠినమైన ప్రత్యర్థిని చిత్తు చేసింది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో హుంగ్ యీ టింగ్‌ను ఓడించింది. అయితే.. అదే జోరును సెమీస్‌లో చూపించలేకపోయింది. జపాన్ షట్లర్ తొమొక మియాజకీతో 43 నిమిషాల పాటు జరిగిన మ్యాచ్‌లో 19-21, 11-21తో ఓటమి పాలైంది.




# ఈ టీ అందరికీ మంచిది కాదట..!



ప్రస్తుత రోజుల్లో మనలో చాలా మంది సాధారణ టీకి బదులు లెమన్ టీని ఎంచుకుంటున్నారు. ఇందులో ఉండే విటమిన్ జ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు, శరీరం డిటాక్స్ అవడంలో సహాయపడతాయనే నమ్మకం వల్ల దీని వినియోగం పెరుగుతుంది. అయితే కొన్ని ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు దీన్ని తాగడం వల్ల మరిన్ని సమస్యలు ఎదురవుతాయి. అలాంటి సందర్భాల్లో దీన్ని ఉపయోగించకపోవడం మంచిది. పుల్లటి వాటితో పడని వాళ్లు జాగ్రత్తగా ఉండాలి. కొందరికి నిమ్మకాయ, పుల్లటి రుచులు పడవు. తిన్న వెంటనే చర్మం ఎర్రగా అవ్వడం, పొడిబారడం, ఊపిరి తీసుకోవడంలో కష్టం కలగడం లాంటివి జరగవచ్చు. ఇది అలెర్జీ అని గుర్తుపెట్టుకోవాలి. అలాంటి వాళ్లు నిమ్మకాయ టీ తాగితే ఒంట్లో సమస్యలు ఎక్కువ అవుతాయి. ఎసిడిటీతో బాధపడుతున్నవారు.. పొట్టలో మంట ఎక్కువగా ఉండేవాళ్లు నిమ్మకాయ టీ తాగితే ఆ మంట ఇంకా ఎక్కువయ్యే ఛాన్స్ ఉంది. దానివల్ల జిడ్డుగా అనిపించడం, బాగోలేనట్టు ఉండటం లాంటి ఇబ్బందులు ఎక్కువ అవుతాయి. నిమ్మకాయలో ఉండే పులుపు పొట్టలో మంటను పెంచుతుంది. పళ్లు బలహీనంగా ఉన్నవాళ్లు ఈ టీ తాగకూడదు. నిమ్మరసంలో ఉండే పులుపు నిమ్మకాయ టీలో కూడా ఉంటుంది. దాని ఎఫెక్ట్ నేరుగా పళ్ల మీద ఉండే పొర (ఎనామిల్) మీద పడుతుంది. దీనివల్ల పళ్లు బలహీనంగా అవ్వడం, తియ్యటివి, చల్లటివి తింటే నొప్పి రావడం లాంటి సమస్యలు వస్తాయి. ముందే పళ్లు బాగోలేకపోతే ఈ టీ తాగడం వల్ల ఈ సమస్యలు ఇంకా ఎక్కువయ్యే అవకాశం ఉంది. మైగ్రేన్ తలనొప్పి ఉన్నవాళ్లు ఇది తాగితే మంచిది కాదు. నిమ్మకాయ టీలో ఉండే టైరమైన్ అనే పదార్థం కొందరికి మైగ్రేన్ తలనొప్పి వచ్చేలా చేస్తుంది. మైగ్రేన్ ఉన్నవాళ్లు ఇది తాగితే తలనొప్పి ఎక్కువ అవుతుంది. దానివల్ల రోజు చేసే పనుల్లో కూడా ఇబ్బంది వస్తుంది. పేగులో పుండ్లు (అల్సర్లు) ఉన్నవాళ్లు నిమ్మకాయ టీ తాగితే మంట, నొప్పి ఎక్కువ అవుతాయి. నిమ్మకాయలో ఉండే పులుపు ఆ పుండ్లను బాగా ఇబ్బంది పెడుతుంది. దీని వల్ల మరింత అసౌకర్యం కలగవచ్చు.కిడ్నీలో రాళ్లు ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలి. నిమ్మకాయ టీలో ఉండే ఆక్సలేట్ అనే పదార్థం కిడ్నీలో మళ్లీ రాళ్లు వచ్చేలా చేయొచ్చు.

## మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే

శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. ఈ సమస్యలు ముఖ్యంగా ఆర్థరైటిస్, కిడ్నీ సంబంధిత వ్యాధుల రూపంలో కనిపిస్తాయి. అధిక యూరిక్ యాసిడ్ కారణంగా జాయింట్లలో నొప్పులు, వాపులు మొదలవుతాయి. గ్రీన్ కలర్ ఫుడ్స్ దినచర్యలో భాగం చేస్తే ఈ సమస్యను సహజంగా నివారించవచ్చు. పాలకూరలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఉన్న మెగ్నీషియం శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. పాలకూరను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి పుష్కలమైన పోషకాలు అందించడమే కాక.. ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహాయపడుతుంది.పచ్చి బఠానీలలో ఫైబర్ అధికంగా ఉంటుంది.. ఇది శరీరానికి కావలసిన శక్తిని అందిస్తుంది. వీటిలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో తోడ్పడతాయి. గౌట్ వంటి సమస్యలను తగ్గించడానికి ఈ బీన్స్ చాలా ఉపయోగపడతాయి.గ్రీన్ టీ శరీరంలోని హానికరమైన వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఈ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఆహ్లాదకరమైన రుచి యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో తోడ్పడతాయి. ప్రతిరోజూ ఒక కప్పు గ్రీన్ టీ తాగడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. సెలరీలో ఉన్న పోషకాలు మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది శరీరంలోని వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ఈ ఆకుకూర సహాయపడుతుంది.



అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఈ పండు శరీరానికి అవసరమైన ఎనర్జీ అందించే ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఇది శరీరంలోని వ్యర్థ పదార్థాలను వెలుపలికి పంపడంలో సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని తగ్గించడానికి అవకాడో ఉపయోగపడుతుంది. ఆస్పరాగస్‌లో ఫైబర్, ప్యూరిన్లు సమతుల్యంగా ఉంటాయి. ఇది శరీరంలోని హానికరమైన పదార్థాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి ఆస్పరాగస్ ను తగిన మోతాదులో తీసుకోవడం మంచిది.గ్రీన్ బీన్స్ లో ప్యూరిన్లు తక్కువగా ఉంటాయి.. అందుకే ఇవి యూరిక్ యాసిడ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి.

## గుండె పదిలంగా ఉండాలంటే..

రాత్రి నిద్రకు ముందు పాలను తాగడం అనేది చాలా మందికి ఆరోగ్యకరమైన అలవాటు. అయితే ఈ పాలకు ఖర్జూరం కలిపితే మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి. పాలు, ఖర్జూరం రెండూ శరీరానికి అవసరమైన పోషకాలు కలిగి ఉంటాయి. వీటిని కలిపి తీసుకోవడం వల్ల శక్తి పెరుగుతుంది, ఆరోగ్యం మెరుగుపడుతుంది.



ఖర్జూరం సహజంగా శక్తివంతమైన పండు. దీనిలో విటమిన్-ూా, దీ, జ లాంటి పోషకాలు, అలాగే ఐరన్, పొటాషియం, మాంగనీస్ వంటి మినరల్స్ అధికంగా ఉంటాయి. ఖర్జూరాన్ని కొంత సమయం నానబెట్టి తీసుకోవడం వల్ల ఈ పోషకాలు మరింత శక్తివంతంగా శరీరంలో చేరవచ్చు. ఇది మన రోగనిరోధక శక్తిని పెంచడంలో ఎంతో సహాయపడుతుంది. పాలు, ఖర్జూరం కలిపి తీసుకోవడం వల్ల ఎముకలు బలంగా మారతాయి. వయస్సు పెరిగే కొద్దీ ఎముకల బలహీనత, కీళ్ళ నొప్పులు వంటి సమస్యలు చాలా మందిలో కనిపిస్తాయి. అప్పుడు ఈ పాలు, ఖర్జూరం కలిపి తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. ఖర్జూరంలో ఉండే మాంగనీస్, కాల్షియం, ఫాస్ఫరస్ వంటి మూలకాలు ఎముకల పటుత్వాన్ని పెంచుతాయి. పాలు అందించే ప్రోటీన్, కాల్షియంతో కలిపి ఈ మూలకాలు ఎముకలకు కావలసిన బలాన్ని ఇస్తాయి.ఖర్జూరం, పాలు కలిసి చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. చర్మంపై ఎలర్జీలు, మంటలు, పొడిబారిన సమస్యలు ఉంటే.. ఈ పాలు, ఖర్జూరం కలిపి తీసుకోవడం వల్ల ఉపశమనం పొందవచ్చు. ఖర్జూరంలో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.. పాలు అందించే లాక్టిక్ ఆమ్లం చర్మాన్ని శుభ్రపరుస్తుంది. ఈ రెండు కలిపి తీసుకోవడం వల్ల చర్మం మెరుస్తుంది. పాలు, ఖర్జూరం కలిపి తీసుకోవడం వల్ల కండరాలు బలపడతాయి. ఈ రెండింటిలో ఉండే ప్రోటీన్ శరీరానికి అవసరమైన పోషకాన్ని అందించి కండరాల పునరుద్ధరణను వేగవంతం చేస్తుంది. ముఖ్యంగా శారీరక శ్రమ చేసిన తర్వాత పాలు, ఖర్జూరం కలిపి తీసుకోవడం వల్ల శరీరం కోల్పోయిన శక్తిని తిరిగి పొందుతుంది. పాలతో ఖర్జూరం తీసుకోవడం వలన రక్తప్రసరణ మెరుగుపడుతుంది. ఇది హృదయ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రక్తప్రసరణ పెరగడంతో శరీరంలోని అన్ని అవయవాలకు ఆక్సిజన్ సమర్థంగా అందుతుంది. దీని వల్ల శక్తి స్థాయి పెరుగుతూనే.. ముఖానికి సహజమైన కాంతి కూడా వస్తుంది. ఇలా పాలతో ఖర్జూరం కలిపి తాగడం ద్వారా శరీరానికి శక్తి, ఆరోగ్యం, అందం అందుతాయి.

## పుచ్చకాయ ఆరోగ్య ప్రయోజనాలు

వేసవిలో పుచ్చకాయ తినడం ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటుందనే సంగతి అందరికీ తెలిసిందే. పుచ్చకాయ మాత్రమే కాదు.. దాని గింజలు, దాని తొక్క కూడా ఆరోగ్యానికి మరింత ప్రయోజనకరంగా ఉంటాయి. ఇందులో హాని కంటే ఎక్కువ మేలు చేసే కారకాలు అధికంగా ఉంటాయట. వేసవిలో పుచ్చకాయ తినడం ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటుందనే సంగతి అందరికీ తెలిసిందే. పుచ్చకాయ మాత్రమే కాదు.. దాని గింజలు, దాని తొక్క కూడా ఆరోగ్యానికి మరింత ప్రయోజనకరంగా ఉంటాయి. ఇందులో హాని కంటే ఎక్కువ మేలు చేసే కారకాలు అధికంగా ఉంటాయి. పుచ్చకాయ తినంగా మిగిలిన తొక్క మీరూ వృధాగా పారవేస్తున్నారా? ఇకపై అలా చేయకండి. ఎందుకంటే.. దీన్ని అందానికి మెరుగులు దిద్దడానికి ఉపయోగించవచ్చు. ముఖ్యంగా వేసవిలో వేడికి చర్మం కమిలిపోయి నలుగు రంగులోకి మారుతుంది. ఇలాంటప్పుడు పుచ్చకాయ తొక్కలోని తెల్లటి భాగాన్ని చర్మనికి వినియోగిస్తే.. చర్మం పూర్వపు రంగును సంతరించుకుంటుంది. దీనిని ఎలా వినియోగించాలంటే.. మిక్సర్‌లో పుచ్చతొక్కలను వేసి బ్లెండ్ చేసుకోవాలి. ఇప్పుడు ఆ రసాన్ని ముఖం, చేతులు, కాళ్ళపై రాసుకోవాలి. కొద్దిసేపు అలాగే ఉంచి, ఆ తర్వాత కడిగేయాలి. ఇలా చేయడం వల్ల ఎండ వల్ల ఏర్పడిన టాన్ మాయమై తాజాదనం వస్తుంది. ఇలా కనీసం వారానికి రెండుసార్లు చేస్తే మంచి ఫలితం కనిపిస్తుంది. ఈ వేసవిలో ముఖంపై మొటిమలు వస్తుంటే.. పుచ్చకాయ తొక్కలోని తెల్లటి భాగంతో రోజ్ వాటర్ కలిపి పేస్ట్ లా చేసుకుని.. దీన్ని మొటిమల మీద రాసుకోవాలి. ఇలా చేస్తే మొటిబలు చిటికెలో మాయం కావడం చూస్తారు. పుచ్చకాయ తొక్కలో విటమిన్లు ఎ, సి, లైకోపీన్ అనే యాంటీఆక్సిడెంట్లు



అధికంగా ఉంటాయి. ఇది చర్మ గాయాలను నయం చేస్తుంది. పుచ్చకాయ తొక్క చర్మాన్ని మెరుస్తూ ఉండటానికి కూడా సహాయపడుతుంది.

## రాత్రిళ్లు పదేపదే మెలకువ వస్తుందా?

ఇటీవలి కాలంలో చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. రాత్రిపూట తగినంత నిద్ర లేకపోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కొంతమంది ఉదయం వరకు హాయిగా నిద్రపోతుంటారు. కానీ మరికొందరు రాత్రి నిద్రలో పదే పదే మేల్కొంటారు. మన ఆరోగ్యానికి రాత్రి నిద్ర చాలా ముఖ్యం. మంచి నిద్ర మనల్ని రోజంతా ఉత్సాహంగా ఉంచుతుంది. కానీ ఇటీవలి కాలంలో చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. రాత్రిపూట తగినంత నిద్ర లేకపోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కొంతమంది ఉదయం వరకు హాయిగా నిద్రపోతుంటారు. కానీ మరికొందరు రాత్రి నిద్రలో పదే పదే మేల్కొంటారు. అంతే కాకుండా నిద్రలో విశ్రాంతి లేకపోవడం కూడా ఒక సాధారణ సమస్యగా మారింది. ఇలాంటి కారణాల వల్ల శరీరానికి అవసరమైన నిద్ర లభించదు. ఇవన్నీ మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. రాత్రి సరిగ్గా నిద్రపోకపోవడానికి ఈ కింది అలవాట్లే కారణమని నిపుణులు అంటున్నారు. మన శరీరానికి మంచి ఆహారం, వ్యాయామంతో పాటు, మంచి నిద్ర కూడా చాలా ముఖ్యం. సరైన నిద్ర కారణంగానే మంచి ఆరోగ్యం సాధ్యమవుతుంది. మన మెదడు సరిగ్గా పనిచేయడానికి నిద్ర కూడా అవసరం. మీరు సరిగ్గా నిద్రపోకపోతే అది మీ శరీరం, మనస్సుపై ప్రభావం చూపుతుంది. ఈ రకమైన అభ్యాసం అనేక రకాల వ్యాధులకు దారితీస్తుంది. వీటిలో గుండె జబ్బులు, ఊబకాయం, మధుమేహం, మూత్రపిండాల వ్యాధి, మెదడు సంబంధిత వ్యాధులు, అలాగే అల్జీమర్స్, చిత్తవైకల్యం, ఆందోళన, నిరాశ వంటి తీవ్రమైన సమస్యలు ఉన్నాయి. వీటన్నింటినీ నివారించడానికి రాత్రిపూట నిద్రపోవడం చాలా అవసరం. రాత్రిపూట సరిగ్గా నిద్రపోకపోవడానికి నాలుగు ప్రధాన కారణాలు ఉన్నాయి. మొదటి కారణం టీవీ, మొబైల్ లేదా ల్యాప్‌టాప్ ఎక్కువగా చూడటం, రెండవది మొబైల్ వాడటం లేదా రాత్రి పొద్దుపోయే వరకు ల్యాప్‌టాప్‌లలో పనిచేయడం. మూడవది పడుకునే ముందు నీరు లేదా ఇతర ద్రవాలు తాగడం వల్ల కూడా నిద్రకు అంతరాయం కలుగుతుంది. ఈ రకమైన అలవాట్ల వల్ల, మీరు రాత్రిపూట తరచుగా మూత్ర విసర్జనకు వెళ్ళవలసి వస్తుంది. ఇలాంటి సదర్భంలో బాగా నిద్ర పట్టదు. అదనంగా రాత్రిపూట ఎక్కువగా తినడం కూడా మంచి నిద్రకు ఆటంకం



కలిగిస్తుంది. నాల్గవది శరీరంలో విటమిన్ డి లేకపోవడం. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోకపోవడం కూడా మంచి నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. ఇంకా నిద్రలేమి, స్లీప్ అప్నియా, రెస్ట్‌లెస్ లెగ్ సింన్డ్రోమ్ వంటి నిద్ర సంబంధిత పరిస్థితులు కూడా నిద్రలేమికి ముఖ్యమైన కారణాలు.



# తెరపైకి వెంకటేష్, త్రివిక్రమ్ కాంబో!

ఇటీవల 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్నాడు నటుడు విక్టరీ వెంకటేశ్. ఈ చిత్రం దాదాపు రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి వెంకీ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. అయితే ఈ సినిమా అనంతరం తన తదుపరి సినిమా విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు వెంకీ. ఇప్పటికే పలు కథలు విన్న ఆయన, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌తో కలిసి పనిచేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాలీవుడ్ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. చాలా కాలంగా ఈ ప్రాజెక్ట్ గురించి చర్చలు జరుగుతుండగా, తాజాగా ఇది ఖరారైనట్లు సమాచారం. ప్రస్తుతం దర్శకుడు త్రివిక్రమ్ ఈ సినిమా కోసం ప్రత్యేకంగా స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారు. ఇటీవలే వెంకటేశ్‌తో కలిసి కథా చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. అన్నీ అనుకున్న ప్రకారం జరిగితే, ఈ ప్రాజెక్ట్ ఈ ఏడాది చివరిలో సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉంది. ప్రముఖ నిర్మాత ఎస్. రాధాకృష్ణ ఈ చిత్రాన్ని హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మించనున్నట్లు సమాచారం. అయితే, ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. వెంకటేశ్ మరియు త్రివిక్రమ్ కలయికలో వస్తున్న తొలి సినిమా కావడంతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. గతంలో వెంకటేశ్ నటించిన 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' వంటి సూపర్ హిట్ చిత్రాలకు త్రివిక్రమ్ రచయితగా పనిచేశారు. ఈ చిత్రాలకు ప్రేక్షకుల నుండి విశేషమైన ఆదరణ లభించింది. దీంతో, వీరిద్దరి కాంబోలో రాబోయే సినిమా కూడా అదే తరహాలో ఉంటుందని అభిమానులు భావిస్తున్నారు. వింటేజ్ వెంకటేశ్‌ను మళ్లీ చూడబోతున్నామంటూ వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# 'బద్మాషులు' వచ్చేస్తున్నారు

మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపురి, మురళీధర్ గౌడ్ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'బద్మాషులు'. శంకర్ చేగూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని తార స్టోరీ టెల్లర్స్ బ్యానర్‌పై బి. బాలకృష్ణ, సి. రామ శంకర్ నిర్మించారు. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న బద్మాషులు చిత్రం జూన్ 6న థియేటర్స్ లో గ్రాండ్ గా విడుదల కాబోతోంది. దీపా ఆర్ట్స్ ఈ సినిమాను థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ మరియు టీజర్‌కు ప్రేక్షకుల నుండి సానుకూల స్పందన లభించింది. గ్రామీణ నేపథ్యంలో సహజమైన హాస్యంతో, ఆకట్టుకునే కథనంతో రూపొందిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించనుంది. దర్శకుడు శంకర్ చేగూరి రిఫ్రెషింగ్ టేకింగ్‌తో, రెండు గంటల పాటు నవ్వులు పూయించేలా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. పాత్రలు సహజంగా, స్థానికతను ప్రతిబింబిస్తూ ప్రేక్షకులకు 'మన ఊరి కథ' అనే భావనను కలిగించనున్నాయి.



# భారత్-పాక్ సరిహద్దు ఉద్రిక్తతపై జాన్వీ కపూర్ ఆందోళన..


భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా ఆమె స్పందిస్తూ.. వార్తా ఛానెళ్లు, సామాజిక మాధ్యమాల్లో చోటు చేసుకున్న సరిహద్దు ఘటనల దృశ్యాలు సినిమా సన్నివేశాలను తలపించాయని, ఇటువంటి పరిస్థితులను తాను జీవితంలో చూస్తానని ఊహించలేదని జాన్వీ తెలిపారు. సరిహద్దుల్లో నెలకొన్న గందరగోళం తనను తీవ్ర కలవరానికి గురిచేసిందని ఆమె పేర్కొన్నారు. "ఇన్నాళ్లూ విదేశాల్లో ఇలాంటి దాడులు జరిగినప్పుడు శాంతి కోసం కోరుకున్నాం. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మన తలుపు వద్దకు చేరింది," అని జాన్వీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘర్షణకు దారితీసిన ఆగ్రహం, నొప్పి తనకు అర్థమవుతున్నాయని, అయితే ఇరువైపులా అమాయక ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లడం తనను భయానికి గురిచేస్తోందని ఆమె అన్నారు. ఏ కారణంతోనైనా అమాయకులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత దారుణమని జాన్వీ అభిప్రాయపడ్డారు. "ఇది భారతీయ స్వభావానికి విరుద్ధం. మనం ఎప్పుడూ దురాక్రమణదారులం కాదు. ఇతరుల భూభాగంలోకి చొరబడటం, మనల్ని ఆహ్వానించని వారిపై మన అభిప్రాయాలను రుద్దటం మన సంప్రదాయం కాదు," అని ఆమె స్పష్టం చేశారు. దశాబ్దాలుగా పిరికి దాడులను ఎదుర్కొన్న భారత్, ఇప్పుడు గట్టిగా తిరిగి కొట్టిందని, ఇకపై సహనం చూపేది లేదని స్పష్టమైన సందేశం ఇచ్చిందని జాన్వీ అన్నారు.



# శ్రీవిష్ణు 'సింగిల్'కి రికార్డు ఓపెనింగ్స్


## తొలి రోజు కలెక్షన్స్ ఎంతంటే?

శ్రీవిష్ణు ఖాతాలో మరో హిట్ పడింది. ఆయన నటించిన తాజా చిత్రం 'చసింగిల్' ఈ శుక్రవారం(మే 9) ప్రేక్షకుల ముందుకు వచ్చి.. హిట్ టాక్‌ని సంపాదించుకుంది. శ్రీవిష్ణు వన్‌లైన్ పంచ్‌లు, వెన్నెల కిశోర్ కామెడీ టైమింగ్ అదిరిపోయిందంటూ సినిమా చూసిన ప్రేక్షకులు చెబుతున్నారు. ఫస్ట్ షో నుంచే హిట్ టాక్ రావడంతో తొలిరోజు భారీ కలెక్షన్లనే రాబట్టింది. మొదటి రోజు ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా రూ.4.15 కోట్ల వసూళ్లను రాబట్టినట్లు చిత్రబృందం అధికారికంగా వెల్లడించింది. బుక్‌మై షోలో 24 గంటల్లోనే 50.71 వేల టికెట్లు బుక్ అయ్యాయి. హిట్ టాక్ రావడంతో రెండో రోజు కూడా భారీగానే బుకింగ్స్ జరిగాయి. సినిమాకు వచ్చిన టాక్‌ని బట్టి చూస్తే..వీకెండ్‌లో కలెక్షన్స్ మరింత పెరిగే అవకాశం ఉందని సినీ పండితులు అంచనా వేస్తున్నారు. కాగా, ఈ సినిమాకు వచ్చిన లాభాల్లో కొంతభాగం భారత సైనికులకు విరాళంగా ఇస్తామని నిర్మాత అల్లు అరవింద్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇక సినిమా విషయానికొస్తే.. ఈ ట్రయాంగిల్ లవ్‌స్టోరీలో శ్రీవిష్ణుకి జోడీగా కేతికా శర్మ, ఇవానా హీరోయిన్లుగా నటించగా, వెన్నెల కిశోర్ కీలక పాత్ర పోషించారు. అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మించిన ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు.




# ఆపరేషన్ సిందూర్ సినిమా టైటిల్.. క్షమాపణలు కోరిన దర్శకుడు

పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు చనిపోవడంతో కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌లో దాదాపు వంద మంది ఉగ్రవాదులని మట్టుబెట్టారు. అయితే ఎంతో పవిత్రమైన సిందూరం దూరం చూసిన వారిని వేటాడే మిషన్‌కి "ఆపరేషన్ సిందూర్" అని పెట్టడమే సరైందని ప్రధాని నరేంద్ర మోదీనే సూచించినట్లు తెలుస్తోంది. మన అక్కాచెల్లెమ్మల నుదుటిన సిందూరం తుడిచేసిన ఉగ్రవాదుల గడ్డపై రక్త సిందూరం పారించేందుకే ఈ పేరు పెట్టారు. అయితే దీనికి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ పేరుతో సినిమాలు చేసేందుకు బాలీవుడ్ నిర్మాతలు పోటీ పడ్డారు. ఆ టైటిల్ కోసం ఏకంగా 15 స్టూడియోల మధ్య యుద్ధం జరుగున్నట్టు ఇటీవల వార్తలు వచ్చాయి. ఆపరేషన్ సిందూర్ పేరు దేశవ్యాప్తంగా భావోద్వేగాన్ని రేకెత్తించగా, సినిమా నిర్మాతలు దీనిని వాణిజ్య ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. టైటిల్ కోసం పలు నిర్మాణసంస్థలు పోటీ పడుతున్న సమయంలో ఆపరేషన్ సిందూర్ టైటిల్ తో మూవీ అనౌన్స్మెంట్ వచ్చేసింది. అందుకు సంబంధించిన పవర్ ఫుల్ పోస్టర్ నెట్టింట వైరల్‌గా మారింది. ఉత్తమ్ నితిన్ దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాను నిక్కీ విక్కీ భగ్నానీ ఫిల్మ్స్ బ్యానర్ నిర్మిస్తోంది. పోస్టర్ లో ఓ మహిళను చూపించారు. సైనిక యూనిఫామ్ వేసుకుని.. రైఫిల్ పట్టుకుని.. నుదుటున సింధూరం పెట్టుకుని ఆమె కనిపించారు. బ్యాక్ గ్రౌండ్ లో ఫైటర్ జెట్స్ తో పాటు యుద్ధభూమిని కళ్లకు కట్టినట్లు చూపించారు. అయితే యుద్ధ వాతావరణం సమయంలో టైటిల్, పోస్టర్ రివీల్ చేయడంతో కొందరు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో చిత్ర దర్శకుడు ఉత్తమ్ మహేశ్వరి క్షమాపణలు తెలియజేశాడు.




Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com